సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి జనవరి సోమవారం 30 - ఆదివారం 5 ఫిబ్రవరి, 2017 సంపుటి : 2 సంచిక 19 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00

వివరాలు 2లో...



జల్లికట్టు VS పెటా

వివరాలు 4లో...



చిరస్మరణీయం మహాత్మాగాంధీ స్ఫూర్తి

వివరాలు 5లో...



రథసప్తమి విశిష్టత

వివరాలు 7లో...



దేశ ఆర్థిక వ్యవస్థకు "హార్ట్"

వివరాలు 8లో...



మిన్నంటిన ట్రంప్ వ్యతిరేక నిరసనలు

# పద్మవ్యూహంలో చంద్రబాబు

- చుట్టుముట్టిన ప్రతిపక్షాలు
- ఏకాకిగా మారిన అధికార పార్టీ

**రాజధానివార్తలు డెస్క్ :** రాష్ట్ర విభజన చట్టంలోని అంశాలను అమలులోకి తేవాలని ప్రయత్నించిన ప్రతిపక్షాలకు అనేక సందర్భాల్లో చుక్కలు చూపిన చంద్రబాబు నాయుడు ఈసారి బుక్కయ్యారు. ప్రజలు స్వచ్ఛందంగా ప్రత్యేకహోదా కోసం పరితపించడంతో ఆయనను కష్టాలు చుట్టుముట్టాయి. అంతకుముందు ప్రతిపక్షపార్టీ వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఇదే అంశంపై నిరాహారదీక్ష చేసినా ప్రభుత్వం పట్టించులోలేదు. అదే సమయంలో రాజధాని ప్రారంభోత్సవాన్ని ఏర్పాటు చేయడం, ఇక్కడికి వచ్చేవారంతా పుట్టమట్టి తీసుకురావాలని సెంట్‌మెంట్ కురిపించడంతో ప్రజలు కొత్త రాజధానిపై గంపెడాశలతో ప్రత్యేక హోదాని పట్టించుకోలేదు. ఇదే అంశంపై వామపక్షపార్టీలు బస్సుయాత్ర, పాదయాత్ర చేపట్టినా ప్రజలను పక్కదారి పట్టించడంలో చంద్రబాబునాయుడు విజయం సాధించారు. ఆ మధ్యకాలంలో ప్రత్యేక హోదా రాదేమో అని కొందరు ఆత్మబలిదానం చేసుకున్నా ఉద్యమం తీవ్ర రూపం దాల్చలేదు. అయితే రెండున్నరేళ్లుగా ప్రజలు ఆకాంక్షలకు తగినట్లు విద్యా, ఉద్యోగాలు లేకపోవడంతో నిరాశగా ఉన్న యువతను సుప్రీంకోర్టు రద్దుచేసినా తమిళనాడులో జల్లికట్టుకోసం రాజకీయ పార్టీలంతా ఏకమై, తీవ్ర ఆందోళనలు నిర్వహించడం స్ఫూర్తిదాయకంగా మారింది. సోషల్ మీడియా ఇందుకు వేదికగా మారింది. దీంతో ప్రత్యేకహోదాకోసం కార్యాచరణ ప్రకటించింది. ఉద్యమంలో వెనుకబడిన ప్రతిపక్షాలు విశాఖ బీచ్‌లో కొవ్వొత్తుల ర్యాలీకి మద్దతును తెలిపాయి. దానిలో భాగమే జగన్ విశాఖపట్నం రాక, జనసేన అధ్యక్షుడు పవన్ ప్రత్యేక పోరుకు సంఘీభావం, వామపక్షాల మద్దతు... ఇవన్నీ వెంటవెంటనే జరిగిపోయాయి. అయితే రిపబ్లిక్ డే నాడు ఈ తతంగం ఏమిటని అధికార పక్షం నిప్పులు కక్కింది. మరుసటి రోజునుంచి జరుగుతున్న సీఐఐ సదస్సుకు ఆటంకం కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం వేగంగా పావులు కదుపుతూ రాష్ట్ర కేబినెట్‌ను అత్యవసరంగా ఏర్పాటు చేసి పోలీస్ ఉన్నతాధికారులకు మౌఖిక ఆదేశాలు జారీచేశారు. రిపబ్లిక్ డే నాడు ఎంతో శాంతియుతంగా చేపట్టిన ఈ చర్యను ఉక్కుపాదంతో అణచి వేస్తుండటంతో రాష్ట్రంలోని 5 కోట్ల మందికోసం మరింత తీవ్రంగా పోరు జరపాలని నిర్ణయించుకున్నారు. అర్థంతరంగా రాష్ట్రాన్ని విభజించారని, రాజధానికూడా లేకుండా నడిరోడ్డుమీద పడేశారని నిప్పులు కక్కే చంద్రబాబునాయుడు , ప్రత్యేక హోదా అనగానే శివాలెత్తడం రాష్ట్ర ప్రజలకు మింగుడు పడటం లేదు.

ముఖ్యమంత్రితో సహా రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు విదేశీ పర్యటనలకు కోట్లకొద్దీ ప్రజాధనాన్ని దుబారా చేయడం, ప్రత్యేక హోదాపై స్పందించాల్సిన మంత్రి వర్గం స్పెషల్ ప్యాకేజీకి వత్తాసు పలకడం, దానికి చట్టబద్ధత లేకపోవడం ప్రజల్ని క్రుంగదీస్తుంది. ప్రత్యేకతపై ప్రశ్నించిన ప్రతిసారీ 14వ ఆర్థిక కమిషన్ సిఫార్సుల వల్లే హోదా ఇవ్వడం సాధ్యంకాదని బీజేపీ, తెలుగుదేశం పార్టీలు ఘంటాబాజాయించి మరీ చెబుతున్నాయి. అయితే ఆర్థిక కమిషన్‌లకు హోదాలను ప్రకటించే లేదా రద్దు చేసే హక్కులేదని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు. జాతీయ అభివృద్ధి మండలికే ఈ అవశాకం ఉందని, వాజ్‌పేయ్ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో ఒకే ఒక్క ఓటుతో ఆనాటి ప్రధాని వాజ్‌పేయ్ ఉత్తరాఖండ్‌కు ప్రత్యేక హోదా కల్పించారంటున్నారు. ఈ పరిస్థితుల్లో 2014 మార్చిలో అప్పటి కేంద్ర కేబినెట్ ఏపీకి ప్రత్యేక హోదా ప్రకటించినప్పటికీ దానిని నెరవేర్చాల్సిన కేంద్రం, సాధించవల్సిన రాష్ట్ర ప్రభుత్వం మౌనంగా ఉన్నాయని వారు విమర్శిస్తున్నారు.

## నోటుకు ఓటు కోసమే హోదా తాకట్టు

## ప్రతిపక్షాల మండిపాటు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుకు నోటు కేసులో చంద్రబాబునాయుడు పూర్తిగా ఛానల్స్‌కు దొరికి పోవడంతో రాష్ట్ర ప్రయోజనాలను ఒదులుకున్నారని ప్రతిపక్షాలు గోల చేస్తున్నాయి. హోదా 5,10 ఏళ్లుకాదు 15 ఏళ్లు అన్నవారు ఇప్పుడు ప్రత్యేకప్యాకేజీతో అంతకన్నా ఎక్కువ వస్తాయని చెబుతున్నారని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. అదే నిజమైతే ఆనాటి నాయకులు అరుణ్‌జైట్లీ, వెంకయ్యనాయుడు పార్లమెంటులో ఎందుకు హోదాకావాలన్నారని ప్రశ్నిస్తున్నాయి. ఇప్పటివరకు అనేక పరిశ్రమలతో ఒప్పంద అవకాహనలు కుదుర్చుకున్నప్పటికీ ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క ఉద్యోగం రాలేదని నిరుద్యోగ యువత నిరాశా నిస్పృహల్లో ఉంది. గత ఏడాది ఇదే విశాఖపట్నం ఐసీసీలో (విశాఖ పారిశ్రామిక భాగస్వామ్య సదస్సులో 331 ఒప్పందాలు కుదుర్చుకున్నామని రూ. 4.78 లక్షల కోట్లు పెట్టుబడులు వస్తాయని చెబుతున్నా వాటిలో 228 కంపెనీలు రాష్ట్రానికి రాలేదని , కుదుర్చుకున్న ఒప్పందాలు అమలు కావడంలేదని ప్రతిపక్షాలు కోడై కూస్తున్నాయి. మళ్లీ విశాఖలో ఐసీసీ నిర్వహించడం దండగమారి పనిగా పేర్కొంటున్నాయి.



విశాఖపట్నం బీచ్‌లో ఈ నెల 26న జరగాల్సిన కొవ్వొత్తుల ర్యాలీని పోలీసులు ఉక్కు పాదంతో అణిచివేయడం పట్ల సినీ హీరో పవన్ కల్యాణ్ అగ్గిమీద గుగ్గిలం అయ్యారు. శాంతి యుతంగా నిర్వహిస్తున్న విద్యార్థులపై ఎందుకు అక్రమ కేసులు బనాయిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనతో తెలుగుదేశం మిత్రపార్టీగా ఉన్న పవన్ బంధం తెగిపోయిన సూచనలు కన్పిస్తున్నాయి. అదే జరిగితే రాష్ట్రంలో యువత, ప్రతిపక్షాలు, పవన్ కల్యాణ్ ముట్టడిలో అధికార పక్షం ఉన్నట్లే...

## హోదాతో లాభాలు

ప్రత్యేక హోదావల్ల కేంద్రం నుంచి 90 శాతం గ్రాంట్లు వస్తాయని, ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు పన్నుల్లో వాటాతో పాటు గ్రాంట్లు, లోన్‌ద్వారా రాష్ట్రాలకు

- మిగతా 2 లో



ప్రజాభిష్టానికే నా మద్దతు - పవన్

నేడు పశ్చిమలో వైఎస్ జగన్ పర్యటన

## మనోభావాలు దెబ్బతీసి ఉంటే క్షమించండి

### 'పందుల పందేల' వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి సుజనా



**న్యూఢిల్లీ:** ప్రత్యేక హెూదా కోసం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసనను ఉద్దేశించి అక్కసు వెళ్లగక్కిన కేంద్ర మంత్రి సుజనాచౌదరి చివరకు క్షమాపణలు కోరారు. జల్లికట్టు స్ఫూర్తితో ఉద్యమాలు చేయాలనుకొనేవారు కోళ్ళు, పందుల పందేలు ఆడుకో వాలని తాను చేసిన వ్యాఖ్యల వల్ల ఇతరుల మనోభావాలు దెబ్బతినివుంటే క్షమించాలని కోరారు. శుక్రవారం ఆయన ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ తన వ్యాఖ్యల్లోని భావాన్ని అందరూ తప్పుగా అర్థం చేసుకున్నారన్నారు. ప్రత్యేక హెూదా ఉద్యమాన్ని తాను పందులతో పోల్చలేదని, ప్రత్యేక హెూదా అంశాన్ని కొందరు రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నారన్నారు. హెూదా కంటే ప్యాకేజీ వల్ల రాష్ట్రానికి ఎక్కువ ప్రయోజనాలు వస్తాయన్నారు. కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తే.. ఆ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్రం నుంచి 60 శాతం నిధులు మాత్రమే వస్తాయన్నారు. అయితే పోలవరం విషయంలో కేంద్రం వంద శాతం నిధులు మంజూరు చేయనుందని చెప్పారు.

# ఇక మైకులు ఇరగవు

- బల్లలు, మైకులు విరగ్గొట్టే అవకాశం లేని టతెక్నాలజీతో సీటింగ్
- సభాప్రాంగణాల్లో అమెరికన్ వాల్‌నట్ ఇంటీరియర్
- లైటింగ్, సౌండ్‌సిస్టమ్ అన్నీ ప్రత్యేకమే !
- నెలాఖరులకు పూర్తి చేయాలని ప్రభుత్వం డెడ్‌లైన్
- రేయంబవళ్లూ కొనసాగుతున్న నిర్మాణ పనులు



**రాజధాని ప్రతినిధి ,(అమరావతి) :** అమరావతి రాజధానిలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ భవనం అత్యాధునిక సౌకర్యాలతో నిర్మితయవుతోంది. ప్రస్తుతం నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. శాసనసభ శీతాకాల సమావేశాలు జరిగే పరిస్థితి లేనప్పటికీ, బడ్జెట్ సమావేశాలు జరిగే పరిస్థితి లేనప్పటికీ, బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి చివరిలో లేదా మార్చి మొదటివారంలో ప్రారంభమయ్యే అవకాశాలున్నాయి. సమావేశాలు ప్రారంభానికి కనీసం నెల ముందుగా అప్పగిస్తేనే ఉద్యోగులు హైదరాబాద్ నుంచి రికార్డులు ఇక్కడకు తరలించి సర్దుకోవడంతోపాటు ఇతర ఏర్పాట్లు పూర్తి చేసుకునే అవకాశం ఉంటుంది. అందుకే ఎట్టి పరిస్థితుల్లో ఈ నెలాఖరుకు నిర్మాణ పనులన్నీ పూర్తి చేసి భవనాన్ని తమకు అప్పగించాలని ప్రభుత్వం డెడ్‌లైన్ విధించింది.దీంతో రేయంబవళ్లూ పనులు కొనసాగుతున్నాయి. దాదాపు 1000 మంది కార్మికులు మూడు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. సుమారు 250 మంది కార్పెంటర్లు,100 మంది ఎలక్ట్రీషియన్లు తమ పనులు సకాలంలో పూర్తిచేసేందుకు శ్రమిస్తున్నారు. 95 మంది ఇంజనీర్లు, 150 మంది సూపర్ వైజర్లు తమకు కేటాయించిన విభాగాల్లో పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నారు. వెలగపూడి సచివాయంలో మొత్తం 6లక్షల చదరపు అడుగుల సామర్థ్యంతో 6 బ్లాకులను నిర్మించిన విషయం తెల్సిందే. వీటిలో ఒక బ్లాక్ సీఎంవోకి, మిగిలిన నాలుగు బ్లాక్‌లు సచివాలయ ఉద్యోగులు, మంత్రులకు కేటాయించారు. 6 వ బ్లాక్‌లో శాసనసభ, మండలి నిర్మించారు. భద్రతా కారణాల దృష్ట్యా ఈ బ్లాక్‌ను వాటి నుండి వేరు చేశారు. మొత్తం అన్ని బ్లాక్‌లు గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్‌లుగా నిర్మించగా, శాసనసభ, మండలి కూడా అదే తరహాలో నిర్మించారు. అయితే సభా ప్రాంగణాలు మాత్రం ఆకర్షణీయంగా వుండేలా రెండంతస్తులకు కలిపి ఒకే స్లాబు వేశారు. శాసనసభ సభ్యుల సంఖ్య ప్రస్తుతం 175 అయినప్పటికీ, భవిష్యత్తులో నియోజకవర్గాల సంఖ్య పెరిగినా ఇబ్బంది

- మిగతా 2 లో

## రాజధాని

- ఏప్రిల్ 24 నుంచి ఏపీ ఎంసెట్ : మంత్రి గంటా
- మార్చి తొలి వారంలో రాష్ట్ర బడ్జెట్ : ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు
- 29 న రాష్ట్ర స్థాయి పల్స్‌పోలియో : కేంద్ర ప్రభుత్వం
- ఫిబ్రవరి 20న చేనేత గర్జన : ప్రధాన కార్యదర్శి రామ్మోహనరావు.
- ఫిబ్రవరి 1న ఇంద్రకీలాద్రిపై శ్రీ పంచమి వేడుకలు : ఈవో సూర్యకుమారి



## మర్గదర్శి పాఠశాలలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**రాజధానిప్రతినిధులు, కానూరు :** విజయవాడ కానూరు గ్రామంలోని మార్గదర్శి స్కూల్లో ఘనంగా గణతంత్ర దినోత్సం జరుపుకున్నారు. కానూరు ఉపసర్పంచ్ లతీఫ్, టీడీపీ నాయకుడు సిద్దిక్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గణతంత్ర సందర్భంగా నిర్వహించిన డ్రాయింగ్, ఆటల పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు వారు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శి స్కూలు కరస్పాండెంట్ ఫౌజియాబేగం, స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామ పెద్దలు బేగ్, బషీర్, జలీల్, డాక్టర్. ఖాన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతీయ స్వరాజ్య పోరాటంలో పాల్గొన్న జాతీయ నాయకుల ఫోటోలను సనత్‌నగర్‌లో ఊరేగించారు.

అష్రఫ్ మెటర్నిటీ, ఇ.ఎన్.టి. & మల్టీ స్పెషాలిటీ హాస్పటల్

మొహిద్దీన్ ఎస్టేట్, సెయింట్ జోన్స్ పబ్లిక్ స్కూల్ ప్రక్కన, అధికార్ హోటల్ దగ్గర, విజయవాడ - 520010



లాపరోస్కోపిక్ ఆపరేషన్లు చేయబడును.
సంతానం లేనివారికి ఆధునిక పద్ధతులలో చికిత్స కలదు.

Ph: 0866 - 2475087

స్కానింగ్ సౌకర్యం కలదు.
చెవి, ముక్కు, గొంతు ఆపరేషన్లు చేయబడును.

డా॥ ఎం.ఎ.రహమాన్
(M.S. ENT)
Regd. No. 15645
చెవి, ముక్కు గొంతు వ్యాధుల నిపుణుల

డా॥ అష్రఫిన్ సయ్యద్
M.D. (OB&GY)
Gynacologist & Obstetrecian
Infertilify Specialist, Regd. No. 15977
ప్రసూతి & సంతాన సాఫల్య వైద్య నిపుణులు

రాజధాని వార్తలు
కలం

## నిరువుగప్పిన నిప్పు ప్రత్యేక హోదా ఉద్యమం

ఆంధ్రప్రదేశ్ ప్రజల దౌర్భాగ్యమేమిటోగాని నమ్మి గెలిపించిన వారే శఠగోపం పెడుతున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీ మెజారిటీ ఇచ్చి సమైఖ్యరాష్ట్రం నుంచి 33 మంది ఎంపీలను పంపితే అధిష్టానం విచక్షణారహితంగా రాష్ట్రాన్ని విభజించింది. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ మేమే అధికారంలోకి వస్తాం కాబట్టి మాకే ఓటేయ్యండి 15 ఏళ్లపాటు ప్రత్యేక హోదా ఉండేట్లు చేస్తామని నమ్మబలికిన తెలుగుదేశం ఇప్పుడు ప్రజలకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. రెండేళ్లలో ఎంత మార్పు ? జల్లికట్టుకు ప్రత్యేక హోదాకు ఏంటి సంబంధం అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహంగా ప్రశ్నించారు. దానికి పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ ఒక సంప్రదాయం కోసం తమిళనాడు ప్రజలు రాజకీయాలకు అతీతంగా మేధావులు,యువత కలిసి నిరసన ఆందోళనలు చేస్తే, ఇక్కడి ప్రజలకు అవసరమైన ఇంకా చెప్పాలంటే పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటానికి ఈ ఉద్యమం చేపట్టామన్నారు. ఈ విషయంలో ప్రధాని మోడీ, కేంద్ర సమాచార,ప్రచారాల శాఖమంత్రి వెంకయ్యనాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీల తీరును యువతరం జీర్ణించుకోలేక పోతోంది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పార్లమెంటు హామీలను నెరవేర్చాలని ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి శాంతియుతంగా కొవ్వొత్తులు వెలిగించు కుంటామంటే ముఖ్యమంత్రి ఎందుకు అంతగా ఆందోళన చెందారో అర్థం కావడంలేదు. విశాఖపట్నంతో సహా రాష్ట్రంలోని అన్ని నగరాల్లో 144 సెక్షన్ అమలు చేసి అణగదొక్కడం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడమే...

గురువారం రాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పత్రికావిలేకరుల సమావేశంలో మాట్లాడిన తీరు అభిశంసనీయంగా ఉంది. ప్రత్యేక హోదాకోసం మీరేం చేస్తారు అనగానే ఆయన మండిపడ్డారు.. ఏ పేపరని గుచ్చి గుచ్చి అడిగారు. ఆ విలేకరి ప్రజాశక్తి అనగానే పార్టీవాళ్లు పేపరు పెట్టకూడదు. అలా అయితే నేను 100 పేపర్లు పెట్టాలంటూ సదరు విలేకరిని ప్రశ్నలు వేయనీయలేదు. గొంతుపెంచి నియంతలా మాడుతూ, చెప్పింది రాసుకో అన్నారు. ఈ ఘటన ఇదివరలో జరిగుంటే విలేకరులంతా బయటికి వచ్చేవారు. అయితే ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. రాజకీయాలు జర్నలిస్టులను, జర్నలిజాన్ని కూడా భ్రష్టుపట్టించాయి. ప్రతిపక్షంతో రాజధాని నగరంలో భూముల రేట్లు పడిపోతున్నాయన్నారు. అంటే ప్రభుత్వమే కృత్రిమంగా రేట్లు పెంచిందా ? ఈ పెంచిన రేట్లు ఎవరికి లాభం ? సామాన్యుడికి అందుబాటులో లేని రాజధానిని ప్రభుత్వం ఎందుకు నిర్మిస్తున్నట్లు ? ప్రజాభీష్టం మేరకు ప్రజాపాలన సాగాలి కాని ప్రజా గళాన్ని నొక్కి కాదని ఏలిన వారు గుర్తించాలి. రౌడీ రాజకీయాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు కాని, ఛానల్స్ ఎదురుగా భయం కలిగించేలా ఎవరు మాట్లాడారో ప్రజలు చూస్తూనే ఉన్నారు. హుద్-హుద్‌ను 8 రోజుల్లో సరిచేశాం అన్నారు. కాని అందులో ఎన్నో స్వచ్ఛంద సంస్థల పాత్ర ఉందని ఎప్పుడూ చెప్పరు. ప్రాక్టికాలిటీ, ఐడియాలజీ ఉండాలన్నారు. ఏ ప్రాక్టికాలిటీతో మూడు పంటల భూములను భూముల్లో రాజధాని నిర్మిస్తున్నారు ? రానున్న రోజుల్లో ఆహారకొరత రాదని హామీ ఇవ్వగలరా ? 15 ఏళ్లు ప్రత్యేక హోదా అని ఇప్పుడు అది కాలం చెల్లిన మాట అనడం సబబుగా ఉందా ? ఆవు పొలాన మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్నట్లు అచ్చెన్నాయుడు, బొండా ఉమ, బుద్దా వెంకన్నలు రెచ్చి పోయి మాట్లాడుతున్నారు. నిజానికి వీరు ప్రతిపక్షాలపై ఎక్కుపెట్టిన బాణాలు ప్రజల గుండెలకు తగులుతున్నాయని ఎందుకు గుర్తించలేకపోతున్నారో తెలియడం లేదు. రూపాయి నష్టపడినా ముఖ్యమంత్రి ఊరుకోరంటూ సుజనాచౌదరి చంద్రబాబు పట్ల భయభక్తులు ప్రదర్శించడం మరింత గమనార్హం.

గణతంత్ర దినోత్సవం నాడు తెలంగాణ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకుడు జానారెడ్డితో సహా గవర్నర్ తేనీటి విందుకు హాజరయ్యారు. ఇదే విషయం చంద్రబాబు నాయుడును గవర్నర్ అడిగితే నోరు మెదపలేదు. ప్రజలకు వాస్తవాలు అందించడం, ప్రతిపక్షాలను గౌరవించడం రాజకీయనాయుకులకు ఉండవలసిన ప్రాథమిక లక్షణం. ప్రతిపక్షాలు చేసే సత్‌విమర్శలను పరిగణలోకి తీసుకుంటామంటూ మా ప్రభుత్వం సినిమా దర్శకులతో సెట్టింగులు వేయించదు, అరిచేతిలో స్వర్గం చూపం అంటూ.. తెలంగాణ శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రిపై కేటీఆర్ ఎన్ని జోకులు వేశారో... అయితే పక్కరాష్ట్రాల వారు మన ముఖ్యమంత్రిని ఎద్దేవా చేసినా మనకే బాధ, అదే సమయంలో ఈ రాష్ట్ర రాజకీయాలు ఆవేదన కలిగిస్తున్నాయి. ఏది ఏమైనా ప్రజాభిమేష్టం వరకు నడుచుకోవడం ప్రభుత్వాల బాధ్యత....

## ఇక మైకులు ఇరగవు

(మొదటిపేజీ తరువాయి)

శాసనమండలి కూడా 90 మందికి సీటింగ్ ఏర్పాటు చేశారు. అసెంబ్లీ, మండలి సభా ప్రాంగణాల్లో ఇంటీరియర్‌కు అత్యాధునిక అమెరికన్ వాల్‌నెట్ టెక్నాలజీ వినియోగిస్తున్నారు. గతంలో అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష సభ్యులు అధికారపక్షంపై తమ ఆగ్రహాన్ని వెళ్ళగక్కేందుకు బల్లలు, మైకులు విరగ్గొట్టగం వంటీ చర్యలకు పాల్పడేవారు. ఇప్పుడు ఆ అవకాళం లేకుండా ఆధునిక టెక్నాలజీని ప్రవేశపెట్టారు. మైకు పైకి కనపడకుండా బెంచిలోనే అమర్చి వుంటుంది. చిన్నగా మాట్లాడినా మాట క్లియర్‌గా వినపడేలా అపోస్పిక్ –సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. లైటింగ్ కూడా మొత్తం ఎల్‌ఈడీ బల్బులు వినియోగించారు. అసెంబ్లీ హాలులో వుంటే పగలా ? రాత్రా అనే తేడా తెలియనంత విధంగా అద్భుతమైన లైటింగ్ సిస్టమ్ అమర్చారు. ఏసీకి కూడా ఆధునిక టెక్నాలజీ వినియోగించారు.




# జల్లికట్టు vs పెటా

జల్లికట్టుపై నిషేధాన్ని వ్యతిరేకిస్తూ తమిళ ప్రజల అవిశ్రాంత ఉద్యమం ఫలించింది. ఈ సాహసిక క్రీడ నిర్వహణకు సంబంధించి తమిళనాడు ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పోటీలు ప్రారంభమయ్యాయి. వేలాది మంది ఔత్సాహికులు జల్లికట్టు పోటీల్లో పాల్గొన్నారు. అక్కడక్కడ చెదురుమదురు ఘటనలు చోటుచేసుకున్నాయి. ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. 28మంది గాయపడ్డారు. ఇదేమీ కొత్త విషయం కాదు. 2010 – 2014 మధ్య కనీసం 11 వందల మంది కంటే ఎక్కువే మృతిచెందారని నివేదికలు తెలుపుతున్నాయి. ఇంత జరుగుతున్నా రాజకీయనాయకులు, సినిమాహీరోలు ప్రజలను రెచ్చగొట్టేందుకే ప్రయత్నిస్తున్నారు. నాగరిక మనుష్యులుగా బ్రతకడం కంటే అనాగరికం, ఆవేశం, దుందుడుకు స్వభావం, ఇంకా చెప్పాలంటే క్రూరత్వంతో ఉండటానికే మనిషి ఇష్టపడుతున్నాడు. ఒకప్పుడు మనమంతా తండ్రి, తాతల దగ్గర నుంచి కోళ్లు , కుక్కలు, ఎద్దులు, పాడిగేదెలను కుంటుంబ సభ్యులుగా చూసిన వారిమే... ఎందుకో ఆ మృధుస్వభావాన్ని పోగొట్టుకుంటున్నాం. ఇది చాలా విచారించదగ్గ విశయం. గ్రామాల్లోని ప్రజలు మృధుస్వభావాన్ని, పట్టణాల్లోని వారు బంధువులను కోల్పోయి మనిషి ప్రయాణం ఎటుపోతుందో తెల్చుకోలేని స్థితికి చేరుకుంటున్నారు. భారతదేశంలో రాజారామ్మోహన్‌రాయ్ సతీసహగమనాన్ని నిషేధానికి పూనుకుంటే రాష్ట్రానికి చెందిన కందుకూరి వీరేశలింగం వితంతువివాహ్వాలు చేశారు. గాంధీ, అంబేద్కర్‌లు కులరహిత సమాజం కోసం అహరహరం కృషి చేశారు. శాస్త్రసాంకేతిక విద్యతో అంతరిక్షంలో అడుగుపెట్టి సాటి ప్రాణులను హింసించడం నాగరికత ఎంత వరకు సబబు ?...

నా చిన్నప్పుడు అడుక్కుంటానికి వచ్చే పిల్లవాడు ఉండుండి ఒక్కసారే పడిపోయి గిలాగిలా కొట్టుకుంటూ పడిపోయాడు. చుట్టుపక్కల వాళ్లంతా ఫిట్సు వచ్చాయని చేతిలో తాళాల గుత్తి పెట్టి, బిందెల కొద్దీ నీళ్లుపోసారు. చాలా సేపటికి ఫిట్సు తగ్గాయి. ఆపై పిల్లవాడు అందరికీ దండం పెడుతూ



చుట్టూ గుమిగూడిన వారికి ఒక విషయం చెప్పాడు (అక్కడ నేనూ ఉన్నాను). పంట పొలాలను నాశనం చేస్తుందని ఒక ఆంబోతును చంపమని మా అమ్మనాన్నకు గ్రామస్తులు చెప్పారు. దీంతో వారు ఆ ఆంబోతును పట్టుకొని ఒక చుట్టింట్లో కట్టేసి నిప్పుపెట్టారు. అది అంబా ...అంబా అంటూ చచ్చిపోయింది. అప్పటి నుంచి మాకు ఈ జబ్బు వచ్చింది అని. .. అది నిజమోకాదో నాకు తెలియదు కాని, జీవహింస జరపకూడదని మాత్రం తెలుసుకున్నాను.

**సినీనటుడు కమల్‌హాసన్ మాట్లాడుతూ జల్లికట్టు హింసయితే పలావు తినకూడదన్నారు. కోడి, మేక, గొర్రెను చంపడం వాటిని తినడం తప్పే అన్నారు. ఆయన చెప్పేది నిజమే కావచ్చు... అందుకే ఈ వృత్తిలో ఉన్న ముస్లింలు తప్పనిసరిగా హలాల్ చేస్తారు. హలాల్ చేయని మాంసాన్ని చాలా మంది తినరు. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే ప్రాణానికి ఉన్న విలువ తెలపడానికే తప్ప లేని నమ్మకాలను పెంపొందించడానికి మాత్రం కాదు.**

ఎద్దులకు సారా పట్టించి, కళ్లల్లో కారం చల్లి, తోకలు, కత్తిరించి, కొరికి , రెచ్చగొట్టి వాటికింద పడి చనిపోవడం, లేదంటే వాటిని చంపడం నిషేధించాలని జంతుప్రేమికులు కోరడం ఏమాత్రం తప్పుకాదు. అలాగే సుప్రీంకోర్టు దానిని రద్దు చేయడం సమంజసమే... అయితే రాజకీయనాయకులు, సినీనటులు రెచ్చగొట్టడం, యువత శివాలెత్తిపోవడం అసహజ పరిణామం. దొడ్డిదోవన ఆర్డినెన్స్ తేచ్చి సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయకపోవడం రానున్నరోజుల్లో దేశవ్యాప్తంగా కొత్త సమస్యలు సృష్టింస్తుంది. అధికారపార్టీ అండదండలతో ఆంధ్రప్రదేశ్‌లో కోడి పందేలు దిగ్విజయంగా జరిగాయి. కర్ణాటక ప్రభుత్వం కంబాలా (గేదెల పరుగు పందెం) అసోంలో బుల్‌బుల్ పందేలు, మహారాష్ట్రలో ఎద్దుబండ్ల పందేలు, ఉత్తరాఖండ్‌లో గేదెల్ని పరిగెత్తించి వేటాడే సంబరాల కోసం ఆర్డినెన్స్‌లు వెలువడతాయి. అయితే తమిళనాడు ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తూ జంతు ప్రేమికులు (పెటా) సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. జల్లికట్టుపై ఇంతకు ముందు దాఖలైన 70 పిటిషన్లతో కలిపి సోమవారం ( జనవరి 30) నాడు విచారణ చేపడతామని ధర్మాసనం తెలిపింది.

– బోస్

## పద్మవ్యూహంలో చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

నిధులు అందుతాయని ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు. గ్రాంటుగా తిరిగి చెల్లించలేని సొమ్ము రాష్ట్రానికి దక్కుతుందని, అదే లోన్ అయితే తిరిగి చెల్లించాలని చెబుతున్నారు. స్పెషల్ కేటగిరిలో లేని రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చే గ్రాంట్లు 30 శాతానికి మించి ఉండవని, ఎలాంటి పథకం చేపట్టినా కేంద్రం గ్రాంటుపోనూ 70 శాతం లోనుగానే పరిగణిస్తారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే కేంద్ర ం నుంచి 90 శాతం గ్రాంటుగా సమకూరి, లోనుగా కేవలం 10 శాతం మాత్రమే ఉంటుందన్నారు. ప్రత్యేక హోదా రాష్ట్లలకు గతంలో, ప్రస్తుతం వారి ప్రణాళికా వ్యయం, పరిణామం బట్టి నిధులు కేటాయిస్తారని ప్రత్యేక హోదా లేని రాష్ట్రాలకు గాడ్గిల్ ముఖర్జీ ఫార్ములా ప్రకారం 30 శాతం గ్రాంటు, 70 శాతం లోనుగా సమకూరతాయని ఆర్థికవేత్తలు ఘంటా బజాయిస్తున్నారు. ప్రత్యేక హోదా వుంటే విదేశీ రుణభారాన్ని కేంద్రం భరిస్తుందని ఎక్కువ మంది ప్రజలు ప్రత్యేక హోదాకోసం ఆకాంక్షిస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక హోదా ఉద్యమం రాజుకుంటున్న వేళ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు నిర్ణయాలు తీసుకోవడం మంచిది. మరింత కాలం ఇదే పరిస్థితి రాష్ట్రంలో నెలకుంటే అప్పటి సమైఖ్య ఉద్యమంలా చాలా నష్టపోవాల్సి వస్తుంది.

## ఉయ్యూరు చైర్మన్ పీఠం ఖుద్దూన్ కేనా ?

**రాజధాని ప్రతనిధి – ఉయ్యూరు :** 2014 సం.లో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలల్లో 20 వ వార్డు కౌన్సిలర్‌గా ఇండిపెండింట్‌గా గెలిచి అబ్దుల్ ఖుద్దూన్ చైర్మన్ పీఠాన్ని అధిరోహిస్తున్నట్లుగా భోగట్టా.2014 లో మున్సిపాలిటీ ఎన్నికలలో 20 వార్డుల్లో టి.డి.పి.-9, వై.సి.పి -9, ఇండిపెండెంట్లు -2, నెగ్గగా ఎటూ సరియైన పూర్తి మెజారిటీ లేని ఆ సమయంలో టి.డి.పి. పెద్దల సమక్షంలో అబ్దుల్ ఖుద్దూన్‌తో జరిగిన ఒప్పందంలో ప్రస్తుతం ఉన్న చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు తరువాత అనగా 2 1/2 సం.లు తరువాత అబ్దుల్ ఖుద్దూస్ చైర్మన్ అయ్యేలా ఒప్పందం కుదిరింది, అందులో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులు. జిల్లా నాయకులు, పార్లమెంటు సభ్యులు ఈ ఒప్పందాన్ని అమలుజరిగేలా అనేక దఫాలు చర్చలు జరిపి ఒప్పందాన్ని అమలు జరుపులాగున ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రయత్నంలో భాగంగా అబ్దుల్ ఖుద్దూస్ త్వరలో చైర్మన్ పీఠాన్ని అధిరోహిస్తారని స్థానిక టి.డి.పి. నాయకులు. మైనారిటీ వర్గాల నాయకులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉయ్యూరులో 9 వేల ఓట్లకు పైగా ఉన్న మైనారిటీ వర్గాలకు ఇదియెంతో మేలుకరంగా ఉంటుందని మైనారిటీ వర్గాల పెద్దలు ఎంతో ఆశతో ఎదురుచూస్తూ ఉన్నారు.

ఈ విషయమై మైనారిటీ నాయకులు, టౌన్ ప్రెసిడెంట్ గోరా, టి.డి.పి. నాయకులు ఖయ్యూం, మరియు మైనారిటీ పెద్దలు ఎంతోకాలం నుండి పార్టీకి కట్టుబడి గత 2014లో జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో నలుగురు వార్డు కౌన్సిలర్లను గెలిపించుకుని పార్టీ ఉన్నతికి కృషిచేస్తున్న మైనారిటీ వర్గాలకు చైర్మన్ పదవి వచ్చు లాగున చేసుకున్న ఒప్పందాన్ని అమలు జరుపులాగున పార్టీ పెద్దలు సహకరిస్తారని ఆశాభావాన్ని వ్యక్తపరచినారు. టి.డి.పి. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కూడా ఈ విషయంలో శ్రద్ధ చూపాలని ఒప్పందం ప్రకారంగా స్థానిక నాయకులు, శాసనసభ్యులు బోడే ప్రసాద్, ఎమ్మెల్సీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్, పార్లమెంట్ సభ్యులు కొనగాల నారాయణ సమస్యను పరిష్కరించి పార్టీలో ఉన్నటువంటి అనిశ్చితిని తొలగించాలని తెలియచేసినట్లు భోగట్టా.

## రాయపూడిలో ఉత్సాహంగా గణతంత్ర దినోత్సం



**రాజధానిప్రతినిధి, అమరావతి :** రాయపూడి గ్రామపంచాయతీ కార్యాలయములో గణతంత్రదినోత్సవం ఘనంగా జరిగింది. గ్రామకార్యదర్శి, గాదెవెంకటప్పయ్య జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన గణతంత్ర దినోత్సవంపై మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అమలైన 1950 జనవరి26న భారతరేశమంతాటా జరుపుకుంటారని, నాటి నుంచి ఇండియాను రిపబ్లిక్‌గా పరిగణిస్తున్నారన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఆగస్టు 15న భారత దేశానికి బ్రిటీష్ పాలన నుంచి విముక్తికి గుర్తుగా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యాక్రమానికి విచ్చేసిన గ్రామ సర్పంచ్ రెంటపల్లి నాగమణెమ్మ పంచాయతీ కార్యదర్శ గాదె వెంకటప్పయ్య, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




ఆటల పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కానూరు ఉపసర్పంచ్ లతీఫ్, టీడీపీ నాయకుడు సిద్దిక్‌లు , ర్యాలీ నిర్వహింస్తున్న దృశ్యం

## చాంద్‌బాషకు ఉత్తమ సేవా పురస్కార్ అవార్డు



**రాజధాని ప్రతినిధి, – గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ పంచాయితి పరిషత్ చైర్మన్ షేక్ చాంద్‌బాష కు ఉత్తమ సేవా పురస్కార్ అవార్డు లభించింది. గుంటూరు నగరంలో జరిరిగిన రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని నగరంలో జరిగిన రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకల్లో చచాంద్‌బాషా కు జిల్లా కలెక్టర్ కాంతిలాల్ దండె అవార్డు ను అందించారు. ఈ సంధర్భంగా చాంద్‌బాష మాట్లాడుతు గత 30 సంవత్సరంలో తాను చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఉత్తమ సేవా పురస్కార్ దక్కడం సంతోషంగా ఉందని అన్నారు. గతంలో తాను 1983 నుండి 2000 వరకు నగరంలో కార్పోరేటర్‌గా వ్యవహరించానని అన్నారు. అంతే కాకుండా పొన్నూరు రోడ్డులోని బిఆర్ స్టేడియం కు అనుకోని ఉన్న ఐఓఎస్ ఎంటి కాంప్లెక్స్ ను కల్పించుట, ఎర్ర చెరువు మసీదుకు నాలుగువేల గజాల స్థలం కేటాయించుట, బిత్తరు బజారు షాపుల ఏర్పాటు వంటి ఎన్నో కార్యక్రమాల కోసం తాను కృషీ చేసినట్లు చాంద్‌బాష తెలిపారు.

## పోలీసు రాజ్యం ద్వారా అభివృద్ధా: రాఘవులు



**తిరుపతి:** ప్రత్యేక హెూదా కోసం నిర్వహించిన ఆందోళనలను చంద్రబాబు ప్రభుత్వం అణచివేయడాన్ని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు తప్పుబట్టారు. పోలీసు రాజ్యం ద్వారా అభివ ృద్ధి సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. నిరంకుశత్వం ద్వారా ముందుకుపోవాలనుకోవడం అవివేకమని పేర్కొన్నారు. ప్రత్యేక హెూదాపై లేఖలు రాసిన చంద్రబాబు.. ఇప్పుడు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.జనసేన అధ్యక్షుడు, సినీ నటుడు పవన్ కల్యాణ్ ట్విట్టర్ నుంచి ప్రెస్‌మీట్లవరకు రావడం మంచిదేనని రాఘవులు వ్యాఖ్యానించారు. పెద్దనోట్ల రద్దు తర్వాత నల్లధనాన్ని ఎంత పట్టుకున్నారో మోడీ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## వెంకయ్యపై పవన్ విమర్శలు దారుణం

**ఆయన వెనుక కాంగ్రెస్, కమ్యూనిస్టు శక్తులు: ఏపీ బీజేపీ**

**రాజధాని ప్రతినిధి,అమరావతి :** స్వర్ణభారతి ట్రస్టుకు ఇచ్చే ప్రాధాన్యత రాష్ట్రానికి ఇస్తే ప్రత్యేక హోదా వచ్చేదని కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడుపై జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ వ్యక్తిగత విమర్శలకు దిగడంపై ఏపీ బీజేపీ శాఖ ధ్వజమెత్తింది. రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి యడ్లపాటి రఘునాథ్‌బాబు విజయవాడలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్, కమ్యూనిస్టు శక్తులు పవన్‌తో విమర్శలు చేయిస్తున్నాయన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఏ ఇతర రాజకీయ పార్టీ మాట్లాడకపోయినా ప్రత్యేక హెూదా అంశాన్ని తెరపైకి తెచ్చింది బీజేపీ, వెంకయ్యేనన్నారు. మారిన పరిస్థితుల కారణంగా ఇప్పుడు కేంద్రం ప్రత్యేక హెూదా ఇవ్వడం సాధ్యం కాక ప్యాకేజీని ప్రకటించిందన్నారు. వెంకయ్య కృషి వల్లే ఏపీకి 60 ఏళ్లుగా జరగని అభివృద్ధి పనులను మూడేళ్లలో మంజూరయ్యాయన్నారు. పని చేసే వ్యక్తిపై విమర్శలు చేయడమంటే సాయం చేసే చేతిని నరుక్కున్నట్టేనన్నారు.

## అణచివేత అప్రజాస్వామికం

**రాజధాని ప్రతినిధి, అమరావతి:** రాష్ట్ర ప్రజల ఆకాంక్ష ప్రత్యేక హెూదాను సాధించడానికి బదులు దాని కోసం ఉద్యమిస్తున్న నాయకులను, పార్టీలను, ప్రజా సంఘాలను అణచివేయడం అప్రజాస్వామికమని సీపీఐ రాష్ట్రకార్యదర్శి కె.రామక ృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. రాష్ట్ర రథ సారథిగా ముందుండి పోరాడాల్సిన సీఎం చంద్రబాబే.. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌ను విశాఖ విమానాశ్రయంలో నిర్బంధించడం అన్యాయమన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధును శ్రీకాకుళంలో, సీపీఐ నేతలను రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో అరెస్ట్ చేయడమూ దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నిర్లక్ష్యం చేసిన తెలుగుదేశం ప్రభుత్వం ఆత్మరక్షణలో పడిందనీ అందుకే ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందనీ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు అన్నారు.ప్రజాస్వామిక శక్తులన్నీ కలసి రావాలనీ ప్రత్యేక హెూదా సాధించే వరకు ఉద్యమించాలని కోరారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి జంగా గౌతం,ఏపీ లోక్‌సత్తా అధ్యక్షుడు భీసెట్టి బాబ్జీలు కూడా ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండించారు.

## రాయపూడిలో గ్యార్మీ వేడుకలు



**రాజధాని ప్రతినిధి–రాయపూడి :** రాయపూడి గ్రామంలో మహబూబ్ సుబానీ గ్యార్మీ వేడుకలను (జెండాల పండుగ) అల్లాభక్షు సోదరులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. జెండాలను అందంగా అలకరించి గ్రామోత్స వాన్ని జరిపారు. రాయపూడి లోని ముస్లిం సోదరులంతా ఆనందోత్సాహాలతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భాన్ని పురస్కరించుకొని అన్నసంతర్పణ జరిపారు.

# 'జన్‌బీల్' మేళా పేరిట నగదు రహిత లావాదేవీలు

## అసోంలో ఐదు శతాబ్దాలుగా అమలవుతున్న వైనం

**గౌహతి :** ప్రపంచీకరణ పురుడు పోసుకున్న ఓ తరం తరువాత నగదేరహిత లావాదేవీలనే పదం నలుదిక్కులా వినస్తోంది. ఆర్థిక వ్యవస్థలో లావాదేవీలు సజావుగా జరిగేందుకు నగదు ఒక ప్రధాన మాధ్యమంగా మారి శతాబ్దాలు గడిచిపోయాయి. ఆదిమసమాజంలో వినిమయంలో ఉన్న వస్తుమార్పిడి (బార్టర్) విధానం క్రమేపీ కనుమరుగైపోయిందని ఆధునిక జీవులు భ్రమిస్తున్నారని రుజువు చేసే గిరిజన సంప్రదాయం ఒకటి గత ఐదు శతాబ్దాలుగా సజీవంగా కొనసాగించడంలో రాజవంశీయులైన తివాగిరిజనులు చరిత్ర సృష్టిస్తున్నారు. అసోం రాజధాని గౌహతికి కేవలం 32కి.మీ దూరంలోనే ఈ చరిత్రాత్మక సంతజరుగుతోంది. మధ్య అసోం, మేఘాలయ రాష్ట్రాల్లో నివసించేతివా రాజవంశీయ గిరిజనులు తమ పూర్వీకుల అడుగు జాడల్లోనే ఈసంప్రదాయాన్ని నేటికీ కొనసాగిస్తున్నారు. ఏడాది మొత్తానికి అవసరమైన వస్తువులను మూడు మూడు రోజుల పాటు జరిగే సంత నుంచి సేకరించుకోవడమనేది తివా గిరిజనులకు ఆనవాయితీగా మారింది. ఇలా అసరమైన వస్తువులను సేకరించు కునే క్రమంలో నగదు మాట రానేరాదు. ఒకవస్తువుకు బదులుగా వేరొక వస్తువునే మార్పిడి చేసుకుంటూ తమ ఏడాది అవసరాలకు సరిపడా వస్తుసామగ్రిని సమకూర్చుకుంటారు. చరిత్ర కారుల అభిప్రాయం ప్రకారం 15వ శతాబ్దంలో వెలుగులోకి వచ్చిన ఈ తివా గిరిజన సంత.. వర్తమాన నాగరికయుగంలోనూ... ఐదు శతాబ్దాలుగా నిరాఘాటంగా కొనసాగుతుండటం విశేషం. 'జన్' అంటే చంద్రుడని 'బీల్' అంటే తడినేలని అర్థం . వంపు తిరిగిన చంద్రుని ఆకారం పోలిన జలాశయం చెంతనే



నిర్వహిస్తుండటంతో ఈ సంతను జన్‌బీల్‌గా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. వెదురు కర్రల రాపిడి నుంచి అగ్నిని రాజేయడంతో సంత వేడుక మొదలవుతుంది. సమస్త మానవాళీకి మేలు జరుగుతుందని విశ్వాసంతో ఇలా అగ్నిని రాజేయడం జరుగుతుందని ఇక్కడి వారి మనోగతంగా తెలుస్తోంది. సంత జరగడానికి మూడు రోజుల ముందుగానే ఇరుగుపొరుగు పర్వత ప్రాంతాల్లో విస్తరించిన తివా, కార్బీ, ఖాసీ, జైంతియా తెగలకు చెందిన వారంతా తమ ఉత్పత్తులతో ఇక్కడకు చేరుకుంటారు. సంతలో అల్లం, వెదురు బియ్యం, బొంగులు, పసుపు, గుమ్మడికాయ, ఔషధీయ వనమూలికలు , ఎండు చేపలు, 'పిఠాస్' (బియ్యం వంటకం) సహజంగా అభ్యమవుతాయి. తివా పూర్వీకులు గోవా రాజ వంశీయులుగా ఇక్కడి వారి విశ్వాసం తివీ రాజు దీప్ సింగ్ దేవ్ రాజ తన అనుయాయులతో కలసి సంతలో ఉత్పత్తులు ఏర్పాటు చేసిన వారితో కలసి సామూహి& విందులో పాల్గొనడం ద్వారా వేడుక మొదలవుతుంది. సంతలో ఉత్పత్తులు ఉంచిన వారి నుంచి ఆయా ఉత్పత్తులనే నామమాత్రపు సుంకంగా వసూలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. సంత రెండవ రోజున సామూహికంగా చేపలు పట్టడం ఒక పండుగలా జరుగుతుంది. అన్ని వర్గాల ప్రజానీకమూ ఈ చేపలు పట్టే వేడుకలో అత్యంత ఉత్సాహంగా పాల్గొనడం గుర్తించాల్సిన విషయం. 'నా బాల్యం నుంచి సంతకు ఇస్తున్నాను. ఇది అత్యంత ప్రాచీన సంప్రదాయ వేడుక. ఇందులో పాల్గొనడం, సాటి వారితో కలసి చేపలు పట్టడం, పాటలు పాడుతూ నృత్యాలు చేయడం ఎంతో ఆనందాన్నిచ్చే అంశ' మని 60 సంవత్సరాల రాజా బర్దోలాయి సంబరపడ్డారు. ఈ ప్రాచీన సంప్రదాయాన్ని ప్రోత్సహించడానికి గోవా రాజ్యంలో రాజులుగా కొనసాగిన 19తెగల పెద్దలు(రాజు)కు ఏటా 'వార్షిక రాజ భరణ' మంజూరు చేస్తున్నట్లు అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. అసోంలోని మోరిగావ్, నాగావ్, కామరూప్ మూడు జిల్లాల్లో ఈ తెగలు విస్తరించి ఉన్నాయి. 'మారుతున్న వర్తమాన పరిస్థితుల్లో వివిధ తెగల పెద్దలకు సంక్రమించే ఆదాయాలు బాగా సన్నగిల్లాయి. వీరిని ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయ' మని దేవ్‌రాజా సంతోషం వ్యక్తం చేశారు. ప్రకటించిన భరణాన్ని చెక్కుల రూపంలో తివా గిరిజన రాజు దేవ్‌రాజు సహా ఇతర 17 తెగల పెద్దలకు వేడుకను సందర్శించిన సందర్భంగా అసోం ముఖ్యమంత్రి శర్వానందసోనోవాల్ అందజేశారు. ఇక మీదట క్రమం తప్పకుండా ప్రభుత్వ సాయం అందుతుందని ఆయన ఈసందర్భంగా ప్రకటించారు.

## ఫిబ్రవరి 10న ఆర్టీసీ సిబ్బందికి డీఏ చెల్లింపు :ఈయూ

**రాజధాని ప్రతినిధి-విజయవాడ :** ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు జులై 2016 నుండి చెల్లించాల్సిన డీఏ 3.6ను ఫిబ్రవరి 10వ తేదీ చెల్లిస్తారని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కె. పద్మాకర్, ఎం హనుమంతురావు, పి. దామోదరరావు, వై.వి.రావులు ఒక ప్రకటనలో తెలిపారు. పెండింగ్‌లో వున్న ఆరు నెలల డీఏ అరియర్స్ మాత్రం ప్రస్తుతం చెల్లించడం లేదన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన రూ.110 కోట్లు పేస్కేల్స్ అరియర్స్‌లో రూ.63 కోట్ల గ్రాట్యుటీని చెల్లించడంతో రూ.50 శాతం అరియర్స్‌ను ఫిబ్రవరి 5వ తేదీ చెల్లిస్తారని తెలిపారు. మిగిలిన ఆరు నెలల అరియర్స్‌ను, రిటైర్ ఉద్యోగులకు ఇంకా రావల్సిన రూ.50కోట్ల అరియర్స్‌ను కూడా సాధ్యమైనంత త్వరగా చెల్లించేలా ఆర్టీసీ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## 3-5 తేదీల్లో విశాఖ ఉత్సవ్ : గంటా



**రాజధాని ప్రతినిధి-విశాఖపట్నం :** విశాఖ ఉత్సవ్ మరోసారి వాయిదా పడింది. ఈ నెల 27,28,29 తేదీల్లో నిర్వహించాల్సి ఉండగా, ఇదే తేదీల్లో సీఐఐ సమ్మిట్ ఉన్నందున నిర్వహణ కష్టతరంగా మారుతుందని అధికారులు చెప్పడంతో ఫిబ్రవరి 3,4,5 తేదీల్లో విశాఖ ఉత్సవ్ నిర్వహించనున్నట్లు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. మధ్యాహ్నం గవర్నర్ బంగళాలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనివార్య కారణాల వలన ఫిబ్రవరి మార్చామని, గతంలోమాదిరిగా అన్ని ఈవెంట్లు ఉత్సవాలు ఉంటాయన్నారు. నవ్యాంధ్ర పుస్తక ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ: ఈ నెల 27నుండి ఫిబ్రవరి 5 వరకూ ఏయూ గ్రౌండ్స్‌లో జరుగనున్న నవ్యాంధ్ర పుస్తక ప్రదర్శన పోస్టర్‌ను మంత్రి గంటా శ్రీనివాస్‌రావు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో విజయవాడ బుక్ ఫెస్టివల్ సోసైటీ అధ్యక్షులు దూపాటి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## మార్చికి 3.20 లక్షల గృహాలు



**అనంతపురం :** మార్చి ఆఖరి నాటికి రాష్ట్రంలో నిరుపేదలకు 3.20 లక్షల ఇళ్లను నిర్మిస్తామని, అనంతను సస్యశామలం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కిమిడి మృణాళిని పేర్కొన్నారు. అనంతపురం నగర పరిధిలోని టీటీడీసీ కేంద్రంలో గృహనిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ విజయనగరం జిల్లా రైలు ప్రమాదంలో 40మంది మృతి చెందారని, 40 మంది గాయపడ్డారని, వారిని చంద్రబాబు పరామర్శించడంతో పాటు వారికి అన్నీ సదుపాయాలు కల్పించారన్నారు. అయితే ప్రతిపక్షనేత జగన్ అలాంటి ఘటనను రాజకీయాలు చేస్తూ చంద్రబాబుపై విమర్శలు గుప్పించడం సమంజసం కాదన్నారు. అనంతపురం జిల్లాకు 30, 229 గృహాలు మంచూరవగా, రూ.641 కోట్లు విడుదల చేశామన్నారు. ఎన్‌టీఆర్ గృహకల్ప కింద రూ.1,50 లక్షల ఒకొక్క గృహానికి ఇస్తాన్నారు. రాష్ట్రంలో 3.50 లక్షల మందికి వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు కొత్తగా పింఛన్లు మంజూరయ్యాని, ఒక్కో నియోజకవర్గానికి 2వేల పింఛన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఐకేపీ ఉద్యోగులకు 35 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలకు పసుపు, కుంకుమ కింద రాష్ట్రానికి రూ. 2,750 కోట్ల బడ్జెట్ కేటాయించామన్నారు. ఒకొక్క మహిళలకు రూ.3వేలు పసుపు, కుంకుమ ఖర్చులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాయలసీమలో కరువు నివారణకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టసీమ ప్రాజెక్టును 9 నెలల్లో పూర్తి చేశారన్నారు. అనంత జిల్లాలో హంద్రీనీవవా ద్వారా చెరువులకు నీరిచ్చే రైతులు ఆదుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కోన శశిధర్, డ్వామా పీడీ నాగభూషణం, హౌసింగ్ పీడీ తదితరులు పాల్గొన్నారు.

## 9న సచివాలయ ఉద్యోగుల సంఘ ఎన్నికలు

- 30నుంచి నామినేషన్ల స్వీకరణ
- షెడ్యూలు విడుదల

**రాజధాని ప్రతినిధి-అమరావతి :** ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఫిబ్రవరి 9న తేదీన జరుగనున్నాయి. ఈమేరకు ఉద్యోగుల సంఘ కార్యదర్శి జి.రామకృష్ణ షెడ్యూలు విడుదల చేశారు. దాని ప్రకారం ఈనెల 27వ తేదీ అర్హులైన ఓటర్ల లిస్టు ప్రకటిస్తారు. ఈనెల 30వ తేదీ నుండి మూడు రోజులపాటు నామినేషన్లు స్వీకరిస్తారు. ఫిబ్రవరి 1వ తేదీ పోటీ అభ్యర్థుల పేర్లను వెల్లడిస్తారు. ఫిబ్రవరి 2వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా ఉపసంహరణకు అవకాశం ఇచ్చి 5 గంటలకు పోటీలో వుండేవారి పేర్లను ప్రకటిస్తారు. 9వ తేదీ ఉదయం 11 గంటలనుండి సాయంత్రం 3 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. అసెంబ్లీ, రాజ్‌భవన్ ఉద్యోగులకు మాత్రం ఈనెల 8వ తేదీ పోలింగ్ జరుగుతుందని రామకృష్ణ తెలిపారు.

## హజ్ దరఖాస్తుల గడుపు పెంపు

**హైదరాబాద్ :** హజ్‌యాత్రకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల గడుపు తేదీని ఫిబ్రవరి 6 వరకు కేంద్ర హజ్ కమిటీ పొడిగించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలకు సమాచారాన్ని అందించింది. జనవరి 24వ తేదీన గడువు ముగుస్తుందంటూ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లో నిర్దేశించిన కోటాకంటే దరఖాస్తుల సంఖ్య తక్కువగా ఉంది. సాయంత్రం నాటికి 2,075 మంది మాత్రమే దరఖాస్తులు చేసుకున్నారని ఏపి హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎండి లియాఖత్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు జిల్లా నుంచి 390 మంది దరఖాస్తు చేసుకోగా, విజయనగరం జిల్లా నుంచి మాత్రం కేవలం ముగ్గురు మాత్రమే దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన వివరించారు. గడువు పెంచినందున హజ్ యాత్రకు వెళ్లానుకునేవారు వీలైనంత త్వరగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రింట్ ఔట్ కాపీని జిల్లా హజ్ సొసైటీలు, విజయవాడలో స్టేట్ హజ్ కమిటీ కార్యాలయంలో (విజయవాడ లబ్బీపేట మసీదు వీధి ఆంజనేయ జ్యువెలర్ మూడవ అంతస్తులో) సమర్పించాలి. వివరాలకు టోల్‌ఫ్రీ నెంబర్ 1800 425 7873ను సంప్రదించవచ్చు. హజ్‌యాత్రికుల సెలక్షన్ కోసం మార్చి 5వ తేదీన తీస్తారు.

# ఆర్థిక మాంద్యానికి అమెరికా యుద్ధాలే కారణం

## చైనా ఈ-కామర్స్ సంస్థ అధిపతి అలీబాబా విమర్శ



**బీజింగ్ :** అమెరికా దాదాపు 30 సంవత్సరాలుగా వివిధ దేశాలపై అక్రమంగా దాడులు జరిపి యుద్ధాలు చేసినందు వల్లనే ఆర్థిక వ్యవస్థ మాంద్యానికి గురైంది. మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు పెట్టకుండా 14 ట్రిలియన్ డాలర్లకు పైగా యుద్ధాల కోసం ఖర్చుచేసి వృథాచేసినందువల్లనే ఆర్థిక మాంద్యం ఏర్పడిందని చైనా ఇ-కామర్స్ సంస్థ వ్యవస్థాపకుడు అలీబాబా జాక్‌మా విమర్శించారు. ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తరువాత చైనాతో వాణిజ్య యుద్ధాన్ని ప్రారంభిస్తారన్న వార్తలను ఆయన తిరస్కరిస్తూ చైనాతో వాణిజ్య సంబంధాల వల్ల నష్టం జరగలేదని, యుద్ధాలు చేయటం వల్లనే అమెరికా ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని అన్నారు. చైనాపై వాణిజ్య సంబంధాల వల్ల నష్టం జరగలేదని, యుద్ధాలు చేయటం వల్లనే అమెరికా ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని అన్నారు. చైనాపై వాణిజ్య యుద్ధాన్ని ట్రంప్ సాగించబోరని ఆయన తెలిపారు. తమ దేశంలో 10 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తానని, అలాగే మరో 10 లక్షల అమెరికా వస్తువులు మార్కెట్ చేస్తామని ట్రంప్ వాగ్దానం చేశారు. అది నెరవేర్చుకోవటం మంచిదే. అమెరికాలో ఆర్థిక సమస్యలకు చైనాను నిందించటం తగదు. అమెరికా చేసిన వ్యూహాత్మక తప్పిదం వల్లనే అక్కడ ఉద్యోగాలు ఊడిపోయాయని అలీబాబా పేర్కొన్నట్టుగా పీపుల్స్ డైలీ వార్తను అందించింది. మేధోసంపత్తి హక్కులను నియంత్రించేందుకు అమెరికా వ్యూహాన్ని అనుసరించింది. 30 సంవత్సరాల క్రితమే అది కొన్ని బ్రాండ్లను ఎంపిక చేసుకుంది. తక్కిన దిగువస్థాయి పనులను ప్రపంచానికి వదిలివేసింది. అయినప్పటికీ మైక్రోసాఫ్ట్, ఐబిఎమ్ వంటి అమెరికన్ కంపెనీలు ప్రపంచీకరణ ద్వారా వందల మిలియన్ల డాలర్ల లాభాన్ని సంపాదించాయి. ఈ ధనాన్ని మౌలిక సదుపాయాలపైన, ఉద్యోగాలు సృష్టించటంపైన ఖర్చుచేయకుండా 13 చోట్ల యుద్ధాల కోసం ఖర్చు చేశారు. తాను ట్రంప్‌ని కలిశానని, ఆయన చర్చలు కంటే పనులు జరపటంపై ఎక్కువ శ్రద్ధ వహిస్తారని అలీబాబా అన్నారు. అమెరికా పరిశ్రమలు ఆసియాలో అలీబాబా సంస్థ ద్వారా వస్తువులను విక్రయించి కనీసం 10 లక్షల ఉద్యోగాలను సృష్టించుకోవచ్చునని ఆయన అన్నారు. "వాణిజ్య యుద్ధం ప్రారంభించటం తేలికే,దానిని పూర్తిచేయటమే సమస్య బహుశా అది అసాధ్యం కూడా. వాణిజ్య ఆగిపోతే యుద్ధం మొదలవుతుంది"అని అలీబాబా అన్నారు. చైనా, అమెరికాల మధ్య 1979లో 2.5 బిలియన్ డాలర్ల వాణిజ్య జరగగా, 2016 నాటికి 519.6 బిలయన్ డాలర్లకు పెరిగింది. అయితే, చైనాకు అనుకూలంగా వాణిజ్య విస్తరించింది. అమెరికాకు చైనా నుంచి 400 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులు ఎగుమతి అవుతున్నాయి. ట్రంప్ ప్రమాణస్వీకారానికి ముందే చైనా నుంచి దిగుమతి అయ్యే అనేక వస్తువులపైన అమెరికా పన్నులను పెంచిందని అలీబాబా వెల్లడించారు.

## ప్రకృతి వ్యవసాయమే క్షేమం

**సీతానగరం :** వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, అధికారులు వ్యవసాయ సాగులో నూతన విధానాలపై విశ్లేషించడంలేదని, వారు చెప్పే విధానాలన్నీ లోపభూయిష్టమని మహారాష్ట్రకు చెందిన ప్రకృతిక వ్యవసాయ శాస్త్రవేత్త పద్మశ్రీ డా॥సుభాష్ పాలేకర్ ధ్వజమెత్తారు. విజయనగరం జిల్లా సీతానగరం మండలంలో ప్రాకృతిక వ్యవసాయంపై జరిగిన వ్యవసాయ సదస్సులో ఆయన ప్రసంగించారు. సేంద్రియ వ్యవసాయంతో మన నేల బంజరుగా తయారవుతుందన్నారు. ప్రకృతి వనరులకు హానిచేసే రసాయనాలను రైతాంగం విడనాడాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో నేల నుంచి పోషక విలువలు తయారవుతాయని చెప్పడం లోపభూయిష్టమన్నారు. 98.50 శాతం నేల నుంచిగాక గాలి, తేమ, సౌరశక్తి, బ్రహ్మండశక్తి నుంచి మాత్రమే పోషక విలువలు వస్తాయన్నారు. అన్ని వ్యవసాయలకంటే ప్రకృతి వ్యవసాయం మిన్న అని, దీని ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ రాబడి సాధించొచ్చని అన్నారు. ఒక దేశవాళి ఆవుతో ఒక రైతు మూడెకరాల్లో సాగుచేయడం వల్ల అధిక రాబడి సాధించవచ్చున్నారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి తట్టుకునే శక్తి ప్రాకృతిక వ్యవసాయానికి మాత్రమే ఉందన్నారు. ఏటికి ఎదురీదే పరిస్థితులను విస్మరించి ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరించాలని కోరారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ఎన్‌సీఎస్ ఎమ్‌డీ నాగేశ్వరరావు, డైరెక్టర్ శ్రీనివాస్, ఆపరేషన్ డైరెక్టర్ దీక్షితులు ఉన్నారు.

## ఆదర్శ పోలీసుస్టేషన్ తనిఖీ

**గుంటూరుక్రైం :** గుంటూరు అర్బన్ జిల్లా పరిధిలోని నగరంపాలెం, పాతగుంటూరులలో నూతనంగా నిర్మిస్తున్న అధునాతన మోడల్ (ఆదర్శ) పోలీసు స్టేషన్ పనులను డీజీపీ నండూరి సాంబశివరావు తనిఖీచేశారు. వివిధ కేటగిరీలకు కేటాయించిన గదుల నిర్మాణం తీరును పరిశీలించారు. ఇప్పటికే అనధికారికంగా నగరంపాలెం పోలీసు స్టేషన్‌కు సిబ్బంది రికార్డులను, ఫైళ్లను తరలించారు. అక్కడినుండే విధులను నిర్వర్తిస్తున్న విషయం తెలిసిందే. స్టేషన్ ఆవరణ అంతా కలియతిరిగిన డీజీపీ పోలీసు సిబ్బంది. డ్రెస్ కోడ్, ఫిర్యాదు దారులకు చేసిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. అయితే అధికారికంగా నూతన ఆదర్శ పోలీసు స్టేషన్ ప్రారంభ తేదీని ఇంతవరకు ప్రకటించలేదు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదగా ప్రారంభించేందుకు పోలీసు యంత్రాంగం వేచి చూస్తున్నది. సీఎంకు వీలు కుదరని పక్షంలో హోంశాఖామంత్రి నిమ్మకాయల చినరాజప్ప చేతుల మీదగానైనా ప్రారంభింపచేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఏదేమైనా ఫిబ్రవరి 2 లేక 3 తేదీలలో ఈ మోడల్ పోలీసు స్టేషన్లను ప్రారంభించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. డీజీపీ వెంట దక్షిణ కోస్తా మండలం గుంటూరు రేంజి ఐజీ ఎన్ సంజయ్, గుంటూరు అర్బన్ అదనపు ఎస్పీ భాస్కరరావు, డీఎస్పీలు సరిత, నాగేశ్వరరావు, సీఐలు, పోలీసు శాఖ డీఈ రవికుమార్ పాల్గొన్నారు.

## ఉద్రికత్తల నడుమ కొవ్వొత్తుల ర్యాలీ

**విజయనగరం :** రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరుతూ వైసీపీ నేతల కొవ్వొత్తుల ప్రదర్శనను విజయనగరం పట్టణంలో పోలీసులు భగ్నం చేశారు. స్థానిక సత్యాలాడ్జి వద్ద పార్టీ జిల్లా నాయకుడు మజ్జి శ్రీనివాసరావు నాయకత్వంలో వందలాది మంది కార్యకర్తలు, యువకులు, మహిళలు ప్రదర్శనకు పూనుకున్నారు. అంతే సంఖ్యలో పోలీసులు తరలివచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్‌ను అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు, పార్టీ నేతల మధ్య తోపూలాటలో పోలీసుల ఓవర్ యాక్షన్ కారణంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికార దురహంకారంతో పోలీసు బలంతో చంద్రబాబు రాక్షస పాలన సాగిస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యేలు బొత్స అప్పల నర్సయ్య, బడుకొండ అప్పలనాయుడు, పార్టీ నియోజక వర్గాల ఇన్‌చార్జిలు డా. సురేష్‌బాబు, కడుబండి శ్రీనివాస రావులు మాట్లాడుతూ అరాచకంగా పోలీసులను అడ్డంగా పెట్టుకొనిప్రత్యేక హోదా పోరాటాలను అతి కిరాతకంగా అడ్డుకుంటున్న చంద్రబాబుకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. అరెస్టులతో ప్రజాపోరాటాలను ఆపలేరని హెచ్చరించారు.

## ఎస్కేయూలో ఉద్రిక్తత

**అనంతపురం :** ఏపీ ప్రత్యేక అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ అనంతపురంలోని ఎస్కే వర్సిటీలో వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులుకదం తొక్కారు. విద్యార్థుల ఆందోళనకు ప్రత్యేక హోదా సాధన జిల్లా సమితి,సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, ఇతర ప్రజా సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. ఎస్కేయూ ముఖద్వారం వద్ద నుంచి ఇంజనీరింగ్ గేటు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గేటు ఎదుట అనంత పురం- చెన్నై జాతీయ రహదారిపై బైఠాయించారు. గంటకు పైగా రాస్తారోకో చేయడంతో వాహనాల రాకపోకలు స్తంభించాయి.

అప్పటికే భారీగా మోహరించిన పోలీసులు సీపీఐ జిల్లా కార్యదర్శి డి.జగదీష్, సీపీఎం జిల్లా కార్యదర్శి వి.రాం భూపాల్, ప్రత్యేక హోదా సాధన సమితి ఎస్కేయూ విభాగం అధ్యక్షులు ప్రొఫెసర్ సదాశివరెడ్డి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.జాఫర్, కార్యదర్శివర్గ సభ్యులు సి.మల్లికార్జున, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు దాదాగాంధీ ఎమ్మార్పీ ఎస్ నాయకులు ఎంఎస్ రాజు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గోపాల్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్యజిల్లా కార్యదర్శి పద్మావతి , ఎస్కేయూ బోధనేతర సిబ్బంది సంఘం అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి తదితరులను పోలీసులు అరెస్టు చేశారు. ఇటుకలపల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తుండగా విద్యార్థులు పోలీసు జీవును అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు, విద్యార్థులకు మధ్య తీవ్రస్థాయిలో తోపూలాట జరిగింది. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధు, జాన్సన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మనోహర్, లింగయ్య దేవరాజ్, నాగార్జున, కుళ్లాయప్ప, రమనయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు ముస్తాఫ, బాలరాజు, అశోక్, చంద్ర, అనిల్ , రమేష్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పులిరాజు, వైఎస్ఆర్‌సీపీ ఎస్‌యూ నాయకులు భానుచంద్రరెడ్డి, జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## రష్యాతో కలిసి ఐఎస్‌పై దాడి : అమెరికా

**వాషింగ్టన్ :** ఐఎస్ ఉగ్రవాదులపై రష్యాతో కలిసి దాడులు జరగడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సిద్ధంగానే ఉన్నారని వైట్‌హౌస్ ప్రతినిధి తెలిపారు. రష్యాతోగాని, లేదా మరోదేశంతోనైనా కలిసి ఐఎస్ ఉగ్రవాదులను మట్టుపెట్టేందుకు తాము సిద్ధంగానే కలిసి ఉన్నామని ఈ విషయంలో దేశ ప్రయోజనాలనే చూస్తున్నామని తప్పనిసరిగా ఈ ఆలోచనను అమలుచేస్తామని వైట్‌హౌస్ ప్రతినిధి సీన్ స్పైసర్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం సిరియాలో విమానదాడులను నిర్వహించడానికి మాత్రమే పరిమితమైందని అన్నారు. ప్రస్తుతం తాము రష్యాతో కలిసి ఉగ్రవాదులపై దాడులు జరుపుతామని తెలిపారు. రష్యాతో కలిసి అమెరికా దాని మిత్రదేశాలు రెండు జెట్ విమానాల ద్వారా ఉగ్రవాదులపై దాడి జరిపినట్టుగా రష్యా రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది. బహుశా ఈ నేపథ్యంలోనే అమెరికా ఈ ప్రకటన చేసింది. అయితే పెంటగన్ మాత్రం రష్యా చెప్పిన అంశాన్ని తిరస్కరించింది.

## ఈ నెల 29,30 తేదిలకు వాయిదా పడ్డ కబడ్డీ పోటీలు

**రాజధాని ప్రతినిధి, కోనసీమ -జివిఎన్.రావ్ :** ఈ నెల 27, 28 తేదిల్లో రెండు రోజుల పాటు అమలాపురం రూరల్ మండలం బండారులంక పేరి కామేశ్వరశర్మ మరియు బాసిన గంగరాజు జడ్పి ఉన్నత పాఠశాలలో జరగాల్సిన ఓఎన్జీసీ కబడ్డీ కప్-2017 పోటీలు వాయిదా పడ్డాయని ఆర్డివో జి.గణేష్‌కుమార్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కోనసీమ పదహారు మండలాల అంతర పాఠశాలలకు సంబంధించి 17 సంవత్సరముల లోపు వయస్సు గల బాలబాలికలకు ఈ కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అయితే అనివార్య కారణాల వాయిదా పడ్డ ఈ కబడ్డీ పోటీలను ఈ నెల 29,30 తేదిలలో జరుగుతాయన్నారు. ఈ కబడ్డీ పోటీలను 29వ తేది ఉదయం 8.30 గంటలకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభిస్తారని ఆర్డివో తెలియజేశారు.

# ఆధునిక యుగంలోనూ ... 'వస్తుమార్పిడి'

- 'జన్‌బీల్' మేళా పేరిట అసోంలో నగదు రహిత లావాదేవీలు
- ఐదు వతాబ్దాలుగా అమలవుతున్న వైనం

**గౌహతి :** ప్రపంచీకరణ పురుడు పోసుకున్న ఓ తరం తరువాత నగదేరహిత లావాదేవీలనే పదం నలుదిక్కులా వినస్తోంది. ఆర్థికవ్యవస్థలో లావాదేవీలు సజావుగా జరిగేందుకు నగదు ఒక ప్రధాన మాధ్యమంగా మారి శతాబ్దాలు గడిచిపోయాయి. ఆదిమసమాజంలో వినిమయంలో ఉన్న వస్తుమార్పిడి (బార్టర్) విధానం క్రమేపీ కనుమరుగైపోయిందని ఆధునిక జీవులు భ్రమిస్తున్నారని రుజువు చేసే గిరిజన సంప్రదాయం ఒకటి గత ఐదు శతాబ్దాలుగా సజీవంగా కొనసాగించడంలో రాజవంశీయులైన తివాగిరిజనులు చరిత్ర సృష్టిస్తున్నారు. అసోం రాజధాని గౌహతికి కేవలం 32కి.మీ దూరంలోనే ఈ చరిత్రాత్మక సంతజరుగుతోంది. మధ్య అసోం, మేఘాలయ రాష్ట్రాల్లో నివసించేతివా రాజవంశీయ గిరిజనులు తమ పూర్వీకుల అడుగుజాడల్లోనే ఈసంప్రదాయాన్ని నేటికీ కొనసాగిస్తున్నారు. ఏడాది మొత్తానికి అవసరమైన వస్తువులను మూడు మూడు రోజుల పాటు జరిగే సంత నుంచి సేకరించుకోవడమనేది తివా గిరిజనులకు ఆనవాయితీగా మారింది. ఇలా అసరమైన వస్తువులను సేకరించు కునే క్రమంలో నగదు మాట రానేరాదు. ఒకవస్తువుకు బదులుగా వేరొక వస్తువునే మార్పిడి చేసుకుంటూ తమ ఏడాది అవసరాలకు సరిపడా వస్తుసామగ్రిని సమకూర్చుకుంటారు. చరిత్ర



కారుల అభిప్రాయం ప్రకారం 15వ శతాబ్దంలో వెలుగులోకి వచ్చిన ఈ తివా గిరిజన సంత.. వర్తమాన నాగరికయుగంలోనూ ... ఐదు శతాబ్దాలుగా నిరాఘాటంగా కొనసాగుతుండటం విశేషం. 'జన్' అంటే చంద్రుడని 'బీల్' అంటే తడినేలని అర్థం . వంపు తిరిగిన చంద్రుని ఆకారం పోలిన జలాశయం చెంతనే నిర్వహిస్తుండటంతో ఈ సంతను జన్‌బీల్‌గా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. వెదురు కర్రల రాపిడి నుంచి అగ్నిని రాజేయడంతో సంత వేడుక మొదలవుతుంది. సమస్త మానవాళీకి మేలు జరుగుతుందని విశ్వాసంతో ఇలా అగ్నిని రాజేయడం జరుగుతుందని ఇక్కడి వారి మనోగతంగా తెలుస్తోంది. సంత జరగడానికి మూడు రోజుల ముందుగానే ఇరుగుపొరుగు పర్వత ప్రాంతాల్లో విస్తరించిన తివా, కార్బీ, ఖాసీ, జైంతియా తెగలకు చెందిన వారంతా తమ ఉత్పత్తులతో ఇక్కడకు చేరుకుంటారు. సంతలో అల్లం, వెదురు బియ్యం, బొంగులు, పసుపు, గుమ్మడికాయ, ఔషధీయ వనమూలికలు , ఎండు చేపలు, 'పిఠాస్' (బియ్యం వంటకం) సహజంగా అభ్యమవుతాయి. తివా పూర్వీకులు గోవా రాజ వంశీయులుగా ఇక్కడి వారి విశ్వాసం తివీ రాజు దీప్ సింగ్ దేవ్ రాజ తన అనుయాయులతో కలసి సంతలో ఉత్పత్తులు ఏర్పాటు చేసిన వారితో కలసి సామూహి& విందులో పాల్గొనడం ద్వారా వేడుక మొదలవుతుంది. సంతలో ఉత్పత్తులు ఉంచిన వారి నుంచి ఆయా ఉత్పత్తులనే నామమాత్రపు సుంకంగా వసూలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. సంత రెండవ రోజున సామూహికంగా చేపలు పట్టడం ఒక పండుగలా జరుగుతుంది. అన్ని వర్గాల ప్రజానీకమూ ఈ చేపలు పట్టే వేడుకలో అత్యంత ఉత్సాహంగా పాల్గొనడం గుర్తించాల్సిన విషయం. 'నా బాల్యం నుంచి సంతకు ఇస్తున్నాను. ఇది అత్యంత ప్రాచీన సంప్రదాయ వేడుక. ఇందులో పాల్గొనడం, సాటి వారితో కలసి చేపలు పట్టడం, పాటలు పాడుతూ నృత్యాలు చేయడం ఎంతో ఆనందాన్నిచ్చే అంశ' మని 60 సంవత్సరాల రాజా బర్దోలాయి సంబరపడ్డారు. ఈ ప్రాచీన సంప్రదాయాన్ని ప్రోత్సహించడానికి గోవా రాజ్యంలో రాజులుగా కొనసాగిన 19తెగల పెద్దలు(రాజు)కు ఏటా 'వార్షిక రాజ భరణ' మంజూరు చేస్తున్నట్లు అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. అసోంలోని మోరిగావ్, నాగావ్, కామరూప్ మూడు జిల్లాల్లో ఈ తెగలు విస్తరించి ఉన్నాయి. 'మారుతున్న వర్తమాన పరిస్థితుల్లో వివిధ తెగల పెద్దలకు సంక్రమించే ఆదాయాలు బాగా సన్నగిల్లాయి. వీరిని ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయ' మని దేవ్‌రాజా సంతోషం వ్యక్తం చేశారు. ప్రకటించిన భరణాన్ని చెక్కుల రూపంలో తివా గిరిజన రాజు దేవ్‌రాజు సహా ఇతర 17 తెగల పెద్దలకు వేడుకను సందర్శించిన సందర్భంగా అసోం ముఖ్యమంత్రి శర్వానందసోనోవాల్ అందజేశారు. ఇక మీదట క్రమం తప్పకుండా ప్రభుత్వ సాయం అందుతుందని ఆయన ఈసందర్భంగా ప్రకటించారు.

# చిరస్మరణీయం మహాత్మాగాంధీ స్ఫూర్తి

**"1948 జనవరి 30వ తేదీ సాయంత్రం 5.17 గంటలకు మహాత్మాగాంధీ ఢిల్లీలోని బిర్లాహౌస్‌లో ప్రార్థనా సమావేశాన్ని ముగించి బయటకు వస్తున్నప్పుడు నాథూరాం గాడ్సే ఆయనకు ఎదురుగా వచ్చారు. అప్పుడు గాంధీ పక్కనే ఉన్న సహచరి ఆచా ఛటోపాధ్యాయ గాడ్సేను పక్కకు నెట్టివేస్తూ ఆలస్యమైంది. పక్కకు జరగండి అంటూ తోస్తూనే ఉంది. కానీ గాడ్సే పాయింట్ 380 ఏసీపీ, 606824 సీరియల్ నెంబర్ కలిగి బెరెట్టా ఎం.1934 అనే మోడల్ సెమి - ఆటోమేటిక్ పిస్టల్‌తో గాంధీ ఛాతిలోకి మూడుసార్లు కాల్చారు.**

**68 వ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక వ్యాసం**

మోహన్ దాస్ కరంచంద్ గాంధీ భారతీయులచే ఆదరింపబడుతున్న ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. ప్రజలు ఆయనను జాతిపితగా గౌరవిస్తారు. గాంధీ నమ్మే సిద్ధాంతాలు సత్య, అహింస. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము ఆయన ఆయుధాలు. 20వ శతాబ్దిలోని రాజకీయ నాయకులలో అత్యధికంగా మానవాళిని ప్రభావితం చేసిన రాజకీయ నాయకునిగా కేబుల్ న్యూస్ నెట్‌వర్క్ నిర్వహించిన సర్వే గుర్తించింది. కొల్లాయి గట్టి, చేత కర్రబట్టి, నూలు వడికి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలు, కులాలు ఒకటే అని చాటే ఆ మహాత్ముడు రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించాడు. సత్యాగ్రహము, అహింస పాటించడానికి ఎంతో ధైర్యం కావాలని బోధించాడు. మహాత్ముడని, జాతిపితని పేరెన్నికగన్న ఆయన ఆంగ్లేయుల పాలన నుండి భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. న్యాయవాద విద్యను అభ్యసించిన గాంధీకి 1893లో దక్షిణాఫ్రికాలోని నాటల్‌లోని ఒక న్యాయవాద కంపెనీలో సంవత్సరం కాంట్రాక్టు లభించింది. సంవత్సర కాలపరిమితితో కూడిన ఆ కాంట్రాక్టు కోసం దక్షిణాఫ్రికా వెళ్ళిన గాంధీ అక్కడే 21 సంవత్సరాలు గడిపాడు. కేవలం తెల్లవాడు కానందువల్ల రైలు బండి మొదటి తరగతిలోంచి నెట్టివేయడం, హోటళ్ళలోకి రానివ్వకపోవడం వంటి జాతి వివక్షతలు ఆయనకు సమాజంలోని అన్యాయాలను కళ్ళకు కట్టినట్లు చూపాయి... వాటిని ఎదుర్కోవలసిన బాధ్యతను గ్రహించి ఎదుర్కొని పోరాడే పటిమను ఆయన నిదానంగా పెంచుకున్నాడు. గాంధీ నాయకత్వ పటిమ వృద్ధి చెందడానికీ, ఆయన ఆలోచనా సరళి పరిపక్వం కావడానికి, రాజకీయ విధి విధానాలు రూపు దిద్దుకోవడానికి ఇది చాలా ముఖ్యమైన సమయం. ఒక విధంగా భారతదేశంలో నాయకత్వానికి ఇక్కడే బీజాలు మొలకెత్తాయి. భారతీయుల అభిప్రాయాలను కూడగట్టటమూ, అన్యాయాల పట్ల వారిని జాగరూకులను చేయడము ఆయన చేసిన మొదటి పని. 1894 లో భారతీయుల ఓటు హక్కులను కాలరాచే ఒక బిల్లును ఆయన తీవ్రంగా వ్యతిరేకించాడు. బిల్లు ఆగలేదు గానీ, ఆయన బాగా జనాదరణ సంపాదించారు. ఇండియన్ ఒపినియన్ అనే పత్రికను ఆయన ప్రచురించారు. సత్యాగ్రహం అనే పోరాట విధానాన్ని ఈ కాలంలోనే ఆయన అమలు చేశాడు. ఇది ఆయనకు కేవలం పని సంపాదించుకునే ఆయుధం కాదు. నిజాయితీ, అహింస, సౌభ్రాతృత్వము అనే సుగుణాలతో కూడిన జీవితం గడపడంలో ఇది ఒక పరిపూర్ణ భాగము. గనులలోని భారతీయ కార్మికులకు జరుగుతున్న అన్యాయాలను ప్రతిఘటించడానికి ఆయన మొదలు పెట్టిన సత్యాగ్రహము 7 సంవత్సరాలు సాగింది. 1913లో వేలాది కార్మికులు చెరసాలకు వెళ్ళారు. ఇక్కడ వ్యక్తులు స్వచ్ఛందంగా సీదా సాదా జీవితం గడిపేవారు. కోరికలకు కళ్ళెం వేయడమూ, ఉన్నదేదో నలుగురూ పంచుకోవడమూ, ప్రతి ఒక్కరూ శ్రమించడమూ, సేవా దృక్పధమూ, అధ్యాత్మిక దృక్కోణమూ ఈ జీవితంలో ప్రధానాంశాలు. 1914లో గాంధీ భారతదేశానికి తిరిగి వచ్చాడు.



భారతదేశంలో స్వాతంత్ర్యోద్యమం అప్పుడే చిగురు వేస్తున్నది. భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో గాంధీ పాల్గొనసాగాడు. అప్పటి ప్రధాన నేతలలో ఒకరైన గోపాల కృష్ణ గోఖలే గాంధీకి భారత రాజకీయాలు, సమస్యలను పరిచయం చేశాడు. చాలా మంది నాయకులకు ఇష్టం లేకున్నా గాంధీ మొదటి ప్రపంచ యుద్ధంలో బ్రిటీషు వారిని సమర్థించి సైన్యంలో చేరడాన్ని ప్రోత్సహించాడు. బీహారులోని బాగా వెనుకబడిన చంపారణ్ జిల్లాలో తెల్లదొరలు, వారి కామందులూ ఆహార పంటలు వదిలి, నీలి మందు వంటి వాణిజ్య పంటలు పండించమని రైతులను నిర్బంధించేవారు. పండిన పంటకు చాలీచాలని మూల్యాన్ని ముట్ట చెప్పేవారు. పేదరికమూ, దురాచారాలు, మురికివాడలు అక్కడ ప్రబలి ఉన్నాయి. ఆపైన అక్కడ తీవ్రమైన కరువు సంబవించినప్పుడు సర్కారువారు పన్నులు పెంచారు. గుజారాత్‌లోని ఖేడాలోను ఇదే పరిస్థితి. గాంధీ ఆ పరిస్థితులను వివరంగా అధ్యయనం చేయించి 1918 లో చంపారన్, ఖేడా సత్యాగ్రహాలు నిర్వహించారు. ప్రజలను చైతన్య వంతులుగా చేయడమూ, చదువునూ సంస్కారాన్నీ పెంచడమూ, జాతి వివక్షతను విడనాడడమూ, అన్యాయాన్ని ఖండించడమూ ఈ సత్యాగ్రహంలో భాగం. ఈ కార్యక్రమంలో ఉక్కుమనిషిగా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గాంధీకి కుడి భుజంగా నిలిచాడు. ఇలా ఉద్యమ నాయకుడిగా అవతరించిన గాంధీ దేశ స్వాతంత్ర్య పోరాటంలో అనేక ఉద్యమాలు చేపట్టాడు. పలు సత్యాగ్రహాలు నిర్వహించాడు. జైలు జీవితం గడిపాడు. జైలులో ఉన్న సమయంలోనే ఆయన కార్యదర్శి మాదవ దేశాయ్ మరణించాడు. ఆయన సహదర్మచారిణి కస్తూరిబాయి మరణించింది. ఈ క్రమంలో గాంధీ ఆరోగ్యం బాగా క్షీణించింది.

స్వాతంత్ర్యానంతరం గాంధీ ప్రయత్నాలు హిందూముస్లిం విద్వేషాలను నివారించడానికి, ఆత్మ శోధనకు పరిమితమయ్యాయి. ప్రభుత్వం పరిస్థితిని అదుపు చేయలేని అసహాయ స్థితిలో పడింది. మొత్తం పోలీసు బలగాలు దేశ పశ్చిమప్రాంతానికి పంపబడ్డాయి. తూర్పు ప్రాంతంలోకల్లోలాలను అదుపు చేసే భారం గాంధీపై పడింది. దేశ విభజనతో ముఖ్యంగా పంజాబు, బెంగాల్‌లో పెద్ద ఎత్తున సంభవించిన వలసల వల్ల మత కలహాలు మారణకాండలు ప్రజ్వరిల్లాయి. 1947లో కాశ్మీరు విషయమై భారత్ పాకిస్థాన్, యుద్ధం తరువాత ఇంటాబయటా పరిస్థితి మరింత క్షీణించింది. ముస్లిములందరినీ పాకిస్థాను పంపాలనీ, కలసి బ్రతకడం అసాధ్యమనీ వాదనలు నాయకులు స్థాయిలోనే వినిపించ సాగాయి. ఈ పరిస్థితి గాంధీకి పిడుగు దెబ్బ వంటిది. దీనికి తోడు విభజన ఒప్పందం ప్రకారము పాకిస్తానుకు ఇవ్వవలసిన 55 కోట్ల రూపాయలను ఇవ్వడానికి భారత్ నిరాకరించింది. ఆ డబ్బు భారతదేశంపై యుద్ధానికి వాడబడుతుందని పటేల్ వంటి నాయకుల అభిప్రాయం. కానీ అలా కాకుంటే పాకిస్థాన్ మరింత ఆందోళన చెందుతుందనీ, దేశాల మధ్య విరోధాలు ప్రబలి మత విద్వేషాలు సరిహద్దులు దాటుతాయనీ, అంతర్యుద్ధానికి దారితీస్తుందనీ గాంధీ అభిప్రాయం. ఈ విషయమై ఆయన ఢిల్లీలో తన చివరి అమరణ నిరాహారదీక్ష ప్రారంభించాడు. ఆయన డిమాండ్లు రెండు . అవి. 1. మత హింస ఆగాలి. 2. పాకిస్థాన్‌కు 55 కోట్ల రూపాయలు ఇవ్వాలి. ఎవరెంతగా ప్రాధేయపడినా ఆయన తన దీక్షమానలేదు. చివరకు ప్రభుత్వం దిగివచ్చి పాకిస్థానుకు డబ్బు ఇవ్వడానికీ అంగీకరించింది. హిందూ, ముస్లిమ్, సిక్కు వర్గాల నాయకులు సఖ్యంగా ఉండటానికి కట్టుబడి ఉన్నామని ఆయన వద్ద ప్రమాణం చేశారు. అప్పుడే ఆయన నిరాహార దీక్షవిరమించాడు. కానీ ఈ మొత్తం వ్యవహారంలో గాంధీ పట్ల మతోన్మాదలు ద్వేషం బలపడింది. ఆయన పాకిస్థాన్‌కు, ముస్లిములకూ వత్తాసు పలుకుతున్నాడని హిందూ మతంలోని తీవ్రవాదులూ, హిందువుల కోసం ముస్లిము జాతీయతను బలిపెడుతున్నాడని ముస్లిములలో తీవ్రవాదులూ ఉడికిపోయారు. 1948 జనవరి 30న గాడ్సే బృందం గాంధీని హత్య చేయటానికి విఫల ప్రయత్నం చేసింది. అందులో వారి అనుచరుడు మదర్ లాల్ అరెస్టయినాడు. ఈ విషయం గాంధీకి తెలిసిన మీదట మదన్‌లాల్‌ను ధైర్యం గల కుర్రాడని మెచ్చుకున్నాడట. ఆయన మాటలలోనే ఆయన ప్రతిస్పందన ఇలా ఉంది." పిల్లలు! వీళ్ళకి ఇప్పుడు అర్థం కాదు. నేను పోయాక గుర్తుకు తెచ్చుకుంటారు. ఆ ముసలాడు సరిగానే చెప్పాడని" అన్నారట.

1948 జనవరి 30వ తరిఖున ఢిల్లీలో బిర్లా నివాసం వద్ద ప్రార్థన సమావేశానికి వెళ్తుండగా ఆయనను నాథురామ్ గాడ్సే కాల్చి చంపాడు. నెలకొరుగుతూ గాంధీ"హీరామ్" అన్నాడని చెబుతారు. 1944 నుంచి 1948 వరకు మహాత్మా గాంధీకి అంతరంగిక కార్యదర్శిగా పని చేసిన వెంకట కళ్యాణం ఆయన హత్య జరిగినప్పుడు పక్కనే ఉన్నారు. ఆయన మాటల ప్రకారం "1948 జనవరి 30వ తేదీ సాయంత్ర 5.17 గంటలకు మహాత్మా గాంధీ ఢిల్లీలోని బిర్లాహౌస్‌లో ప్రార్థనా సమావేశాన్ని ముగింపు బయటకు వస్తున్నప్పుడు వాధూరాం గాడ్సే ఆయకు ఎదురుగా వచ్చారు. అప్పుడు గాంధీ పక్కనే ఉన్న సహచరి ఆచా ఛటోపాధ్యాయ గాడ్సేను పక్కకు నెట్టివేస్తూ ఆలస్యమైంది పక్కకు జరగండి. అంటూతోస్తూనే ఉంది. కానీ గాడ్సేపాయింట్ 380 ఏబీపీ, 606824 సీరియల్ నెంబర్ కలిగి బెరెట్టా ఎం 1934 అనే మోడల్ సెమి-ఆటోమేటిక్ పిస్టల్‌తో గాంధీ ఛాతిలోకి మూడుసార్లు కాల్చారు. దీంతో బాపూజీ అక్కడికక్కడే కుప్పకూలారు. కానీ ఆ సమయంలో బాపు "హేరాం" అని ఉచ్చరించలేదు. గాంధీపై కాల్పులు జరిపిన గాడ్సే అనంతరం తనంతటతానే పోలీస్ అని కేక వేసి లొంగిపోయారు." గాంధీ అనుచరుల్లో ముఖ్యులైన శ్రీనందలాల్ మెహతా మాత్రం తాను ఇచ్చిన ఎఫ్ఐఆర్‌లో గాంధీ హేరాం అంటూ నేలకొరిగారనే సమాచారాన్ని ఇచారు. గాడ్సే కాల్చిన ఒక బుల్లేట్ గాంధీ ఛాతిలోకి దూసుకొని పోగా మిగిలిన రెండు బుల్లెట్లు పొట్ట నుంచి దూసుకెళ్ళాయి.

ఢిల్లీ రాజఘాట్‌లో అతని సమాధి మరియు స్మారక స్థలమైన రాజ్‌ఘట్ వద్ద ఈ మంత్రమే చెక్కి ఉన్నది. మహాత్ముని మరణాన్ని ప్రకటిస్తూ జవహర్‌లాల్‌నెహ్రూ రేడియోలో అన్న మాటలు "మిత్రులారా! మన జీవితాల్లో వెలుగు అంతరించి. చీకటి అలుముకొన్నది. ఏమి చెప్పటానికి నాకు మాటలు కరయ్యాయి. మన జాతిపిత బాపూ ఎప్పటిఆగా మన కంటికి కన్పించడు. మనసు ఓదార్చి, దారి చూపే పెద్దదిక్కు మనకు లేకుండా పోయాడు. నాకూ కోట్లాది దేశ ప్రజలకు ఇది తీరని శోకము". గాంధీని గురించి గాడ్సే

"గాంధీని నిలదీయడానికి ఎటువంటి చట్టపరమయిన అవకాశం లేదు. అతనికి సహజ మరణం పొందే అకాశం ఇవ్వకూడదు అని నాకు అనిపించింది." అని గాడ్సే చెప్పాడు. గాంధీని తనెలా చంపాడో కూడా చెప్పాడు. నా ఎడమ యేతితో అడ్డంగా ఉన్న ఒక అమ్మాఇని పక్కకుతోసేసాను. ఆ తరువాత కాల్పులుచ జరిగాయి. తుపాకీ దానంతటదే పేలిందనిపించింది. నేను రెండు సార్లు కాల్చానా, మూడు సార్లు కాల్చాఆనా, అన్నది నా కెప్పటికీ తెలియని విషయం. గాంధీ గుండు దెబ్బ తగలగానే బద్ధ పాత్యం అని కింపడిపోయాడు. నాథూరామ్ గాడ్సే హత్యా స్థలంనుండి పారిపోయే ప్రయత్నం ఏమీ చేయలేదు. అతిన్న నిర్బంధించి తుగ్లక్ రోడ్ పోలీసు స్టేషన్‌కు తీసుకొని వెళ్ళారు. అక్కడ ఉప పోలీస్ సూపరింటెండంట్ సర్దార్ జస్వంత్ సింగ్ మొదటి సమాచార నివేదిక తయారు చేశాడు. న్యాయ స్థానాలలో తగివిచారణ అనంతరం నాథూరామ్ గాడ్సేను అతనికి హత్యలో సహకరించిన నారాయణ ఆప్టేలను 1949 నవంబరు 15న ఉరి తీశారు.

చరిత్ర కారుడు ఆర్.బి. కీట్ ప్రకారం మహాత్మా గాంధీ ఆలోచనా విధానం కాలంతో పాటు పరిపక్వత చెందినది. లండనులో చదువుకునే సమయంలో నిజాయితీ, నిగ్రహం, పవిత్రత, శాకాహారం అలవర్చుకున్నాడు. భారత దేశం తిరిగి వచ్చాక న్యాయవాదిగా పనిలో వైఫల్యం పొందటంతో దక్షిణాఫ్రికా వెళ్ళాన గాంధీఅక్కడ పాతికేళ్ళపాటు వివిధ భారతీయేతర సంస్కృతుల ఆలోచనలను అర్థం చేసుకున్నాడు. మహాత్మా గాంధీ పరిశీలనాత్మక మత వాతావరణంలో పెరిగాడు. జీవితాంతం అనేక మతపరమైన సంప్రదాయాల నుంచి స్ఫూర్తి పొందాడు. గాంధీ తల్లికి జైనులతో ఉన్న పరిచయాల వలన జైనమత ఆలోచనలైన కరుణ. శాకాహారం. ఉపవాసం, స్వీయ క్రమశిక్షణ, ప్రతిజ్ఞ తదితరాల ప్రాముఖ్యత. విలువల ప్రభావం గాంధీపై పడింది. ప్రారంభ దశలో ఉన్న జైన మత ప్రభావం తరువాత కాలంలో గాంధీ ఆలోచనలకు మూలంగా నిలిచాయి. గాంధీ ఒక వ్యక్తి కాదు శక్తి.

– ఖాన్

## ఎన్నికల బరిలో 95 ఏళ్ల వృద్ధురాలు

**ఆగ్రా :** ఖైరాఘర్ అసెంబ్లీ స్థానానికి 95 ఏళ్ల వృద్ధురాలు నామినేషన్ వేసింది. ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల్లో ఈమే అత్యంత పెద్ద వయస్కురాలు. నామినేషన్ వేసేందుకు జలదేవి తన సహాయకులతో ఎన్నికల కార్యాలయానికి వీల్‌చైర్‌పై వచ్చింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవినీతి తరిమి కొడతానని తెలిపింది. ఈమె జగ్నెర్ బ్లాక్ పంచాయతీ సభ్యురాలిగా రికార్డు స్థాయి ఓట్లతో గెలుపొందింది. ఈ నియోజకవర్గం ఆగ్రాలో ఉంది. ఫిబ్రవరి 1న ఎన్నికలు జరుగుతాయి.

## ఐరాసలో అమెరికా దౌత్యవేత్త నిక్కి



**వాషింగ్టన్ :** ఐక్యరాజ్యసమితిలో అమెరికా దౌత్యవేత్తగా నిక్కి హేలిని నియమించేందుకు ఆదేశ సెనేట్ ఆమోదం తెలియజేసింది. నిక్కి సౌత్ కరోలినా గవర్నర్‌గా పనిచేశారు. అధ్యక్షుడు ట్రంప్ తీసుకునే నిర్ణయాల అజెండాను ప్రతిభావంతంగా ఐక్యరాజ్యసమితిలో అమలుచేసేందుకు నిక్కి కృషి చేయనున్నారు. గతంలో ఈమెకు దౌత్యవేత్తగా పనిచేసిన అనుభవం లేదు. సెనెట్‌లో నలుగురు సభ్యులు నిక్కి నియమకాన్ని వ్యతిరేకించారు. అయితే అంతకుముందు సెనెట్ విదేశాంగ వ్యవహారాల కమిటి ఆమె నామినేషన్‌ను మూజు వాణి ఓటుతో ఆమోదించింది. గత వారం నిక్కి పేరును ధృవీకరించిన తరువాత డెమోక్రాట్లు కూడా హర్షం తెలిపారు. కొన్ని అంశాలపై ట్రంప్‌తోను ఆమె విభేదించారు.

## నరసాపురంలో ఎస్సీ వార్డులకు రూ.7.22 కోట్లు



**(పండా సత్య సావిత్రి) నరసాపురం రా.వా :** నరసాపురం పట్టణంలో వివిధ వార్డులకు ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల నుండి రూ.7.22 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు తెలిపారు. మున్సిపల్ శాఖామంత్రి పి. నారాయణ ఈ మేరకు త్వరలో జివో విడుదల చేయనున్నారని తెలిపారు. పట్టణంలో ఎస్సీ వార్డుల్లోని రోడ్ల పరిస్థితిని ఆయన దృష్టికి తేగా 8 వార్డులకు రోడ్లుకు, రెండు వార్డుల్లో కమ్యూనిటీ భవనాలకు, రెండు వార్డుల్లో పైప్‌లైన్లకు నిధులు మంజూరు చేసారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలోని 2,16,20,23,28,29,30 వార్డులకు రూ.3.96 కోట్లుతో సిమెంట్ రహదారులు వేయగలరన్నారు. 16,23,24,26,30 వార్డుల్లో రూ.1.83 కోట్లుతోనూ 1 మరియు 30 వార్డులో రూ.50 లక్షలతోనూ మంచినీటి పైప్‌లైన్ పనులు చేస్తారన్నారు. 18 మరియు 29 వార్డుల్లో ఎస్సీ కమ్యూనిటీ భవనాలకు రూ.93 లక్షలు మంజూరు చేసారన్నారు. అదేవిధంగా సమస్యాత్మకంగావున్న రైల్వేగేటుకు పరిష్కారంగా గేటు అవతల చినమామిడిపల్లి నుండి స్టేషన్‌పేటకు గల పుంతను పక్కా రహదారిగా త్వరలో వంతెనతో సహా నిర్మిస్తారని తెలిపారు. పలు వార్డుల్లో అండర్‌గ్రౌండ్ డ్రయినేజిని నిర్మించగలరని ఎమ్మెల్యే తెలిపారు.

## రాయపూడిలో పల్స్‌పోలియో కార్యక్రమం




**రాజధాని ప్రతనిధి- రాయపూడి :** రాయపూడి గ్రామంలో 29 వ తేదిన రాయపూడి ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలో 3 పల్స్ పోలియో బూత్‌లు నిర్వహించబడుచున్నది. అవి రాయపూడి పంచాయతీ ఆఫీసు వద్ద, ఎల్.ఈ స్కూల్ నందు, లింగాయపాలెం పంచాయతీ ఆఫీసు నందు 0.5 సం॥ ల వయస్సు పిల్లలందరికి, పోలియో చుక్కలు పల్స్ పోలియో వేయబడును. ఈ కార్యక్రమమునకు ముందుగా 28 వ తేదిన పోలియో ర్యాలీ నిర్వహించబడినది. ఈ ర్యాలీలో.. ఆరోగ్య సిబ్బంది విద్యార్థులు, ఎ.ఎన్ సునీత,జి.లక్ష్మీ నారాయణ, ఎం.పి. హెచ్.పి.(ఎమ్) అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# తక్షణం రూ.3వేల కోట్లు ఇవ్వాలి

**కేంద్ర బృందానికి అనంతపురం జిల్లా నేతల విన్నపం**

**అనంతపురం :** వరుస కరువులతో అతలాకుతలమైన అనంతపురం జిల్లాను ఆదుకోవాలని వివిధ రాజకీయ పార్టీ నేతలు, రైతు సంఘాలు, ఇతర ప్రజా సంఘాల ప్రతినిధులు కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశాయి. తక్షణం రూ.3 వేల కోట్లు మంజూరు అయ్యేలా చూడాలని వామపక్ష నేతలు కోరారు. జిల్లాలో పర్యటించిన జేకే రాథోడ్ నేతృత్యంలోని కేంద్ర బృందం అనంతపురం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో వివిధ పక్షాల నుంచి వినతిపత్రాలు స్వీకరించింది. వామపక్ష, వైఎస్ఆర్‌సీపీ, కాంగ్రెస్, బీజేపీ, రైతు సంఘాలు, ఇతర ప్రజా సంఘాల నేతలు వినతిపత్రాలు అందిస్తూ తక్షణ కరువు సహాయక చర్యలు చేపట్టడంతోపాటు శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20 వేలు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం ఎకరాకు రూ.6 వేలు ఇవ్వడం తగదన్నారు. పంటల బీమా పరిహారాన్ని వెంటనే రైతుల ఖాతాలకు తగదన్నారు. పంటల బీమా పరిహారాన్ని వెంటనే రైతుల కల్పించి వలసలు అరికట్టాలన్నారు. పశు గ్రాసం. తాగునీటి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నిర్ణీత కాల వ్యవధితో ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి అమలు చేయాలని కోరారు. రైతు, చేనేత, డ్వాక్రా రుణాలను మాఫీ చేయాలని,



ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పెంచాలని కోరారు.

**తక్షణ సహాయం అనివార్యం**

కరువు బారి నుంచి జిల్లా ప్రజలను ఆదుకునేందుకు తక్షణ సహాయంగా రూ.3వేల కోట్లు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి డి.జగదీష్, సీపీఎం రాష్ట్ర నాయకులు ఓబుళు, జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, సీపీఐఎంఎల్ జిల్లా కార్యదర్శి పెద్దన్న, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి, ఆయా పార్టీల ఇతర నాయకులు కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్‌ల్లో 20 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేశారని, సగటున ఎకరాకు రూ.16 వేల నుంచి రూ.20 వేల వరకు వేరుశెనగ పంటకు పెట్టుబడి అవుతుందని వివరించారు. బ్యాంకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ రూ.19,500 ప్రకారం రూ.3,500 కోట్లు పెట్టుబడి రూపంలో రైతులు నష్టపోయారన్నారు. ఈ ఏడాది జనవరిలోనే అప్పుల బాధతో 10 మంది రైతులు ఆత్మహత్మలు చేసుకున్నారని, ఇప్పటికే 2 లక్షల మంది కూలీలు వలన వెళ్ళిన దుస్థితిని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని, పెట్టుబడి ఖర్చులకు ఆదనంగా 50 శాతం కలిపి వ్యవసాయ ఉత్పత్తుల ధరలు నిర్ణయించాలని కోరారు. జిల్లాలోని 63 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సహాయక చర్యలను చేపట్టలేదని ఉరవకొండ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు శంకరనారాయణ, మాజీ ఎమ్మెల్యే గురునాథరెడ్డి, రైతు విభాగం నాయకులు శరత్‌చంద్రారెడ్డి, తదితరులు కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు.

# మహిళాసాధికారతపై అమరావతి డిక్లరేషన్

- 10-12 తేదీల్లో జరిగే జాతీయ మహిళా పార్లమెంటు సదస్సులో నిర్ణయం
- సదస్సుకు అన్ని పార్టీలకు ఆహ్వానం
- 5వేల మందితో 12న మహిళా రన్
- స్పీకర్ కోడెల శివప్రసాద్ వెల్లడి



**రాజధాని ప్రతనిధి- విజయవాడ :** వచ్చే నెల 10,11,12 తేదీల్లో విజయవాడలో జరిగే జతీయ మహిళా పార్లమెంటు సదస్సులో మహిళా సాధికారతపై అమరావతి డిక్లరేషన్ చేయనున్నట్లు రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. స్థానిక స్టేట్ గెస్ట్‌హౌస్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమం విజయవంతానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రాకిక్ మీడియా సహకరించాలని కోరారు. ఎలక్ట్రానిక్ ఎమ్మెస్వోలతో కూడా చర్చించి స్థానిక, జాతీయ ఛానెళ్లల్లో కూడా మహిళా పార్లమెంటేరియన్ల సదస్సుపై విస్తృత ప్రచారం కల్పించాలని ప్రతినిధులను కోరామని చెప్పారు. సినిమా హాళ్లల్లో కూడా ప్రచారం చేపడతామని, ఇందు కోసం చిన్న నిడివిగల లఘు చిత్రాలను రూపొందించామన్నారు. పార్టీలకతీతంగా ఈ సదస్సులో పాల్గొనాలని వైసీపీ, టీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ, బీజేపీ తదితర అన్ని పార్టీలకు లేఖలు రాసి సదస్సుకు ఆహ్వానించామని తెలిపారు. దీని నిర్వహణ కోసం మొత్తం 18 కమిటీలను వేసి అన్ని పార్టీల వారిని భాగస్వామ్యం చేశామన్నారు. పారిశ్రామిక, రాజకీయ, వ్యాపార, క్రీడా ప్రతిభావంతులైన వారిని ఈ సదస్సులో భాగస్వామ్యం చేయడం ద్వారా వారి అనుభవాలను ఆలోచనలను చర్చల ద్వారా సమాలోచన చేసి అమరావతి డిక్లరేషన్ రూపొందిస్తామన్నారు. ఈ సదస్సులో 12 వేలకు పైగా మహిళలు భాగస్వామ్యమవుతున్నందున వసతులు, భద్రతపరమైన చర్యలను చేపడుతున్నామన్నారు. అతిథులకు అహ్వానం పలకడానికి హోటల్ యాజమాన్యాలతో సమావేశం నిర్వహిచామన్నారు. చర్చా వేదికల్లో వివిధ అంశాలపై రోజూ రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహిస్తామని, సమావేశంలో పాల్గొనే ప్రతిఒక్కరి అభిప్రాయాలను వెల్లడించేలా సదస్సు నిర్వహిణ చేపడతా మని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, దలైలా మా, గవర్నర్ ఈ.యస్. ఎల్ నరహింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులతో పాటు మహారాష్ట్రకు చెందిన అమృతా ఫడ్నవీస్, ఎంపీ కె. కవిత, డీకే అరుణ, కిరణ్‌బేడి, నారా బ్రహ్మణి, ప్రముఖ క్రీడాకారిణులు పి.వి సింధు, సానియా మీర్జాలతో పాటు దేశ, విదేశాలలోని ప్రముఖులు హాజరవుతున్నట్లు వెల్లడించారు.

## యూపీలో రూ.8 లక్షలకు పైగా స్వాధీనం

**ముజఫర్‌నగర్ :** వచ్చే నెలలో ఉత్తర్‌ప్రదేశ్‌లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ముజఫర్‌నగర్ జిల్లాలో చెక్ పోస్టుల వద్ద తనిఖీలో రెండు వాహనాల నుంచి రూ.8 లక్షలకు పైగా నగదు స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ముజఫర్‌నగర్ నుంచి కోటద్వార్‌కు కారులో వెళుతున్న బ్యాంక్ మేనేజర్ కుమారుడు అభిషేక్ గోయల్ నుంచి రూ.3.70 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. గోయల్‌ను విచారిస్తున్నట్టు చెప్పారు, మరొక సంఘటనలో షరాన్‌పూర్‌కు కారులో వెళుతున్న ఢిల్లీకి చెందిన వ్యాపారుల రాకేష్ అరోరా, గల్షన్ అరోరాల నుంచి రూ. 5.42 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయమే క్షేమం

**సీతానగరం :** వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, అధికారులు వ్యవసాయ సాగులో నూతన విధానాలపై విశ్లేషించడంలేదని, వారు చెప్పే విధానాలన్నీ లోపభూయిష్టమని మహారాష్ట్రకు చెందిన ప్రకృతిక వ్యవసాయ శాస్త్రవేత్త పద్మశ్రీ డా॥సుభాష్ పాలేకర్ ధ్వజమెత్తారు. విజయనగరం జిల్లా సీతానగరం మండలంలో ప్రాకృతిక వ్యవసాయంపై జరిగిన వ్యవసాయ సదస్సులో ఆయన ప్రసంగించారు. సేంద్రియ వ్యవసాయంతో మన నేల బంజరుగా తయారవుతుందన్నారు. ప్రకృతి వనరులకు హానిచేసే రసాయనాలను రైతాంగం విడనాడాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో నేల నుంచి పోషక విలువలు తయారవుతాయని చెప్పడం లోపభూయిష్టమన్నారు. 98.50 శాతం నేల నుంచిగాక గాలి, తేమ, సౌరశక్తి, బ్రహ్మాండశక్తి నుంచి మాత్రమే పోషక విలువలు వస్తాయన్నారు. అన్ని వ్యవసాయలకంటే ప్రకృతి వ్యవసాయం మిన్న అని, దీని ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ రాబడి సాధించొచ్చని అన్నారు. ఒక దేశవాళి ఆవుతో ఒక రైతు మూడెకరాల్లో సాగుచేయడం వల్ల అధిక రాబడి సాధించవచ్చున్నారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి తట్టుకునే శక్తి ప్రాకృతిక వ్యవసాయానికి మాత్రమే ఉందన్నారు. ఏటికి ఎదురీదే పరిస్థితులను విస్మరించి ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరించాలని కోరారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ఎన్‌సీఎస్ ఎమ్‌డీ నాగేశ్వరరావు, డైరెక్టర్ శ్రీనివాస్, ఆపరేషన్ డైరెక్టర్ దీక్షితులు ఉన్నారు.

# బంగారు భూమి మనది

- నవ్యాంధ్రలో మరింత ఖనిజ సంపద
- అటవీ అనుమతుల కోసం నిరీక్షణ
- కృష్ణా జిల్లాలో గోల్డ్ రిఫైనరీ?

**రాజధాని కరస్పాండెంట్ :** దేశం మొత్తం మీద లభ్యమయే బంగారంలో మూడవ వంతు బంగారు నిక్షేపాలు నవ్యాంధ్రలో ఉన్నట్లు ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్(ఐబీఎం) పేర్కొంది. ఐబీరం అంచనా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 1.22కోట్ల టన్నుల సామర్థ్యం మేర బంగారం నిక్షేపాలున్నాయి. ఈ అంచనాలకు ముందు ప్రకటించిన అంచనాల ప్రకరామైతే 68లక్షల టన్నుల బంగారం ముడి ఖనిజ రూపంలో ఉంది. దేశం మొత్తంలో లభ్యమయే బంగారు ఖనిజంలో మూడుశాతం మేర ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచి లభ్యం అవుతుందని అంచనాగా ఉంది ఈనేపథ్యంలో, రాష్ట్రంలో బంగారం ఖనిజ అన్వేషణ, వెలికితీతలకు సంబంధించి జియోమైసూర్ సర్వీసెస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ఆసక్తి వ్యక్తీ కరణ ప్రతిపాదనలను కేంద్ర పర్యావరణ, ఆటవీ అనుమతులు శాఖలకు సమర్పించింది. వెలికితీతకు అవసరమైన అటవీ అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసింది. అటవీ అనుమతులకు ఉద్దేశించిన కమిటీ (ప్యానల్) పరిశీలనకు ఈనెల ఐదునే కంపెనీ ప్రతిపాదన వచ్చింది. దీనిపై ప్యానల్ నిర్ణయాన్ని పెండింగులో ఉంచుతూ.. బంగారం ఖనిజనిక్షేపాలకు సంబంధించి మరింత విస్తృతంగా అధ్యయనం నిర్వహించాలని సంబంధిత వర్గాలను ఆదేశించింది. జియోమైసూర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ప్రతిపాదన ప్రకారం చిత్తూరు జిల్లాలోని సాదుకొండ, తంబళ్లపల్లిల్లోబంగారం ఖనిజాన్వేషణ జరపాల్సివుంది. బంగారం ఒక్కటే కాక అన్వేషణలో భాగంగా టంగ్స్టన్, రాగి, జింకు, సీసం, వెండి ఖనిజాల కోసమూ అన్వేషణ జరుగుతుంది. ప్యానల్ నుంచి అనుమతులు లభించడం తోటే ప్రతిపాదిత 900 హెక్టార్ల భూముల్లో ఖనిజాల కోసం అన్వేషణ అధ్యయన పనులు కార్యరూపందాల్చుతాయి. ఇది చివరకు కృష్ణా జిల్లాలో బంగారం శుద్ధి (రిఫైరీ) కర్మాగార స్థాపించాలన్న రాష్ట్ర ప్రభుత్వ కలలు సాకారం కావడానికీ దారిచూపుతుంది. తొలుత చిత్తూరు జిల్లాలోని రామగిరి, భద్రంపల్లి సహా దాదాపు ఆరు గ్రామాల మేర విస్తరించిన రామగిరి గోల్డ్ ఫీల్డ్స్ సాగాయి. ఆశావాహ ఫలితాలు వెలుగు చూశాయి. చిత్తూరులోని ఈరెండు గ్రామాలు సహా పొరుగునే ఉన్న కడప జిల్లాలోని తెల్లకొండ గ్రామ సరిహద్దుల్లోనూ 'ఓమోస్తరు' పరిమాణంలో బంగారు ఖనిజ నిక్షేపాలున్నాయని ఐబీఎం అధ్యయనాలు వెల్లడించాయి. కాగా, అనంతపురం జిల్లా రామగిరిలో ఏడాదికి 70 టన్నులకు మేర బంగారాన్ని వెలికితీయడానికి అవకాశాలున్నట్లుగా తేలింది.

# రథసప్తమి విశిష్టత

## 3న రథసప్తమి సందర్భంగా

హిందువులకు మాఘ శుద్ధ సప్తమి రోజున రథసప్తమి పండుగ జరుపుకుంటారు. దక్షిణ భారతము నందు ఈ రోజున మకరం సంక్రాంతి పండుగను జరుపుకొంటారు. ఇతర మాసములలోని సప్తమి తిథులకన్న మాఘమాసమందలి సప్తమి బాగా విశిష్టమైనది.

**కాల నిర్ణయం**

సూర్యని గమనం ఏడు గుర్రములు పూన్చిన బంగారురథం మీద సాగుతుందని వేదము " హిరణ్యయేన సవితార థేన " అని తెలుపుతుంది. సూర్య గమనం ప్రకారం ఉత్తరాయనము, దక్షిణాయనము అని రెండు విధములు. ఆషాడమాసము నుండి పుష్యమాసము వరకు దక్షిణాయనము. సూర్యరథం దక్షిణాయనంలో దక్షిణదిశగా పయనిస్తుంది. తరువాత సూర్యుడు మకరరాశి ప్రవేశం ఉత్తరాయన ప్రారంభ సూచకముగా రథసప్తమి అని పేరు వచ్చింది.అందుకే ఈ రోజు పవిత్రదినముగా భావించి భారతీయులు సూర్యుని ఆరాధిస్తారు."భా" అంటే సూర్యకాంతి, "రతి " అంటే సూర్యుడు కావున సూర్యని ఆరాధించువారు అందరు భారతీయులు." భారతీ " అంటే వేదమాత. వేదమాతను ఆరాధించువారును భారతీయులే.

**విధి విధానాలు**

**సూర్యగ్రహణతుల్యాసాశుక్లా మాఘస్య సప్తమీ,**
**అరుణోదయ వేళాయాం స్నానం తత్ర మహాఫలమ్,**
**మాఘే మాసిసితే పక్షే సప్తమీ కోటిపుణ్యదా,**
**కుర్యాత్ స్నానార్ఘ్యదానాభ్యా మాయురారోగ్యసంపదః.**

మాఘ శుద్ధ సప్తమి సూర్యగ్రహణముతో సమానము. ఆ రోజున అరుణోదయవేళ చేసిన స్నాన, జప, అర్ఘ్యప్రధాన, తర్పణ, దానాదులన్నీ అనేక కోట్ల రెట్లు పుణ్యఫలములను ఆయూరారోగ్య సంపదలను ఇచ్చును. సప్తమినాడు షష్ఠి తిథి కూడా కలిస్తే షష్ఠీ సప్తమీ తిథుల యోగమునకు పద్మమని పేరు. ఈ యోగము సూర్యునికి అత్యంత ప్రీతికరం. ఆ సమయమున ఏడు జిల్లేడు

రథ సప్తమి నాడు స్నానం చేసేటప్పుడు పఠించే శ్లోకం
యద్యజ్జన్మ కృతం పాపం మయా సప్తసు జన్మసు
తన్మే రోగంచ శోకంచ సమస్తం హంతు సప్తమీ
రథ సప్తమి నాడు స్నానం చేసేటప్పుడు జిల్లేడు ఆకు,రేగి పండు తల మీద ఉంచుకుని ఈ శ్లోకం పఠిస్తే ఏడు జన్మలనుంచి వెన్నంటి వస్తున్న సమస్త పాపాలు నశిస్తాయి.

ఆకులను ధరించి నదీ స్నానము చేసినచో ఏడు జన్మములలో చేసిన పాపములు నశిస్తాయని గర్గ మహాముని ప్రభోధము. జిల్లేడు ఆకునకు అర్క పత్రమని పేరు. సూర్యునికి " అర్క " అని పేరు. అందువలన సూర్యునికి జిల్లేడు ఆకులు సప్తాశ్యములకు చిహ్నం మాత్రమేగాక, ఏడు జన్మములలో చేసిన పాపములను, ఏడు రకములైనా వ్యాధులను నశింపజేస్తాయి. ఈ జన్మలోను, జన్మాంతరంలోను (రెండు), మానసిక, వాచిక, శారీరకములు (మూడు), తెలిసిచేసేవి, తెలియకచేసేవి (రెండు) కలిసి మెత్తం ఏడు పాపములు నేడు రోగాలకు కారణములు.

**వ్రతకథ**

ఈ వ్రత ఫలాన్ని గురించి అడిగిన ధర్మరాజునకు శ్రీ కృష్ణుడు ఇలా తెలియజేసెను.యశోధర్ముడను రాజుండెను. అతనికి ముదిమి ముప్పున ఒక కుమారుడు కలిగెను. ఆ కుమారునికి ఎప్పుడూ రోగములు వచ్చెడివి. తన కుమారునికి వ్యాధులకు కారణమేమని రాజు బ్రాహ్మణులను అడిగెను." నీ కుమారుడు పూర్వ జన్మమున పరమలోభియైన వైశ్యుడు. రథసప్తమి మహత్యము వలన నీ కడుపున



పుట్టెను. లోభియగుట వలన వ్యాధిగ్రస్తుగయ్యెను అని తెలిపిరి. దీనికి పరిహారమడిగిన రాజుకు బ్రాహ్మణులు ఎలా చెప్పారు. ఏ వ్రత ఫలితమున ఇతడు నీకు కలిగెనో అదే రథసప్తమీ వ్రతమును ఆచరించిన పాపము నశించి చక్రవర్తిత్వము పొందును. ఆవ్రత మాచరించిన రాజునకు తగిన ఫలితము కలిగెను. రథసప్తమినాడు బంగారముతోగాని, వెండితోగాని, రాగితోగాని రథమును చేయించి, కుంకుమాదులు, దీపములతో నలకరించి అందు ఎర్రని రంగు గల సూర్యని పత్రిమ నుంచి, పూజించి, గురువునకు ఆ రథమును దానమీయవలెను,ఆ రోజు ఉపవాస ముండి, సూర్యసంబందమగు రథోత్సవాది కార్యక్రమములను చూస్తూ కాలక్షేపం చేయాలి. రథసప్తమి వ్రతము మన సంప్రదాయంలో ఉండటం భారతీయుతకు చిహ్నం.

– ఖాన్

## ఘనంగా గణతంత్ర దినోత్సవం



**రాజధాని ప్రతినిధి ,(కొయ్యలగూడెం, అన్నంరెడ్డిసుబ్బారావు) :** భాతరదేశానికి స్వాతంత్రం సాధించు కోవటా యావర్భారత ప్రజలు ఊపిరిపీల్చుకోవటానికి నాడు జరిగిన ఉద్యమం నేటి తరాలకు స్ఫూర్తి దాయకమని ఎం.పి.డి.ఓ.ఎం.రాజు, తహసీల్దారు ఆకులకృష్ణజ్యోతి, ఎస్,ఐ.పవన్‌కుమార్‌ల అన్నారు. ఆ స్ఫూర్తితోనే నేడు దేశాన్ని అభివృది పథంలో,నడిపించు కోవటానికి, జాతినంతటిని సమైక్యంగా ఉంచ టానికి యువత పాటుపడా లని వారు కోరారు. 68వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొయ్యలగూడెంలో గురువారం మండల పరిషత్ కార్యాలయంవద్ద ఎం.పి.పి.ఓ.ఎం రాజు, తాహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు కృష్ణజ్యోతి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్.ఐ.పవన్‌కుమార్‌లు జాతీయ పతాకాలను ఎగురవేస్తారు. పరింపూడి పంచాయతీ కార్యాలయంవద్ద కార్యదర్శి ఆధినారాయణ జలవనరులశాఖ అప్‌లాండ్‌సట్ డివిజన్ కార్యాలయంవద్ద ఎ.ఇ.బాస్కరరావు, శాఖా గ్రంథాలయం వద్ద గ్రంథా పాలకుడు ప్రసాద్‌లు జాతీయ జండాలను ఎగురవేస్తారు. మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు, వివిధ శాఖల కార్యాలయాల వద్ద జాతీయపతాకం ఆవిష్కరణ వేడుకగా జరిగింది. మండల పరిషత్ , తహసీల్దారు, పంచాయతీ కార్యాలమాల వద్ద జరిగిన కార్యక్రమాలలో ఎం.పి.పి చందన శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## రహదారిభద్రత నిబంధనలకు... జీవనవిధా సూత్రాలు



**రాజధాని ప్రతినిధి ,(కొయ్యలగూడెం, అన్నంరెడ్డి సుబ్బారావు) :** రహదారిభద్రత కోసం అమలు జరిగే నిబంధనలను జీవనవిధానసూత్రాలుగా, మార్గదర్శకాలుగా వాహన చోదకులు భావించి, వాటిని పాటిస్తే ప్రయాణాలు సురక్షితంగా ఉంటాయని స్థానిక ఎస్.ఐ. పవన్‌కుమార్ ఉద్బోధించారు. కొయ్యలగూడెం పోలీస్‌స్టేషన్ మైదానంలో నిర్వహించిన 28.వ రహదారిభద్రతా వారోత్సవాల సభలో ఆయన ప్రసంగించారు. ద్విచక్రవాహనాలు నడిపేవారు హెల్మెట్ ధరించటం వల్ల కలిగే ప్రయాణ భద్రతను, మద్యం సేవించి వాహనాలు నడపటం వల్ల కలిగే అనర్థాలను ఆయన సోదాహరణంగా వివరించి హితబోధచేసారు.ఆటోలలో నిర్ణీతసంఖ్యకన్నా ఎక్కువమందిని ఎక్కించుకోవటం, అతివేగంగా నడపటం మంచిదికాదని ఎస్.ఐ.హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. జంగారెడ్డిగూడెం మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ శ్రీనివాసరావు రవాణాశాఖ ఎన్ పోశ్య మెంటు అధికారి వెంకటరమణ వాహణలునపిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రతలను, అనుసరించవలసిన రహదారి నిబంధనలను వివరించి అవగాహన కలిగించారు. స్థానిక జె.పి.హెచ్.సి. వైద్యాధికారి డాక్టర్‌వెంకటకృష్ణ ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన తక్షణ జాగ్రత్తలను వివరించారు. ఆటోల డ్రైవర్లు, వివిధ వాహనాల డ్రైవర్లు, విద్యార్థులు ఈ రహదారి భద్రతా అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

## అభివృద్ధికి కలిసి రండి

**నాయకులకు, కార్యకర్తలకు ఎం.పి. మాగంటి బాబు పిలుపు**



కొయ్యలగూడెం తూర్పుకాపుల పేటలో జరిగిన సభలో ఎం.పి. మాగంటిబాబు ప్రసంగిస్తున్న దృశ్యం

**అన్నంరెడ్డి సుబ్బారావు, రాజధాని ప్రతినిధి, కొయ్యలగూడెం :** తీవ్ర ఆర్థిక లోటుతో కొట్టు మిట్టాడుతున్న రాష్ట్రాన్ని అన్ని రంగాలలోను అభివృద్ధి పరచి అగ్రస్థానంలో నిలపటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఆయన కృషికి, అభివృద్ధికి నాయకులు కార్యకర్తలు, ప్రజలు కలసి రావాలని ఏలూరు ఎం.పి. మాగంటిబాబు కోరారు. 27 వ తేది శుక్రవారం కొయ్యలగూడెం మండలంలోని కన్నాపురం, బోడిగూడెం, కొయ్యలగూడెంలలో పోలవరం ఎమ్మెల్యే శ్రీనివాసరావుతో కలిసి విస్తృతంగా ఆయన పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బోడిగూడెంలోను, కొయ్యలగూడెంలోను జరిగిన సభలలో ఆయన ప్రసంగించారు. గడచిన రెండున్నర సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో పార్టీలు, కులాలు, మతాలతో సంబంధం లేకుండా రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఏదో ఒక సంక్షేమ పథకంతో, అభివృద్ధి పథకంతోనే లబ్ధి పొందిన వారు ఉన్న విషయం ఎవరూ కాదని లేని సత్యమని ఎం.పి. బాబు పేర్కొన్నారు. రానున్న రెండున్నరేళ్ల పాలనలో రాష్ట్ర రాజధాని పట్టణమైన అమరావతి మహానగరం నిర్మాణం జరుగుతుందని, రాష్ట్రం పారిశ్రామికంగా, విద్యా పరంగా ఉపాధికల్పనలోను ముందుంటుందని ఆయన అన్నారు. బోడిగూడెం రూ.26 లక్షలు ఎస్.ఎస్. ఏ నిధులలోని నిర్మించిన మండల పరిషత్ ప్రాథమికోన్నత 4 తరగతి గదుల నూతన భవనాన్ని ఎం.పి. బాబు, ఎమ్మెల్యే శ్రీనివాసరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి 900 చదరపు గజాల స్థలాన్ని విరాళంగా ఇచ్చిన స్థానికదాత సొలస సత్తి రాజు దంపతులను, వారి కుటుంబ సభ్యులను మాగంటిబాబు అభినందించారు. అక్కడి పాఠశాలలో అత్యున్నత మార్కులు సాధించిన ఒక విద్యార్థిని తాను తన సొంత ఖర్చుతో ఉన్నత విద్య పూర్తి అయ్యే వరకు చదివిస్తానని ఎం.పి.బాబు ప్రకటించారు. కొయ్యలగూడెం తూర్పు కాపుల పేటలో గత దశాబ్ధకాలంలో అసంపూర్తిగా నిలిచి ఉన్న సామాజిక భవనం నిర్మాణాన్ని తమ సొంత నిధులు లక్ష రూపాయలతో పూర్తి చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. బోడిగూడెం ఎం.పి. స్కూలు చుట్టు ప్రహరిలో గోడ నిర్మాణానికి కూడా నిధులు ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు. కొయ్యలగూడెం సభలో ఎమ్మెల్యే శ్రీనివాసరావు ప్రసంగిస్తూ కొయ్యలగూడెంలోను, నియోజకవర్గంలోని అన్ని వీధులను, రహదారులను రానున్న రెండున్నర సంవత్సరాల కాలంలో సి,.సి రోడ్లుగా అభివృద్ధి పరుస్తామని. అలా అభివృద్ధి చేయలేకపోతే వచ్చే ఎన్నికల్లో తనకు ఓట్లు వేయవద్దని పేర్కొన్నారు. కొయ్యలగూడెంలో దాదాపు కోటి రూపాయలతో అభివృద్ధి పనుల జరుగుతున్నాయన్నారు. తూర్పు కాపుల పేటలో బొమ్మా సత్తిరాజు ఇంటివద్ద ఆర్.అండ్.బి. రోడ్డు నుంచి గిరిజాల గడ్డియ్య ఇంటి వరకు సి.సి. రోడ్డు నిర్మాణానికి 3.లక్షల రూపాయలను నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. తూర్పు పేట రామాలయం వద్ద మండల పరిషత్ నిధులు లక్ష రూపాయలతో నిర్మించిన సత్యసాయి రక్షిత నీటి పథకాన్ని ఎం.పి., ఎమ్మెల్యే ప్రారంభించారు. తొలుత కన్నాపురంలో ఆర్.అండ్.బి రోడ్డు మార్జిన్‌లలోని కోణాలను,అక్రమాలను తొలగించటానికి ఆర్.అండ్.బి. అధికారులు చర్యలు చేపట్టటంతో నిరాశ్రయలకున్న, జీవనాధారం కోల్పోతున్న బాధితులతో ఎం.పి.బాబు, ఎమ్మెల్యే శ్రీనివాసరావు మాట్లాడి వారికి భరోసా ఇచ్చారు. ఆర్.అండ్.బి. రోడ్డును విస్తరించే పనులకు నిధులు మంజూరైనప్పుడు అక్రమణలు తొలగించ వచ్చునని. అప్పటి వరకు వారిని ఖాళీ చేయించ వద్దని అక్కడకు వచ్చిన ఆర్.డి.ఓ లవన్న ఆర్.అండ్.బి.డి. ఇ.ఇ. అనిల్‌కుమార్‌లకు చెప్పారు. అవసరమైతే ఈ విషయమై జిల్లా కలెక్టర్‌తో తాను మాట్లాడుతానని ఎం.పి. అధికారులకు చెప్పారు.ఎం.పి.పి. అయిన పర్తి చందనశ్రీదేవి, జడ్.పి. ఉపాధ్యక్షురాలు చింతల వెంకటరమణ, ఎ.పి. మహిళా సహకార ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గంగిరెడ్ల మేఘులాదేవి, ఎ.ఎం.సి. చైర్మన్ పారేపల్లి రామారావు, ఆయా గ్రామాల ఎం.పి.టి.సి. సభ్యులు సర్పంచ్‌లు, నాయకులు, ఎం.పి. డి.ఓ యం. రాజు తాహశీల్దార్ ఎ.కృష్ణజ్యోతి పాల్గొన్నారు.

### 'కటియార్ క్షమాపణ చెప్పాల్సిందే'

**న్యూఢిల్లీ :** ప్రియాంక గాంధీపై వివాదాస్పద బ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ వినయ్ కటియార్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలోని బీజేపీ కార్యాలయం ముందు మహిళా కాంగ్రెస్ నాయకులు ఆందోళన నిర్వహించారు. అశోక్‌రోడ్‌లో జరిగిన ఈ ఆందోళనలో బీజేపీకి వ్యతిరేకంగా మహిళలలు నినాదాలు చేశారు. ఎంపీ కటియార్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ తక్షణమే మంత్రివర్గం నుంచి బహిష్కరించాలని డిమాండు చేశారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేసి నందుకు తక్షణమే క్షమాపణలు చెప్పాలని ఢిల్లీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు బర్ఖాల శుక్లా సింగ్ కోరారు. ఈవారం మొదట్లో బీజేపీ ఎంపీ వినయ్ కటియార్ 'పార్టీలో ప్రియాంక కన్నా అందంగా ఉన్న వారు ప్రచారం చేయడానికి సిద్ధంగా ఉన్నారు. అని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

### సైనిక వీరులకు పతకాలు

**శ్రీనగర్/న్యూఢిల్లీ :** జమ్మూ కశ్మీర్‌లో తీవ్రవాది బుర్హాన్ వనీని ఎన్‌కౌంటర్ చేసిన ఘటనలో పాల్గొన్న రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన ముగ్గురు పోలీసు వీరులకు ఆ రాష్ట్ర ప్రభుత్వం శౌర్య పతకాలు అందజేసింది. మేజర్ సందీప్‌తో పాటు కెప్టెన్ మానిక్ శర్మ, నాయక్ అరవింద్ సింగ్ చౌహాన్‌లు పతకాలు అందుకున్నవారిలో ఉన్నారు. 2016 జులై 8న మేజర్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన బుర్హాన్ వనీ ఎన్‌కౌంటర్ ఆపరేషన్ నిర్వహించారు. బుర్హాన్ వనీ మరణానంతరం కశ్మీర్ లోయంలో చెలరేగిన అల్లర్లు సాధారణ జనజీవనంపై తీవ్ర ప్రభావం చూపిన సంగతి తెలిసిందే.

### రాయపూడి లంక భూముల సంగతి తేల్చండి

**రాజధాని ప్రతినిధి-తుళ్ళూరు రూరల్ :** రాయపూడి గ్రామంలోని లంక భూముల సంగతి తేల్చకుండా ఎన్ని సమావేశాలు ఏర్పాటుచేసినా ప్రయోజనం లేదని రాయపూడి గ్రామానికి చెందిన దళిత రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ముందు తమ సమస్యలు పరిష్కరించిన తర్వాతే ఎలాంటి సదస్సులైనా నిర్వహించండంటూ తెలిపారు. రాయపూడి గ్రామంలో ప్రజలు, సామాజిక ప్రభావ అంచనా నిపుణుల కమిటీ సీఆర్‌డీఏ యూనిట్ కార్యాలయంలో సదస్సు నిర్వహించింది. భూ వ్యవహారాల సంచాలకులు బిఎల్ చెన్నకేశవులు ఆధ్వర్యంలో ఐదుగురు నిపుణులతో కూడిన బృందం సదస్సుకు హాజరయ్యారు. రైతులు తమ అభిప్రాయాలను కమిటీకి తెలపాలని అడగ్గా ఒక్కసారిగా రైతులంతా ఆందోళన వ్యక్తం చేశారు.

**భూ వివరాలు లేకుండా ఎలా..?**

అసలు తమ గ్రామంలోని భూ వివారాలు మీ దగ్గర ఉన్నాయా..? ఉంటే ఎంత ప్రభుత్వ భూమి, ఎంత రైతుల భూమి... సీలింగ్, లంక భూముల వివరాలు ఏ మేరకున్నాయో తెలియజేయాలని రైతులు డిమాండ్ చేశారు. అధికారుల వద్ద భూ వివరాలు లేకపోడంతో రైతులు అడిగిన ప్రశ్నలకు తెల్లబోయారు. ఏ భూమి ఎంత ఉందో తెలియకుండా ఎలా సేకరణ చేస్తారంటు నిలదీశారు. ఇప్పటికి వరకు రెండు సార్లు ఇవే సదస్సులు నిర్వహించారని, అప్పుడు కూడా ఇలానే భూముల వివరాలు వెల్లడించలేదని పేర్కొన్నారు. ముందుగా గ్రామంలోని దళితులు సాగు చేసుకుంటున్న లంక భూముల సంగతి తేల్చాలని కోరారు.

**దళితవాడలు తొలగించే యత్నం...**

రహదారుల నిర్మాణం పేరుతో దళితవాడ లను తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్ల జోలికి రామని చెప్పి నేడు రహదారుల నిర్మాణం అంటు దాదాపుగా సగం గ్రామాన్ని తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. నిపుణుల కమిటీ చేసేది లేక గ్రామస్తులు చెప్పిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని వెనుదిరిగారు. డాక్టర్ ఆర్ వీరరాఘవయ్య, డాక్టర్.యం త్రిమూర్తిరావు, ఏవీవీయస్ స్వామి, రోషన్ కుమార్, సోమశేఖర్, డిప్యూటీ కలెక్టర్ ఉమారాణి, రాయపూడి సర్పంచ్ రెంటపాళ్ల నాగమణిమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు బలౌతున్నది యువతే

**పండా సత్యసావిత్రి, నరసాపురం రా.వా:** అత్యధికంగా రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలను పోగొట్టుకుని నిండు జీవితాన్ని నడిరోడ్డుకు బలిచేస్తున్న వారిలో యువతీ యువకులేవున్నారని వారి అవగాహనా రాహిత్యం వేగం ఇందుకు కారణాలని పాలకొల్లు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బి. స్వర్ణశ్రీనివాస్ నాయక్ అన్నారు. స్థానిక వైఎన్ కళాశాల అరబిందో ఆడిటోరియంలో జరిగిన రోడ్డు భద్రతా అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి 24 గంటలకు దేశం మొత్తంగా రోడ్డు ప్రమాదాల్లో 20 వేల మంది మరణిస్తున్నారన్నారు. ఈ ప్రమాదాల్లో మరణించే వారిలో 18–26 వయస్సు గల వారే ఎక్కువగా ఉంటున్నారన్నారు. రోడ్డు భద్రతకు సంబందించి విద్యార్థినీ విద్యార్థులు తప్పనిసరిగా నిబందనలు పాటించాలన్నారు. లైసెన్సు పొందడంలో వాహనాల రిజిస్ట్రేషన్ విషయంలో ఆన్‌లైన్ ద్వారా వాహన చోదకులు సేవలు పొందవచ్చునన్నారు. హెల్మెట్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. గత 28 సంవత్సరాలుగా రవాణాశాఖ ప్రతిచోటా ప్రాణ రక్షణ విషయమై ఎంతో అవగాహన కల్పిస్తున్నా నానాటికీ ప్రమాదాలు పెరిగిపోవడం పెరుగుతున్న వేగానికి ప్రాణం పట్ల నిర్లక్ష్యానికి ప్రతీకలన్నారు. ఒక జీవితం యొక్క విలువను యువత గుర్తించాలన్నారు. వారు నష్టపోవడమే కాకుండా తన కుటుంబాన్ని ఎదుటివారి కుటుంబాన్ని కూడా బలి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రిన్సిపాల్ ఎఆర్ఎస్ కుమార్, ఎం. భాస్కరనారాయణ, అందే రామకృష్ణ తదితరులు మాట్లాడారు.



మోటార్ డ్రైవింగ్ లైసెన్స్ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ఇన్‌స్పెక్టర్ స్వర్ణ శ్రీనివాస్

# జీఎస్టీ బిల్లుపై ఉద్యోగుల గుర్రు

- సహాయ నిరాకరణకు హెచ్చరిక
- 27న నిరసన దినం
- 30న నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనకు నిర్ణయం
- పాల్గొననున్న 70 వేల మంది ఉద్యోగులు

**న్యూఢిల్లీ :** జీఎస్టీ మండలి ఇటీవల తీసుకున్న కొన్ని నిర్ణయాలను పరోక్ష పన్నుల అధికారం సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభించాలని ఈ సంఘాలు నిర్ణయించాయి. తమ నిరసనలో భాగంగా అంతర్జాతీయ కస్టమ్స్‌నాన్ని జరుపుకోకూడదని ఈ సంఘాలు భావిస్తున్నాయి. ఈ దినాన్ని జరుపుకోకపోవటం ద్వారా తమ ఆందోళనను ప్రారంభించాలని భావిస్తున్నాయి. దీనితో పాటు జనవరి 30వ తేదీని 'నిరసన దినంగా' పాటించాలని నిర్ణయించాయి. మహాత్మాగాంధీ వర్ధంతి అయిన జనవరి 30వ తేదీన నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన దినంగా పాటించాలని ఆ సంఘాల ప్రతినిధులు ఇక్కడ నిర్వహించిన సమావేశం నిర్ణయించింది, ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ నాయకత్వంలోని జీఎస్టీ మండలి జనవరి 16వ తేదీన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలతో తమ సభ్యులు "తీవ్ర అసంతృప్తి"కి గురయ్యారు. 'దగాచేసినట్టు'గా భావిస్తున్నారని అసోసియేషన్లు తెలిపాయి. ప్రాదేశిక జలాలలో 12 నాటికల్ మైళ్లలోపు నిర్వహించే ఆర్థిక కార్యకలాపాలపై పన్ను విధించే అధికారాలు రాష్ట్రాకు ఇచ్చేందుకు మండలి అంగీకరించింది. "ఈ శతాబ్దంలోనే తీసుకువచ్చే అతిపెద్ద పన్ను సంస్కరణ ఇది. దీని బాధ్యతలు, అధికారం కీలకమైన వారికి కాకుండా ఇతరులకు వెళ్లిపోయాయి. రాజ్యాంగ నమూనాకు అనుగుణంగా ఉండాలి. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు తన ఆదాయాలను పొందటంలో కేంద్రం సామర్థ్యాన్ని బలహీనవపరుస్తుందని మేము భావిస్తున్నాం. ఈ నిర్ణయం కేవలం రెవిన్యూ అధికారులు కెరీర్‌పై మాత్రమే ప్రతికూల ప్రభావం చూపించదు. ఇది జాతి ప్రయోజనకారి కాదు. జీఎస్టీ మండలి తీసుకున్న నిర్ణయాలను మేము వ్యతిరేకిస్తున్నాం. ఈ నిర్ణయాలను వాయిదావేయాలని కోరుతున్నాం. అసంబద్ధమైన సరైనకాని నిర్ణయాలను సమీక్షించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం" అని సమావేశం తీర్మానించింది. సెంట్రల్ బోర్డు ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్ (సీబీఈసీ) గ్రూప్ ఏ, బీ,సీ అసోసియేషన్ల స్టీరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఇండియన్ రెవిన్యూ సర్వీస్ (కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్), ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్, గెజిటెడ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్స్, ఆల్ ఇండియా సెంట్రల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్స్ అసోసియేషన్. ఆల్ ఇండియా సెంట్రల్ ఎక్సైజ్ అండ్ సర్వీసు ట్యాక్స్ మినిస్టీరియల్ ఆఫీసర్సు అసోసియేషన్ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. దాదాపు 70వేల మంది ఉద్యోగులు ఈ అసోసియేషన్లలో సభ్యులుగా ఉన్నారని ఒక అధికారి తెలిపారు. జనవరి 16వ తేదీన జీఎస్టీ మండలి తీసుకున్న నిర్ణయం కేవలం కేంద్రాన్ని బలహీనపరచటం మాత్రమే కాకుండా, భారత ఆర్థిక వ్యవస్థ మీద, రెవెన్యూ వసూళ్ల మీద ప్రతికూల ప్రభావం చూపుతుందని, అదే విధంగా జాతీయ భద్రత మీద కూడా అన చెప్పారు. సమస్యలు పరిష్కరింపచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా అధికారులను కోరాలని నిర్ణయించారు.

# మరో వారం చలి

- రాష్ట్రంలో క్షీణిస్తున్న ఉష్ణోగ్రతలు
- నందిగామలో 12 డిగ్రీలు

**విశాఖపట్నం :** రాష్ట్రంలో రానున్న వారం రోజులపాటు చలి వాతావరణం కొనసాగే అవకాశం ఉంది. పగటిపూట సూర్యుడు ఆలస్యంగా ఉదయించడం, సాయంత్రం వేళ ఆలస్యంగా అస్తమించడం జరుగుతుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు 12 డిగ్రీల నుండి 21 డిగ్రీల మధ్య కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో నందిగామలో అతితక్కువగా 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి, బాపట్ల, కళింగపట్నం సైతం 15 డిగ్రీలుగా నమోదయ్యాయి. రాత్రిపూట అధిక ఉష్ణోగ్రతలుగా తిరుపతి, నెల్లూరులలో 21 డిగ్రీలు నమోదైంది. సాధారణ ఉష్ణోగ్రతల కంటే తక్కువగా నందిగామలో 5 డిగ్రీలు తగ్గుదల,కళింగపట్నంలో 3, బాపట్ల, మచిలీపట్నం, నర్సాపూర్, అనంతపూర్‌లో డిగ్రీల తగ్గుదలతో నమోదయ్యాయి. ఇదే సందర్భంలో సాధారణ ఉష్ణోగ్రతల కంటే అదనపు ఉష్ణోగ్రతలు జంగమేశ్వరంలో 3 డిగ్రీలు, తిరుపతిలో 2 డిగ్రీలుగా నమోదయ్యాయి. పగటిపూట ఉష్ణోగ్రతలు సైతం రాష్ట్రవ్యాప్తంగా 28 డిగ్రీల నుండి 32 డిగ్రీల మధ్య నమోదయ్యాయి. ఆరోగ్యవరం, కళింగపట్నంలో అతి తక్కువగా 28 డిగ్రీలు కాగా, నందిగామ ఒంగోలు, తునిలో అధికంగా 32 డిగ్రీలు నమోదయ్యాయి. సాధారణ ఉష్ణోగ్రతల కంటే 2 డిగ్రీలు తక్కువగా కడప, అనంతపురం, కావలిలో నమోదయ్యాయి. తుని, విశాఖ నగరంలో మాత్రం పగటిపూట సాధారణం కంటే 2 డిగ్రీలు అదనంగా నమోదయ్యాయి. గాలిలో తేమ శాతం కడపలో అత్యధికంగా 90 శాతం నమోదుకాగా, విశాఖలో అతి తక్కువగా 47 శాతం మాత్రమే నమోదైంది. జనవరి 1 నుండి ఇప్పటివరకూ రాష్ట్రవ్యాప్తంగా ఒక్క విజయనగరంలో మాత్రం 0.1 వర్షపాతం నమోదై రాష్ట్రవ్యాప్తంగా నూరుశాతం వర్షం కొరత కొనసాగుతోంది. రానున్న వారం రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం చల్లగా కొనసాగే అవకాశాలున్నాయి. ఒంగోలు, అనంతపురంలో మాత్రం పగటిపూట ఉష్ణోగ్రతల్లో కొంత పెరుగుదల నమోదై 33 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలుండే అవకాశం ఉంది. మిగిలిన ప్రాంతాల్లో సాధారణంగా కొనసాగుతాయి. రాత్రిపూట ఉష్ణోగ్రతలు సైతం 17 నుండి 22 డిగ్రీల మధ్య కొనసాగే అవకాశం ఉంది. ఉత్తరాది రాష్ట్రాల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంల్లో రానున్న 48 గంటల్లో తుర్పుదిశ నుండి వస్తున్న చల్లటి గాలులతో రాష్ట్రంలో ఈదురు గాలులు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.





# 89 మందికి పద్మ అవార్డులు

- ఏడుగురికి పద్మవిభూషణ్, మరో ఏడుగురికి
- పద్మభూషణ్,75 మందికి పద్మశ్రీ అవార్డులు

**న్యూఢిల్లీ :** దేశ అత్యున్నత పౌర పురస్కారాలు -పద్మ అవార్డులను కేంద్రం ప్రభుత్వం ప్రకటించింది. 2016 సంవత్సరంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది. అవార్డులు పొందినవారిలో ఏసుదాసు, జగ్గీవాసుదేవ్, శరద్‌పవార్, మురళీమనోహర్ జోషి, రామచంద్రరావు, స్వర్గీయ సుందర్‌పాల్ పట్వా, స్వర్గీయ పీఏ సంగ్మా ఉన్నారు. సామాజిక, శాస్త్ర, ఇంజనీరింగ్, వాణిజ్యం, పరిశ్రమలు, వైద్యం, సాహిత్యం, విద్య, క్రీడలు తదితర రంగాలలో బహుముఖ సేవలు అందించిన వారికి ఈ అవార్డులను అందజేస్తారు. విశిష్టమైన అసాధారణ సేవలందించిన ప్రముఖులకు పద్మభూషణ్, ఏదైనా ఒక రంగంలో సేవలందించిన వారికి పద్మశ్రీ అవార్డులను రిపబ్లిక్ డే సందర్భంగా ప్రభుత్వం ప్రకటించింది. ప్రతి ఏడాది ఈ అవార్డులను ప్రభుత్వం అందజేస్తుంది. మార్చి లేదా ఏఫ్రియల్ రాష్ట్రపతి భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డులను రాష్ట్రపతి అందజేస్తారు. 89 మందికి అవార్డులను రాష్ట్రపతి ఆమోదంతో ప్రకటించారు. ఇందులో ఏడుగురు పద్మ విభూషణ్, మరో ఏడుగురు పద్మ భూషణ్,75 మందికి పద్మశ్రీ అవార్డులకు ఎంపికయ్యారు. వీరిలో 19 మంది మహిళలు, ఐదుగురు విదేశాలలో నివసిస్తున్న భారతీయులు, ప్రవాస భారతీయులు ఉన్నారు. మరణాంతరం అవార్డులు పొందుతున్న వారు మరో ఆరుగురు ఉన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎనిమిది మందికి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది. వివిధ రంగాలలో బహుముఖ సేవలు అందించిన డాక్టర్ యెుక్కా యాదగిరి, త్రిపురనేని హనుమాన్ చౌదరి, వి.కోటేశ్వరమ్మ డా॥ మహమ్మద్ అబ్దుల్ వహీద్, చంద్రకాంత్ పిత్వా, చింతకింది మల్లేశం, దారిపల్లి రామయ్య, మోహన్‌రెడ్డి వెంకటరామ బొందనపులకు ఈ అవార్డు దక్కింది. మార్చి లేదా ఏప్రిల్ నెలలో న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగే ఉత్సవంలో వీరికి రాష్ట్రపతి ఈ అవార్డును అందజేస్తారు.

## హనుమాన్ చౌదరి



ప్రముఖ టెలికాంరంగ నిపుణుడు డా.త్రిపురనేని హనుమాన్ చౌదరికి పద్మశ్రీ అవార్డు లభించింది. డాట్ పునర్ వ్యవస్థీకరణకు ఆయనెంతో కృషి చేశారు. విదేశ్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (వి ఎస్ ఎన్‌ఎల్‌క్ష) వ్యవస్థాపక చైర్మన్‌గా వ్యవహరించారు. సెంటర్ ఫర్ టెలికమ్యూనికేషన్స్, మేనేజ్‌మెంట్ అండ్ స్టడీస్(సిటిఎంఎస్)ను 1989 స్థాపించారు. ముసాయిదా టెలికాం పాలసీని 1989లో రూపకల్పన చేశారు. 1992 నుండి సిటిఎంఎస్ జర్నల్‌ను ఆయన ప్రచురిస్తున్నారు. 1989 -95 మధ్య టెలికాం పాలసీపైనా, ఎఫ్‌డిఐల పైనా దేశవ్యాప్తంగా విస్తృతంగా సెమినార్లు, చర్చా వేదికలను నిర్వహించారు. 1992లో ఇండియన్ టెలికాం లా ముసాయిదాను రూపొందించారు.

## పారిశ్రామిక వేత్త, మోహనరెడ్డి



ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఇన్ఫోటెక్ అధినేత బివిఆర్. మోహనరెడ్డికి పద్మశ్రీ పురస్కారం లభించింది. ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ కేటగిరికి ఇది దక్కింది. 1950 అక్టోబర్ 12 న జన్మించిన మోహన్‌రెడ్డి కాకినాడ ఇంజనీరింగ్ కాలేజీ నుండి మెకానికల్ ఇంజనీరింగ్‌లోనూ, ఐఐటి ఖరగ్‌పూర్, యూనివర్సిటీ ఆఫ్ మెచిగాన్‌ల నుండి మెకానికల్ ఇంజనీరింగ్‌లోనూ, ఐఐటి ఖరగ్‌పూర్, యూనివర్సిటీ ఆఫ్ మెచిగాన్‌ల నుండి పిజి డిగ్రీలను పొందారు. హైదరాబాద్ జెఎన్‌టియు నుండి గౌరవ పిహెచ్‌డిని, ఆంధ్రా యూనివర్సిటీ నుండి గౌరవ డిఎస్సీని పొందిన మోహనరెడ్డికి విజయవాడ కెఎల్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. 1974 లో డిసిఎం గ్రూప్‌లో చేరారు. ప్రస్తుతం క్లయింట్ (గతంలో ఇన్ఫోటెక్ ఎంటర్ ప్రైజెస్) వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు.

## రియోలో పరువు నిలిపిన సాక్షి



2016 విశ్వ క్రీడల్లో భారత క్రీడాకారులకు ఒక్క పతకం కూడా దక్కదన్న నిరాశలో అభిమానులు ఉన్న తరుణంలో మహిళా రెజ్లర్ సాక్షి మాలిక్ అద్భుత ప్రదర్శనతో దేశానికి కాంస్య పతకాన్ని అందించింది. అయితే సాక్షి రెజ్లింగ్ కెరీర్ ఎన్నో ఎత్తుపల్లాలను చవిచూసింది.ఆడపిల్ల కావడంతో అమ్మాయిలకు రెజ్లింగ్ ఎందుకని హేళన చేశారు. అయితే ఎన్ని అవమానాలు ఎదురైనా పట్టువదలకుండా శ్రమించిన మాలిక్ విశ్వవేదికపై పతకం సాధించి విమర్శించిన వారితోనే శెహబాష్ అనిపించుకుంది.

## మల్లేశం



చింత కింది మల్లేశంకు పద్మశ్రీ అవార్డు దక్కడం ద్వారా చేనేత రంగానికి గుర్తింపు లభించినట్లయింది. యదాద్రి జిల్లా ఆలేరు మండలం శారాజీపేట అనే మారుమూల గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు మల్లేశ్వం. చేనేత యంత్రాన్ని (లక్ష్మీ ఆసుయంత్రం) స్వయంగా కనిపెట్టాడు. యంత్రాలతో హడావుడి లేకుండా రెండు తక్కువ కెపాసిటీ గల మోటార్లు, వుడ్‌ఫ్రేమ్‌తో ఎలాంటి శారీరక శ్రమ లేకుండానే ఒక చీరను ఆసుపోయవచ్చు. ఒక చీరను ఆసు పోయడానికి సాధారణంగా ఐదారుగంటలు పడుతుంది. లక్ష్మీ యంత్రం ద్వారా అయితే గంటన్నర సమయమే చాలు. ఒక చీరను ఆసుపోయాంటే దారాన్ని పిన్నుల చుట్టూ 9 వేల సార్లు అటూ ఇటూ తిప్పాల్సి ఉంటుంది. ఇలా రోజుకు 12 వేల సార్లు దారాన్ని కండెం చుట్టూ తిప్పితేగాని రెండు చీరలు తయారు. కావు. తన తల్లి భుజం నొప్పితో రోజంతా బాధపడుతుంటే కష్టం గట్టెక్కేదెలా, ఏదో ఒకటి చేయాలి. అన్న ఆలోచనతో ముందుకు సాగిన మల్లేశం లక్ష్మీ ఆసు యంత్రాన్ని 2000 లో కనిపెట్టారు. 2011 లో ఈ యంత్రానికి పేటెంట్ హక్కులు వచ్చాయి. ఫోర్బ్స్ జాబితాలో మల్లేశం పేరు వచ్చింది.

## వైకల్యాన్ని జయించిన తంగవేలు



2016 లో దివ్యాంగులకు నిర్వహించిన పారా ఒలింపిక్స్‌లో హైజంప్ విభాగంలో తమిళనాడు సేలం జిల్లాకు చెందిన తంగవేలు మరి యప్పన్ స్వర్ణంతో మెరిశాడు. బాల్యంలో బడికి వెళుతుండగా మద్యం మత్తులో ఒక డ్రైవర్ బస్సును నడిపి మరియప్పన్ వైకల్యానికి కారణమయ్యాడు. శాశ్వతంగా కుడి కాలును కోల్పోయిన మరియప్పన్ ఆత్మ విశ్వాసాన్ని మాత్రం వదులుకోలేదు. మరోవైపు అతని తండ్రి కుటుంబాన్ని వదిలి వెళ్లిపోవడంతో తల్లిపైనే భారం పడింది. ఆమె కూలి పనులు చేస్తూ కుమారుడిని చదివించింది. ఆ సమయంలో క్రీడల్లో ప్రతిభను చూపించడంతో ఆమె అతడిని మరింత ప్రోత్సహించింది. 21 ఏళ్ల వయసులో అతని కాలికి ఫూట్ (కృత్రిమ పాదం) కోసం ప్రభుత్వం ఇచ్చిన సొమ్మును తాను చదువుకున్న పాఠశాలలో క్రీడా సౌకర్యాల కోసం ఇచ్చి తన గొప్ప మనసును చాటుకున్నాడు. ఈ నేపథ్యంలో 2016 రియో ఒలింపిక్స్‌లో పటి 42 హై జంప్ విభాగంలో బంగారు పతకాన్ని సాధించి వైకల్యాన్ని వెక్కిరించాడు. అంతటి గొప్ప ఆటగాడికి ప్రభుత్వం పద్మశ్రీని ప్రకటించి ఆ అవార్డుకు న్యాయం చేసింది. తంగవేలు జీవితంపై తమిళ చిత్ర దర్శకురాలు ఐశ్వర్యా ధనుష్ ' మరియప్పన్' పేరుతో చిత్రాన్ని నిర్మిస్తుండడం విశేషం.

## కోటేశ్వరమ్మ



విజయవాడలో మహిళా విద్యకు పెద్దపీట వేసి, లక్షలాది మంది మహిళలను విద్యావంతులను చేసిన విద్యారత్న, మాంటిస్సోరి విద్యా సంస్థల వ్యవస్థాపకులు, డైరెక్టర్& కరస్పాండెంట్ డా॥ వి. కోటేశ్వరమ్మకు కేంద్రం పద్మశ్రీ అవార్డును ప్రకటించింది. డా॥ కోటేశ్వరమ్మ కృష్ణాజిల్లా గోసాల గ్రామంలో 1925 మార్చి 5 వ తేది కోనేరు వెంకయ్య, మీనాక్షి దంపతులకు జన్మించారు. చదువన్నా బాగా చదివేవారన్నా ఆమెకు ఎంతో ఇష్టం. ఓ విద్యాసంస్థలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ, సంతృప్తి చెందక, ఓ విద్యాసంస్థను స్థాపించి, మహిళా విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలనే లక్ష్యంతో ముందడుగు వేశారు. విద్యాసంస్థను స్థాపించడంలో కూడా కొత్త ఆలోచనతో మాంటిస్సోరీ విద్యావిధానాన్ని ముందుకు తీసుకువచ్చారు. 1972 లో మాంటిస్సోరి మహిళా జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలను,1986 లో పోస్టు గ్రాడ్యుయేషన్ కాలేజిని ప్రారంభించారు. అంతటితో ఆగకుండా ఎల్‌కేజీ నుండి పీజీ వరకు అన్ని కోర్సులకు ఒకే ప్రాంగణంలో ప్రారంభించారు. విజయవాడ విద్యలవాడగా గుర్తింపు రావడానికి మాంటిస్సోరి కోటేశ్వరమ్మ కూడా ఓ కారణంగా చెప్పవచ్చు. ప్రస్తుతం 93 వ పడిలో ఉన్న ఆమె 60 ఏళ్ల పాటు విద్యావ్యాప్తికి ఎనలేని కృషి చేశారు.

## క్రికెట్‌లో ' విరాట్ ' పర్వం



ప్రస్తుత భారత క్రికెట్‌కు మూడు ఫార్మాట్లకు సారథి విరాట్ కోహ్లి. అతి కొద్ది సంవత్సరాల్లోనే అసాధారణ ఆటతీరుతో కెప్టెన్ స్థాయికి చేరిన కోహ్లి ఇంతింత అన్నట్టు... ఏడాది కేడాదికి ఎదుగుతున్నాడు. క్రికెట్‌లో అనితర సాధ్యమైన రికార్డులు సృష్టించిన సచిన్ టెండూల్కర్‌ను కూడా మించిపోతాడేమో అన్నట్లు అతడి ఆటతీరు క్రికెట్ మేధావులు, విశ్లేషకులకు సైతం దీంతో అతనిని పద్మశ్రీ అవార్డు మైమరపింప జేస్తోంది.

## 'వనజీవి'కి వందనం



చిన్నతనంలో మాస్టారు 'మొక్కల పెంపకం... లాభాలు గురించి చెప్పారు. అదే ఆయనలో కోటికి పైగా మొక్కలు నాటిన సంకల్పానికి బీజం వేసింది. ఆయన అడుగు పెట్టిన చోటల్లా హరితవనమే అయింది. ఉదయం లేచింది. మొదలు సాయంత్రం వరకు పలు ప్రాంతాలు తిరుగుతూ మొక్కలు నాటించడమే ఆయన ధ్యేయం. 'వృక్షో రక్షతి:' అనే బోర్డులుతలకు పెట్టుకొని, చేతి పట్టుకొని తాను మొక్కలు నాటుతూ ప్రచారం చేస్తారు. ఇలా ఆయన 43 ఏళ్లుగా నాటిని మొక్కలు ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలో కోటికి పైగా ఉంటాయి. ఇప్పటికే ఎన్నో అవార్డులు వరించాయి. తాజాగా పద్మ శ్రీ (సామాజిక సేవ విభాగం) కూడా ఆయన్ను వెతుక్కుంటూ వచ్చింది. ఆయనే ఖమ్మం జిల్లా రెడ్డిపల్లికి చెందిన దరిపెల్లి రామయ్య

## '108' సృష్టికర్తకు పద్మశ్రీ



ఆగస్టు 1999లో వడోదరాకు చెందిన వైద్యుడు సుబ్రతో దాస్ కారు అర్థరాత్రి సమయంలో హైవేపై చెట్టును ఢీకొని ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ముగ్గురికి గాయ్యాలయ్యాయి. అయితే దాదాపు ఐదు గంటల తర్వాత వారికి సాయం అందింది. ఆ రోజు దాస్, ఆయన సహచరుడు అనుభవించిన నిస్సహాయత నుంచి హెల్ప్‌లైన్ ఆలోచన పుట్టింది. తాము అనుభవించిన వేదనను ఇంకెవరూ అనుభవించరాదని దాస్ నిర్ణయించుకున్నారు. ఇందు కోసం ఏం చేయాలని ఆలోచించారు.

2002 జూలైలో హైవేపై ప్రమాదానికి గురైన బాధితుల కోసం ఆంబులెన్స్ సర్వీసు మాత్రమే కాకుండా ఆంబులెన్స్, ఫైర్‌బ్రిగేడ్, క్రేన్లతో కూడిన నెట్‌వర్క్‌ను అందుబాటులోకి తేవాలని అనుకున్నారు. అందుకోసం ఎన్టీఓ లైఫ్‌లైన్ ఫౌండేషన్‌ను ప్రారంభించారు. ఆ ఫౌండేషన్ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. 2002, ఆగస్టులో హెల్ప్‌లైన్ నెం. 9825026000ను ప్రారంభించారు. గుజరాత్ అహ్మదాబాద్ -సూరత్ హైవే కోసం ప్రారంభమైన ఈ సర్వీలు క్రమంగా దేశవ్యాప్తింగా వాప్తించెందాయి.

## అంధుల క్రికెట్ సారథి ...



అంధుల క్రికెట్‌లో భారత జట్టుకు రెండు ప్రపంచకప్‌లను అందించిన ఘనుడు శేఖర్ నాయక్. 2012లో జరిగిన ప్రపంచ టీ 20 కప్, 2014 వన్డే ప్రపంచ కప్‌లు శేఖర్ సారథ్యంలోనే రావడం విశేషం. క్రికెట్ క్రీడే ప్రపంచమైన నాయక్ కథ హృదయ విదారకమైనది. కర్ణాటకలోని షిమోగా జిల్లాలో అతడు జన్మించాడు. పన్నెండేళ్ల వయసులోనే అతడు తల్లిదండ్రులను కోల్పోయాడు. ఆర్థిక సమస్యలు, కష్టాలను అనుభవించాడు. అయినా ఎన్నడూ జంటిల్‌మన్ గేమ్ అయిన క్రికెట్‌పై తన ప్రేమను వదులుకోలేదు. ఫీల్డ్‌లో అద్భుత చాంపియన్ అయిన నాయక్ 13 ఏళ్ల తన కెరీర్‌లో 32 శతకాలు సాధించడం సాధారణ విషయం కాదు. భారత జట్టు తరపున అన్ని ఫార్మట్లలో 63 మ్యాచ్‌లు ఆడాడు. అంధుల క్రికెట్‌లో కూడా ధోని, కోహ్లిలకు కొదువ లేదని నాయక్ నిరూపించాడు. పద్మ అవార్డుకు నాయక్ ఎంపిక చేయడం క్రికెట్‌కే గర్వకారణం.

## జిమ్నాస్టిక్‌లో భారత ఆశా'దీప'ం



2016 రియో ఒలింపిక్స్‌లో త్రిపురకు చెందిన జిమ్నాస్ట్ దీపా కర్మాకర్ పాడునోవా విభాగంలో తృటిలో పతకాన్ని కోల్పోయింది. అయినా తన సాహసో పేత ప్రదర్శనతో యావ ద్భారతావనిని తన్మయత్వానికి గురిచేసింది. ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ విభాగంలో భారత్ తరపున ఒలింపిక్స్‌లో 52 ఏళ్ల తరువాత పాల్గొన్న మహిళగా ఆమె చరిత్ర సృషించడమే కాక పొడునోవాడు ఎంపిక చేసుకుని తన ప్రదర్శనతో వీక్షకులను మెప్పించింది. ఈవెంట్‌లో ఆమె నాలుగో స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయంగా ఆమె సాధించిన విజయాలను గుర్తింపుగా ఖేల్ రత్న అవార్డును ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం తాజాగా గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని పద్మశ్రీ అవార్డుకు ఎంపిక చేసింది.

## పీఆర్ శ్రీజేష్ జోరు



పీఆర్ శ్రీజేష్ సారథ్యంలో భారత హాకీ జట్టు ఇటీవల అధ్భుత విజయాలను అందుకుంటోంది. ప్రపంచంలోనే అత్యుత్తమ గోల్ కీపర్లలో ఒకరైన శ్రీజేశ్ 2004 లో ఆస్ట్రేలియాపై పెర్త్‌లో జూనియర్ జట్టులో అరంగేట్రం చేశాడు. 2006 ఆసియా క్రీడల్లో సీనియర్ జట్టుకు ఎంపికై రెగ్యులర్ గోల్‌కీపర్‌గా మారాడు. భారత్ 2011 ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో స్వర్ణ,2014 కామన్వెల్త్ క్రీడల్లో రజతం కైవసం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించాడు.దీంతో అతనికి పద్మశ్రీ అవార్డు వరించింది.

# విజయవాడలో పోలీసుల జులుం

### సీపీఐ, విద్యార్థి, యువజనులపై లాఠీచార్జి

**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** ప్రత్యేక హోదా కోరుతూ విజయవాడలో వివిధ రాజకీయ పార్టీల నిరసనలు వెల్లువెత్తాయి. సీపీఐ ఏఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్ కార్యకర్తలు ప్రధాన కూడళ్లల్లో వేర్వేరుగా ప్రదర్శనలు చేస్తూ రోడ్లపైకి వచ్చారు. పోలీసులు అత్యంత దారుణం ఆపార్టీ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలను బలవంతంగా వాహనాల్లోకి విసిరేసి అరెస్టు చేస్తూ విజయవాడతోపాటు జిల్లాల్లోని ఇతర పోలీస్ స్టేషన్లకు తరలించారు. సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు కేవీ భాస్కరరావుకు కాలుపైన, ఏఐఎస్‌ఎఫ్ నగర కార్యదర్శి పి. చరణ్ సాయికి మోచేతిపైన తీవ్ర గాయాలయ్యాయి. ఏఐఎస్‌ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం సమీపం లోని సీతమ్మవారి పాదాల వద్ద నిరసనకు దిగడంతో ఎఫ్ రాష్ట్ర నాయకులు పోలీసులు అరెస్ట్ చేశారు. లెనిన్ సెంటర్‌లో సీపీఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్‌తో పాటు కార్యకర్తలను పోలీసులు ఈడ్చుకుంటూ ప్రభాకర్, రాజేంద్ర, చరణ్ సాయితోపాటు 14 మందిని నగరానికి 25 కిలోమీటర్ల దూరంలోని ఉంగుటూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మరోవైపు లెనిన్ సెంటర్‌లో ఆందోళనకు దిగిన సీపీఎం రాష్ట్ర శ్రీనాయకులు సీహెచ్ బాబూరావు ప్రజా సంఘాల నాయకులు డీవి రమణ, రమాదేశి, ధనలక్ష్మిలను, అలంకార్ సెంటర్‌లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతిని వెంకట మహేష్‌లను అరెస్టు చేసి స్టేషన్లకు తరలించారు. కాగడాల ప్రదర్శన చేస్తున్న వైసీపీ విద్యార్థి విభాగం నాయకులు అంజిరెడ్డిని, మాజీ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్‌ను అరెస్టయ్యారు. సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లాది విష్ణు, కొలనుకొండ శివాజీ ఆకుల శ్రీనివాస్‌లను పోలీసులు అరెస్టు చేశారు.

# దళిత వ్యాపారవేత్తలకు ఏపీ ప్రభుత్వం ప్రోత్సాహం

### విజయవాడలో డిక్కీ ఏపీ చాప్టరు కార్యాలయం ప్రారంభం

**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** దళితుల సంక్షేమం, దళిత వ్యాపారవేత్తల ప్రోత్సాహానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసినన్ని జీవోలు దేశంలో మరే రాష్ట్రంలోనూ లేవని దళిత్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (డిక్కీ) జాతియ అధ్యక్షులు మిలింద్ కాంబ్లే అన్నారు. డిక్కీ ఏపీ చాప్టరు కార్యాలయాన్ని ఆయన విజయవాడ- ఆటోనగర్‌లో ప్రారంభించారు. రిపబ్లిక్‌డే సందర్భంగా డిక్కీ ప్రతినిధులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం రామవరప్పాడులోని ఓ హోటల్ జరిగిన విలేకరుల సమావేశంలో కాంబ్లే మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్ర విధానాలు పెట్టుబడులకు ఎంతో అనుకూలంగా ఉన్నాయని, దళితులను సొంత పరిశ్రమల వైపు వ్యాపారాల వైపు ఆకర్షించేలా ఉన్నాయని వివరించారు. దళితుల్లో ఆర్థికాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఐదు జీవోలు విడుదల చేయడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించి ప్రశంసించారు. దళితులకు ఉచిత నైపుణ్య శిక్షణకుగాను జీవో జారీచేయడాన్ని ఆయన గుర్తుచేశారు. అనంతరం డిక్కీ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ నూతన కార్యవర్గం, జిల్లా కమిటీలు, రాష్ట్రస్థాయి విభాగాల బాధ్యుల పేర్లను జాతీయ అధ్యక్షుని సమక్షంలో దక్షిణ భారత అధక్ష్యులు సర్రా రవికుమార్ ప్రకటించారు. ఆంధ్ర రాష్ట్ర డిక్కీ అధ్యక్షులుగా మన్నెం మధుసూదనరావు (ఎంఎంఆర్) మరోసారి తిరిగి ఎన్నికయ్యారు. మహిళా విభాగం కో- ఆర్డినేటర్‌గా శోభారాణి కూడా తిరిగి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల డిక్కీ కో-ఆర్డినేటర్లు,డిక్కీ సభ్యులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్‌డేలో 'తేజస్సు'

**న్యూఢిల్లీ :** పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన యుద్ధ విమానం 'తేజస్'తొలి సారి తన శక్తి సామర్థ్యాలను ప్రదర్శించింది. దేశ రాజధాని ఢిల్లీలోని రాజ్‌పథ్‌లో జరిగిన 68వ రిపబ్లిక్‌డే సందర్భంగా ఆకాశంలో అద్భుత విన్యాసాలతో అందరినీ ఆకట్టుకుంది. కెప్టెన్ మాధవ్ రంగాచారి నేతృత్వంలో మూడు తేజస్ యుద్ధ విమానాలు 300 మీటర్ల ఎత్తులో 780 కిలో మీటర్ల వేగంతో 'వీక్' ఆకారంలో చేసిన విన్యాసాలు వీక్షకులను సంతోషింపజేసింది. గణతంత్ర వేడుకల్లో భాగంగా రాజ్‌పథ్‌లో స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన యుద్ధవిమానం ఆకాశంలో చక్కర్లు కొట్టడం రెండు దశాబ్దాలలో ఇదే తొలిసారి. 1980, 90 దశకాల్లో 'మారుట్' యుద్ధ విమానాలు చివరగా వీక్షకులను అలరించాయి. తక్కువ బరువు ఉండి, బహుళ ప్రయోజనాలు ఇచ్చే తేజస్ యుద్ధం విమానం గతేడాది జూలైలో వైమానిక దళ బృందం (ఏఐఎఫ్) లో చేరింది. దీంతోపాటు 'నేత్రా' కూడా రాజ్‌పథ్‌లో విన్యాసాలు చేసింది.

# ఇకపై 'డిజిటల్' పంటలు

- ఇక్రిశాట్, మైక్రోసాఫ్ట్ సహకారం
- 'సోయింగ్ యాప్'తో అద్భుతాలు
- కర్నూలులో ఫలించిన పైలట్ ప్రాజెక్టు
- 30 శాతం అధిగ దిగుబడి సాధన
- 1,30 లక్షల ఎకరాల్లో అమలుకు సన్నాహాలు




**రాజధాని ప్రతినిధి- విజయవాడ :** వ్యవసాయంలో విప్లవాత్మకమై మార్పులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. ఇప్పటికే రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించి వాటి స్థానంలో సేంద్రియ, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోంది. భూసారాన్ని బట్టి అధిక దిగుబడులను సాధించేందుకు రైతులకు శిక్షణ ఇవ్వడంతోపాటు సకాలంలో ఏయే చర్యలు చేపట్టాలనే విషయాలపై అవగాహన కల్పిస్తోంది. మట్టి నమూనాలను పరిశీలన జరిపి నిర్దేశించిన సమయంలో విత్తనాలను నాటుకోవడం, అనువైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తోంది. సాంకేతికను అందిపుచ్చుకోవడం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ మంది రైతులకు మెరుగైన సలహాలను ఇచ్చేందుకు యాప్‌ను అందుబాటులో తీసుకొచ్చింది. ఇందుకు ఇక్రిశాట్, మైక్రోసాఫ్ట్ సంస్థల సహాయ, సహకారాలను అందించాయి. ఈ సంస్థలతో కలసి ప్రభుత్వం రూపొందించిన 'సోయింగ్ యాప్' ద్వారా కర్నూలుజిల్లాలో ఓ రైతు పండించిన పంట అదనంగా 30 శాతం దిగుబడిని సాధించింది. దేవరకొండ మండలం భైరవానికుంట గ్రామానికి చెందిన జి చిన్న వెంకటేశ్వర్లు మూడెకరాల భూమిలో ఇక్రిశాట్ అధికారుల సూచనల మేరకు పొలం దున్ని గత ఏడాది జూన్ 25న విత్తనాలు నాటాడు. సంక్షిప్త సందేశాలను మొబైల్ ఫోన్ ద్వారా ఎప్పటికప్పుడు వారందించే సలహాలు, సూచనలను తూ.చ. తప్పకుండా పాటిస్తూ పంట సస్యరక్షణ చర్యలు చేపట్టాడు. అక్టోబరు 28 నాటికి చేతికి వచ్చిన పంటను పరిశీలిస్తే 30 శాతం అదనంగా పండినట్లు గుర్తించారు. పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన ఈ ప్రయోగం మంచి ఫలితాలను ఇవ్వడంతో ఈ యాప్‌తో రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ వ్యవసాయాన్ని విస్తృతం చేయాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది. డిజిటల్ వ్యవసాయన్ని ద్వారా 2022 నాటికి ఈ రంగంలో దేశంలో అధికోత్పత్త సాధిస్తున్న మూడు రాష్ట్రాల్లో ఏపీని ఒకటిగా నిలిపేందుకు చర్యలు చేపట్టేందుకు అధికారులు కార్యాచరణ రూపొందించారు. ఇందులో భాగంగా జిల్లాకు 10 వేల హెక్టార్ల చొప్పున 13 జిల్లాలోనూ చిన్న రైతులకు చెందిన 1.30 లక్షల హెక్టార్లలో మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటను సోయింగ్ యాప్ సహాయంతో సాగు చేయాలని భావిస్తున్నారు. క్లౌడ్ టెక్నాలజీ ద్వారా రూపొందించిన ఈ యాప్ ప్రతి రైతుకు ఎంతో సులువుగా అర్థమవుతుందన్నారు. ఈ సాంకేతిక వల్ల దిగుబడి అధికమై ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలు డిజిటల్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాయంటున్నారు. ప్రముఖ ఎరువుల తయారీ కంపెనీ ఇఫ్కో రూపొందించిన 'కిసాన్ యాప్' ఉత్తరాది రాష్ట్రాల్లో రైతుల సందేహాలను తీర్చడంలో ప్రముఖమైన పాత్రను పోషిస్తోందని చెబుతున్నారు.

### ప్రతి గ్రామానికీ డ్యాష్‌బోర్డు

ప్రతి గ్రామానికి డ్యాష్‌బోర్డును తయారు చేయించి ఆయా గ్రామాల్లో భూసారం ఏవిధంగా ఉంది. ఏవిధమైన ఎరువులను ఉపయోగించాలి.. రాబోయే వారం రోజుల్లో వాతావరణం ఎలా ఉండబోతుంది. వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకున్నప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి...తదితర వివరాలను తెలియచేస్తారు. రైతులు ప్రతి యేటా జూన్ మొదటి వారం నుండి సేంద్రియ పద్ధతుల్లో భూమిని సాగుకు సిద్ధం చేసుకోవడం మొదలు నాటే విత్తనానికి అనుగుణంగా భూమిని దున్నడం, విత్తనాల శుద్ధి, ఎంత లోతున విత్తనాలు నాటాలి, కలుపు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సేంద్రియ పద్ధతుల్లో సాగు విధనాలు, పంటల కోత,వాటిని సరైన పద్ధతిలో నిల్వ చేసుకోవడం వరకూ ప్రతి ప్రతి రైతుకు మొబైల్ ఫోన్‌లో తెలుగులోనే సంక్షిప్త సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందచేస్తారు. స్మార్ట్‌ఫోన్ లేకపోయినా సాధారణ బేసిక్ ఫోన్‌లో కూడా రైతు తెలుగులోనే సమాచారం తెలియచేస్తారు. కాగా కర్నూలు జిల్లా రైతుల ఈ యాప్ ద్వారా అధిక దిగుబడిని సాధించడం పట్ల ఇక్రిశాట్, మైక్రోసాఫ్ట్ అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో ఆయా అవసరాలకు తగిన విధంగా పంటలను సాగుచేయడం వలన పంట ఒక్కసారిగా ఎక్కువై పోయి గిట్టుబాటు ధరలు లభించకపోవడం వంటి సమస్యలు ఉత్పన్నం కాబోవని స్పష్టం చేస్తున్నారు.

### జూన్ నాటికి 30.80 లక్షల మంది 'నేల ఆరోగ్య కార్డులు'

వ్యవసాయశాఖ 2016-17 సంవత్సరానికి గాను 30.80 లక్షల మంది రైతులకు వారి భూములకు సంబంధించిన ఆరోగ్య కార్డులు (భూసార పరీక్ష విశ్లేషణ పత్రాలు) అందచేయాలని లక్ష్యంగా నిర్ణయించింది. ఈ రైతులకు చెందిన భూమిలో 6.41 లక్షల మట్టి నమూనాలను సేకరించి విశ్లేంచనున్నారు. గత 2015-16 సంవత్సరంలో 4 లక్షల మట్టి నమూనాలను సేకరించి పరీక్షలు జరిపి ఫలితాలతో కూడిన నేల ఆరోగ్య కార్డులను 16.25 లక్షల మంది రైతులకు అందచేసినట్లు వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. ఈ ఏడాది జూన్ నెలాఖరు నాటికి లక్ష్యాన్ని పూర్తి చేస్తామని వారు పేర్కొన్నారు. సూక్ష్మ పోషకాలైన జింక్ సల్ఫేట్, బోరాన్, జిప్సంలను గత ఏడాది రైతులకు 40,328 మెట్రిక్ టన్నులను 50 శాతం రాయితీపై పంపిణీ చేశామన్నారు. తద్వారా 7.51 లక్షల హెక్టార్లలో ధాతులోపాన్ని నివారించగలిగానుమన్నారు. ఈ ఏడాది కూడా మే నెల మొదటి వారానికి అన్ని మండల కేంద్రాల్లో సూక్ష్మపోషకాలను సరఫరా చేసి అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేసినట్లు అధికారులు వివరించారు.

# దేశ ఆర్థిక వ్యవస్థకు "హార్ట్"

## భారతీయ రిజర్వు బ్యాంకు

దేశప్రధాని నరేంద్రమోడీ ప్రకటించిన పెద్దనోట్ల రద్దుతర్వాత అందరి దృష్టి భారతీయ రిజర్వు బ్యాంకు(ఆర్‌బీఐ) పై పడింది. బ్యాంకులు, ఏటిఎంలు ముందు చాంతాడును మించిన లైన్లలో ఉన్న ప్రజలకు అరకొరగా ఇచ్చిన నోట్లతో ఈ పరిస్థితి తలెత్తింది. కారణం బ్యాంకులకు కొత్తనోట్లు పంపిణీ చేయవలసిన బాధ్యత ఆర్బీఐదే. కొత్తనోట్లు ముద్రించకుండా పాతనోట్లు ఎందుకు తొలగించారని సామాన్య ప్రజల నుంచి, రాజకీయనాయకులు, అత్యున్నతస్థాయి ఆర్థికవేత్తలు అందరూ భారతీయన రిజర్వుబ్యాంకు పనితీరును తప్పుపట్టారు. అసలు రిజర్వు బ్యాంకు విధివిధానాలు, బాధ్యతల గురించి తెలుసుకుందాం...

### నగదు ముద్రణకు రిజర్వు బ్యాంకు

భారతదేశంలో రిజర్వు బ్యాంకు నగదును నియంత్రిస్తుంది. ఆర్థిక పాలసీలు అప్పులను ఆర్థిక లోటును ఆర్‌బీఐ కంట్రోలు చేస్తుంది. 1935 లో భారతీయ రిజర్వు బ్యాంకు ఏర్పాటు చేశారు. 1934 చట్టంలోని సెక్షన్ 22 ప్రకారం బ్యాంకుల రూపకల్పన, నిర్మాణం, మేనేజ్‌మెంట్‌లను రిజర్వు బ్యాంకు పర్యవేక్షణలో ఉన్నాయి. 1957లో రిజర్వు బ్యాంకు మొదటిసారిగా నాణేలను ముద్రించింది. 1995 ఆర్‌బీఐ ముద్రణాలయాలను నెలకొల్పింది. 2005 నుంచి నగదునోట్లకు సెక్యురిటీ ఫీచర్స్‌ను ప్రవేశ పెట్టింది. అంతకు ముందు నగదు ప్రచురణ ఇండియాదే బాధ్యత. ఆర్.బి.ఐ.కు కర్ణాటకలోని మైసూర్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్రలోని నాసిక్, మధ్యప్రదేశ్‌లోని దేవాస్‌ల్లో నగదు ప్రచురణ సంస్థలు ఉన్నాయి.

### ఆర్‌బీఐ పరిమితులు (లిమిటేషన్స్)

రిజర్వుబ్యాంక్ చేసే పనుల మీద ప్రభుత్వానిదే పైచేయి. నగదు ప్రచురితం చేసే అధికారం ఆర్‌బీఐ ఉన్నప్పటికి ప్రభుత్వం ఆదేశాలు ప్రకారమే నడుచుకోవాలి. వివిధ రకాల నోట్లను ప్రచురించడానికి ప్రభుత్వం ఆదేశం ఇవ్వగలదు. ఒక వేళ 10 వేల పైబడిన నోట్లను ప్రచురించాలంటే ఆర్‌బీఐ ప్రభుత్వ అనుమతిని తీసుకోవాల్సిందే దీని కోసం ప్రభుత్వం ఆర్‌బీఐ యాక్టును సవరించి ఆదేశాలు జారీ చేస్తుంది. ప్రభుత్వ అధికారులు ఆర్‌బీఐ సీనియర్ అధికారులు సలహాలను పరిగణలోనికి తీసుకుని ఆర్‌బీఐ చట్టాన్ని సవరణ చేస్తారు.

### నాణేలు

ఆర్‌బీఐ నగదును ప్రచురించిన్పటికీ నాణేలను మాత్రం ప్రభుత్వమే తయారు చేస్తుంది.(మింట్) ఇండియాలోని ఆలిఫోర్ (దక్షిణ, కలకత్తా) సైఫాబాద్(హైదరాబాద్), చెర్లపల్లి (హైదరాబాద్), నోయుదా (ఉత్తరప్రదేశ్)లో నాణేలను తయారు చేస్తారు. ఆర్‌బీఐ ఈ నాణేలను పంపిణీ చేస్తోంది. నగదును ప్రచురించటమే కాకుండా ఆర్థిక సుస్థిరిత సాధించేందుకు కూడా కృషి చేస్తోంది. ఆర్థిక పాలసీ (మోనిటరీ పాలసీ)ను తయారు చేసి బ్యాంకును కంట్రోలు చేయటమేకాక వాటిని నియంత్రిస్తుంది. ఆర్‌బీఐ ఆర్థిక పాలసీ (మోనిటరీ పాలసీ) ని ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి సమీక్షిస్తుంది. తద్వారా అప్పుల నుండి మార్కెట్ ధరలను (ఇన్‌స్టాల్‌మెంట్), వడ్డీ రేట్లను నియంత్రిస్తుంది.

భారతదేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థ (ప్రైవేటు, పబ్లిక్ విదేశీ, కోఆపరేటివ్ ప్రాంతీయ బ్యాంకులలో మిళితమైంది. ఆర్థిక సుస్థిరతకు ఆర్‌బీఐ వీటన్నింటి లావాదేవీలను నియంత్రిస్తుంది.)

### చాలినంత నగదు ముద్రించవచ్చుకదా !

అందరూ ఇదే ప్రశ్న వేస్తూనే ఉంటారు .. ఉదాహరణకు మన ఫ్యామిలీలో పది మంది ఉన్నారని అనుకుందాం. ఈ ఫ్యామిలీలో సంపద 100 కేజీలు బంగారం ఉందనుకుందాం. ఇప్పుడు దీన్ని పంచాలంటే ఒక్కొక్కరికి పది కేజీల చొప్పున పది మంది పంచితే 100 కేజీలు సరిపోతుంది. అలా కాకుండా ప్రతి పది కేజీలుకు ఒక కూపన్‌ను 10 మందికి ఇచ్చినట్లయితే 100 కేజీలు అవుతుంది. దీన్ని బట్టి ఒక కూపన్ ఖరీదు విలువ పది కేజీలు ఇప్పుడు కుటుంబాంలోని వారు పెళ్లిచేసుకుంటే మరో పది మంది భార్య లేక భర్త రూపంలోకి వస్తే ఇప్పుడు కుటుంబం సభ్యులు 20 మంది ఉన్న బంగారం 100 కేజీలు ఇప్పుడే అందరికి సమానంగా పంచితే 20 కూపన్లు ఇవ్వాలి. ఒక్కొ కూపన్ ధర ఇప్పుడు 5 కేజీలు గమనించాల్సింది. ఏమంటే ఉన్నది 100 కేజీలు బంగారమే, కానీ కుటుంబం పెరిగింది. అంతేకూపన్ ఖరీదు 5 కేజీలు మాత్రమే. అంటే ఒక్కోకూపన్ ధర తగ్గి, విలువ తగ్గింది.ఏ కారణముచేతనైనా మరొక 100 కేజీల బంగారం ఫ్యామిలీ వచ్చినట్లయితే ఒక్కొక్క కూపన్ ధర 10 కేజీలు అంటే 20 : 10, 200 కేజీలు అలాగే ఒక దేశము కూడా అలాగే తన సంపదను నగదు రూపంలో (కూపన్) నియంత్రిస్తుంది.ఎక్కువ నగదును ప్రచురించటం కేవలం దాని విలువను తగ్గించటమే అవుతుంది. దేశసంపద పెరిగితేనే నగదు విలువ కూడా పెరుగుతుంది. దేశసంపదను స్థూల దేశీయ ఉత్పత్తి ( జీడీపీ) రూపంలో కొలుస్తారు. కాబట్టి దేశ సంపద పెరిగితే జీడీపీ పెరిగినట్లే నగదు విలువ కుడా పెరుగుతోంది. కాబట్టి ఎన్ని నోట్లు కావాలంటే దేశంలోని ఆర్థిక నిర్ణయాలను బట్టి అన్ని తయారుచేసుకోవచ్చు. నోట్ల ముద్రణ ఎక్కువగా ఉంటే రూపాయి విలువ తగ్గి ద్రవ్యోల్బణం పెరగుతుంది. దీనివల్ల ఒక వస్తువు కొనాలంటే ఎక్కువ నోట్లను ఇవ్వవలసి వస్తుంది.



### నగదు ముద్రణకు మార్గదర్శకాలు

దేశంలోని బంగారు నిల్వలనుబట్టి నోట్ల ముద్రణ జరుగుతుంటుంది. దేశ ఆర్థిక పరిస్థితిని బట్టికూడా నగదు ముద్రిస్తారు. ద్రవ్యోల్బణం ఎక్కువకాకుండా ఉండేందుకు నోట్ల ముద్రణను తగ్గిస్తుంది. అయితే ప్రభుత్వ బాండ్లు, సెక్యూరిటీలను కొనడానికి, లోటు బడ్జెట్‌ల కోసం ఆర్‌బీఐ ఎక్కువ నగదును ముద్రిస్తుంది. ఆర్థిక వ్యవస్థను సమానత్వానికి, తిరిగి వచ్చిన చెల్లని నోట్లు పరిగణలోకి తీసుకొని నోట్ల ముద్రణ జరుపుతారు.

రూపాయి విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు, బంగారం విలువ బట్టి రూపాయి విలువ మారుతూ ఉంటుంది. అంతేకాకుండా కస్టమర్లు కొనే సామర్థ్యం మీద కూడా ఆధారపడి ఉంటుంది. దేశంలో ఎంత నగదు అవసరం ఉంటుంది. ? ఎన్ని నోట్లు ఆయా డినామినేషన్లతో కావాలి అన్నది పరిగణలోనికి తీసుకుని ఆర్‌బీఐ నోట్ల ముద్రణ జరుపుతుంది. బ్యాంకులకు ఎంత నోట్లు కావాలో సర్కులేషన్‌లో ఆర్‌బీఐ కోరుతుంది. చినిగిన, పాడైపోయిన నోట్లను సర్దుబాటు చేయటానికి రిజర్వుగా పెట్టె నగదు ఏదైనా బ్యాంకు దివాళా ఎత్తితే, కస్టమర్లకు ఇవ్వవలసిన నగదును రిజర్వు నగదు నుంచి ఆర్‌బీఐ ఇస్తుంది.

### బ్యాంకుల దివాళా

బ్యాంకుల్లో నగదులేకపోవడంతో దివాళాపరిస్థితిని చేరుకున్నాయి. వాటి లావాదేవీలు స్థంభించాయి. ఇంకా చెప్పాలంటే బ్యాంకులు రుణాల మంజూరు, రుణాల సేకరణ జరపకపోవడంతో బ్యాంకు కార్యకలాపాలకు తీవ్ర అంతారాయం ఏర్పడింది. దీంతోపాటు కొత్తనగదును బట్వాడా చేయడం అదనపు పనిగామారి రోజువారీ కార్యక్రమాలు అడ్డుగంటాయి. ఏటీఎంల్లో కొత్త నగదును ఉంచడం, నోట్ల మార్పిడికి బారులు తీరే జనాల వెతలను ఆలకించడానికే పరిమితమై పోయాయన్నారు. రోజుకు 24 గంటలు పని చేయాల్సిన ఏటీఎంలు రోజుకు కేవలం ఐదారు గంటలు కూడా పని చేయలేని స్థితిలో పడ్డాయి. నల్లధనానికి వ్యతిరేకంగా చేపట్టిన నోట్ల నగదు అనేక మంది అక్రమ సంపాదనకు పాల్పడేలా చేసింది. ప్రైవేటు బ్యాంకు మేనేజర్లు రెండు శాతం కమిషన్‌కు కక్కుర్తిపడి అనేక వేలకోట్లను మార్చారు. ఈ విషయంలో యాక్సిస్‌బ్యాంకు ప్రథమ స్థానంలో నిలిచింది. దేశ ఆర్థిక ప్రగతి కుంటుపడింది. చిన్న పరిశ్రమలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఉగ్రవాదులకు నగదు అందకుండా, నల్లకుబేరుల పనిపడతామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పూర్తి వ్యతిరేక దిశలో పనిచేసి రిజర్వుబ్యాంకు కంటైనర్లు ప్రముఖుల ఇంటిముందుకెళ్లి నగదు అందించగా, సామాన్య ప్రజలు రెండువేలకోసం క్యూల్లో ఉండాల్సి వచ్చింది.

### నోట్లరద్దు వ్యతిరేకిస్తే దేశద్రోహులే

సామాన్యుడు ఎన్ని బాధలుపడ్డా కేంద్రం పశ్చాతాపాన్ని ప్రకటించలేదు సరికదా... నోట్లరద్దును వ్యతిరేకులను దేశద్రోహులుగా ముద్రవేస్తోంది.

– బోస్

## మితిమీరిన రాజకీయ జోక్యంతో ప్రతిష్ట కోల్పోయిన ఆర్‌బీఐ




ఇటీవలి కాలంలో కేంద్రంలో ఉన్న పాలకుల రాజకీయ జోక్యం పెరగడంతో ఆర్‌బీఐ స్వయంప్రతిపత్తి ప్రమాదంలో పడిందని పలువురు ఆర్థికవేత్తలు, నిపుణులు ఆందోళన చెందుతున్నారు. నోట్లరద్దు సమయంలో 50 రోజుల్లో 59 నోటిఫికేషన్లు జారీ చేసి ఆర్‌బీఐ తన ప్రతిష్ఠను మంటగలుపుకుంది. ఇంతకు ముందురోజుల్లో ఆర్‌బీఐ నిబంధనలకు, నియమావళికి బ్యాంకులు లోబడి ఉండేవి. జాతీయన బ్యాంకులకు ఉదయం ఒకటి సాయంత్రం ఒకటిగా నోటిఫికేషన్లు జారీ చేసి సిబ్బంది వాటిని పక్కనపెట్టే స్థితికి ఆర్‌బీఐ చేరుకోవడం విషాదం. విధానపరమైన తప్పులు చేయడం వల్ల రిజర్వుబ్యాంకుపై విశ్వాసం సడలిపోతుంది. అప్పుడవి కేవలం సమాచారాన్ని ఆర్థిక మార్కెట్లకు అందజేస్తూ మౌనంగా ఉండిపోతాయి. మార్కెట్లలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉండదు. ప్రస్తుతం భారతదేశంలో పెద్ద నోట్ల రద్దు ఆర్థిక వ్యవస్థ పై కలిగించే ప్రభావాన్ని విశ్లేషకులు అంచనా వేయలేకపోతున్నారు. కార్పొరేట్ రంగం ఆదాయంపైన వినియోగదారుల సెంటిమెంట్, అలాగే క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయి. రిజర్వు బ్యాంకు తగిన కార్యాచరణను ప్రకటించాలి. అయితే అది మౌనంగా ఉంటూ తీవ్ర గందరగోళ పరిస్థితిలో ఉంది. ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో మౌనం సెంట్రల్ బ్యాంకుకు శత్రువు లాంటిదే. ఈ నేపథ్యంలో రిజర్వ్ బ్యాంకు, ఆ బ్యాంకు గవర్నర్ ఉర్జిత్ పటేల్ నోట్ల రద్దు వల్ల కలిగిన ప్రజల కష్టాలను తీర్చేందుకు తగిన కార్యాచరణను చేపట్టాలి, లేనట్లయితే అది ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉంది.

## పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి ఉర్జిత్ పటేల్



నోట్లరద్దుతో ప్రజలు పాతనోట్లను మార్చుకోవడం కోసం దేశవ్యాప్తంగా క్యూలైన్లలో నిలబడి దాదాపు 120 మంది మృతిచెందడం, పెళ్లిళ్లు, చావులకు కూడా డబ్బులు లేకుండా ప్రజలు నానా అవస్థలు పడుతుండటంతో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఉర్జిత్‌ను హాజరవ్వాల్సిందిగా కోరింది. నోట్లరద్దుకు కారణాలు ఏమిటి ? ఎవరు నోట్లరద్దును ప్రతిపాదించారు వంటి ప్రశ్నలను కమిటీ వారి ముందుంచింది. అయితే సభ్యులెవరూ కమిటీకి సంతృప్తి నిచ్చే సమాధానాలు చెప్పలేకపోయారు. ఇంకా చెప్పాలంటే కమిటీలోని మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెబితే ఇరుక్కుంటారని, రిజర్వుబ్యాంకు ఔన్నత్యాన్ని దెబ్బతీస్తుందని ఆయన ఉర్జిత్‌కు సలహా నివ్వడంతో కమిటీ సరైన సమాధానాలను రాబట్టలేకపోయింది.

## నోట్లరద్దు ఎవరి నిర్ణయం ?

### ప్రజాపద్దుల కమిటీ

ఈనెల 20న రిజర్వుబ్యాంకు నోట్లరద్దు నిర్ణయం ఎందుకు తీసుకోవాల్సి వచ్చిందో తెలపమంటూ పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ రిజర్వుబ్యాంకు గవర్నర్ ఉర్జిత్ పటేల్‌ను కోరింది. దీంతో ఆర్బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్, డిప్యూటీ గవర్నర్ ఆర్ గాంధీ, ఎస్ఎస్ ముంద్రా, విశ్వనాథన్ ఆర్థిక మంత్రిత్వశాఖలోని ఐదుగురు కార్యదర్శులు స్టాండింగ్ కమిటీ ముందు హాజరయ్యారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కేవీ థామస్ ఆధ్వర్యంలో నోట్లరద్దుకు ముందు ఎంతెంత విలువ కలిగిన నోట్లు ఏ మేర చెలామణిలో ఉన్నాయి ? తిరిగి వచ్చిన నోట్లేంత అని కమిటి ప్రశ్నించింది. ప్రభుత్వ నిర్ణయం మేరకే నోట్లరద్దు జరిగిందని, నిజానికి గత ఏడాది జనవరి నుంచి నోట్లరద్దు ప్రతిపాదన ఉందన్నారు. నవంబరు 8 వరకు రూ.15.44 లక్షల కోట్ల రూ.500నోట్లు, 6858 రూ. 1000 నోట్లు చెలామణిలో ఉన్నాయని తిరిగివచ్చిన నోట్లను చెప్పటానికి ఇంకా సమయం కావాలని గవర్నర్ కమిటీని కోరారు.



నిజానికి ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడం చాలా కష్టం. ఎందుకంటే కాంగ్రెస్ హయాంలోనే పెద్దనోట్ల ముద్రణలో అనేక లోపాలు బయటపడ్డాయి. కొన్ని నెంబర్లు ఎక్కువగా రావడం, కొన్ని నోట్లపై సెక్యూరిటీ థ్రెడ్ లేకపోవడంతో రిజర్వుబ్యాంకు గందరగోళ పరిస్థితిని ఎదుర్కొంది.

## పడాల శ్రీనివాస్‌కు
## హుమానిటేరియన్ ఆఫ్ ఇండియా అవార్డు

**రాజధాని ప్రతినిధి, కోనసీమ -జిఎన్.రావ్ :** రాజమహేంద్రవరంలో ఒక సామాజిక కార్యకర్తగా విశేషమైన సేవలు అందిస్తున్న పడాల శ్రీనివాస్ హుమానిటేరియన్ ఆఫ్ ఇండియా-2017 అవార్డుకు ఎంపికయ్యారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఫిలాంతర్ఫిక్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలు అందించిన ప్రముఖులను అవార్డులతో సత్కరించారు. దీనిలో భాగంగా యూనివర్శిటీ క్యాంపస్‌లో పడాల శ్రీనివాస్‌కు వైస్ ఛాన్సలర్ ముర్రు ముత్యాలనాయుడు, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావులు హుమానిటేరియన్ ఆఫ్ ఇండియా అవార్డును అందించి శ్రీనివాస్‌ను సత్కరించారు. పడాల శ్రీనివాస్ గతంలో కాపు యువసేన జిల్లా మాజీ అధ్యక్షుడుగా పనిచేశారు. ఈ అవార్డును శ్రీనివాస్ అందుకోవడం పట్ల ఆంధ్రప్రదేశ్ కాపుయువసేన, కాపునాడు కార్యవర్గ సభ్యులు నిమ్మకాయల సురేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపుయువసేన, కాపునాడు ప్రచార కార్యదర్శి గారపాటి నాగేశ్వరరావులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే శ్రీనివాస్ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నారు.

## వర్షంలోనూ శతఘ్నిదళ 'పెర్ఫెక్ట్ 21'

**న్యూఢిల్లీ :** దేశరాజధానిలో చిరుజల్లులు కురిసినప్పటికీ గణతంత్ర వేడుకల్లో ఉత్సాహం ఏ మాత్రం తగ్గలేదు. ఆనవాయితీ ప్రకారం శతఘ్నిదళం 21 రౌండ్లు కాల్పులు జరిపి 'పర్ఫెక్ట్ 21' గన్‌సెల్యూట్ ఇచ్చింది. 'పది రోజుల పాటు సైట్‌లోనూ, ఢిల్లీ కంటోన్మెంట్‌లోనూ మొదటి రౌండు అలా క్రమంగా 52వ సెకనుకు గీతం ముగిసేసరికి 21వ రౌండు కాల్చాం. వర్షం పడినా దళసభ్యుల మధ్య కోఆర్డినేషన్ దెబ్బతినలేదు.గతంలో కంటే ఈసారి గన్‌సెల్యూట్ కచ్చితంగా మెరుగైనదని చెప్పవచ్చు' అని లెఫ్టినెంట్ కల్నల్ ఆదిత్య దేవరాణి తెలిపారు. 2281 ఫీల్డ్ రెజిమెంటులో భాగమైన శతఘ్నిదళం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సెల్యూట్ చేసింది. 'ప్రతి ఫిరంగి వద్ద ముగ్గురు సిబ్బంది ఉంటారు. ఏడు ఫిరంగులతో కచ్చితంగా ఒకే సమయానికి ఏ మాత్రం సయన్వయం దెబ్బతినకుండా 21 రౌండ్లు ఫైర్ చేస్తారు. 52 సెకన్లలో ఫర్ఫెక్ట్ 21 గన్‌సెల్యూట్ ఇవ్వగలిగామని ఆయన సంతృప్తి వ్యక్తంచేశారు. గణతంత్ర దినోత్సవానికే కాకుండా స్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్టు 15), ఆర్మీడే (జనవరి 15), మార్టైర్స్ డే (యుద్ధ వీరుల దినోత్సవం) (జనవరి 30) సహా రాష్ట్రపతి భవన్‌కు మిగతా దేశాధినేతలు వచ్చినప్పుడూ గన్‌సెల్యూట్ ఇస్తుంటారు. 'దేశానికి ఫర్ఫెక్ట్ గన్‌సెల్యూట్ ఇవ్వగలగడం మాకు గర్వకారణం ప్రతి క్షణం చాలా విలువైంది' అని కల్నల్ తెలిపారు.

## యూపీ ఎన్నికల్లో విలక్షణ గుర్తులు

### బెండకాయ, కాప్సికం, నూడుల్స్, బెలూన్లు
### మాకు అనుకూలమేనంటున్న స్వతంత్ర పార్టీలు

**లక్నో :** బెండకాయ, కాప్సికం, నూడుల్స్, బెలూన్లు, నెక్లెస్.. ఇదేమీ జాబితా అనుకుంటున్నారా. ఇది ఎన్నికల సంఘం విడుదల చేసిన పార్టీ గుర్తుల జాబితా. ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో పార్టీలకు విలక్షణమైన ఎన్నికల గుర్తులు ఓటర్లకు కనిపించనున్నాయి. పార్టీల గుర్తులను బట్టి వాటి ప్రాతినిధ్యాలు, అనుకూలతలు ఉంటాయి. యూపీలో ఎన్నికల వేడి పెరిగిన నాటి నుంచి పోటీ చేస్తున్న పార్టీలు తమ ఎన్నికల గుర్తుతో ప్రచారంలో తలమునకలై ఉన్నాయి. అయితే కొన్ని స్వతంత్ర పార్టీ రాష్ట్రంలోని ఎన్నికల్లో హాస్యాన్ని పండిస్తున్నాయి. ఒక పార్టీ బెండకాయ గుర్తు కలిగి ఉండగా, మరో పార్టీ కాప్సికం గుర్తును పొందింది. ఈ మేరకు ఎన్నికల సంఘం అసెంబ్లీ ఎన్నికలకు గుర్తుల జాబితాను విడుదల చేసింది. 1968 ఎన్నికల గుర్తులు (రిజర్వేషన్ అండ్ అలాట్‌మెంట్) ఆర్డర్ క్రింద ఎన్నికల సంఘం రాజకీయ పార్టీలను గుర్తించి గుర్తులను కేటాయిస్తుంది. కాగా బెండకాయ, కాప్సికం, నూడుల్స్, ద్రాక్ష, బెలూన్లు, నెక్లెస్ వంటి వాటితో నిత్యావసర సరుకులు వంటి గుర్తులను రూపొందించింది. అయితే స్వతంత్ర పార్టీలు మాత్రం ఆనందం వ్యక్తం చేస్తూ ఓటర్లు సులభంగా గుర్తుపట్టేలా ఉన్నాయని పేర్కొంటున్నాయి.

## ఎన్టీఆర్ గృహ నిర్మాణాలపై ఆర్డీవో సమీక్ష

**రాజధాని ప్రతినిధి, కోనసీమ -జిఎన్.రావ్ :** అమలాపురం డివిజన్‌లో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద మంజూరు అయిన ఇళ్ల నిర్మాణాలను వేగవంతంచేసి సత్వరం పూర్తి చేయాలని అమలాపురం ఆర్డీవో జి.గణేష్‌కుమార్ గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. అమలాపురం ఆర్డీవో కార్యాలయంలో డివిజన్‌లోని గృహనిర్మాణ శాఖ అధికారులు, ఎంపిడివోలు, మండల తహసీల్దార్లు, ఉపాధిహామీ పథకం ఏపివోలతో ఎన్టీఆర్ గృహనిర్మాణాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ డివిజన్‌లోని ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్‌లో 90శాతం గృహాలు ఇప్పటికే మంజూరు అయ్యాయని, మిగిలిన 10శాతం గృహాలు మంజూరు ప్రతిపాదనలు 31వ తేదిపు పంపాల్సిందిగా మండల అభివృద్ధి అధికారులను ఆదేశించారు. డివిజన్‌లోని ఆరు మండలాలైన ఉప్పలగుప్తం, అయినవిల్లి, రాజోలు, మామిడికుదురు, కాట్రేనికోన, రావులపాలెంలో ఇళ్ల నిర్మాణాలు వెనుకబడి ఉన్నాయని వాటిని వేగవంతం చేయాలని సూచించారు. గృహాలు మంజూరు అయి నిర్మాణం చేపట్టనివారికి నోటీసులు జారీ చేసి వేరే వారిని ప్రతిపాదించాలని సూచించారు. ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్‌కు సంబంధించి ఇంటి యజమానులకు తప్పక జాబ్ కార్డులు ఇవ్వాలని అన్నారు. డివిజన్‌లోని 5103 గృహాలకు సంబంధించి 4443 గృహాలకు కార్డులు వచ్చాయని మిగిలిన 660 గృహాలకు వెంటనే జాబ్‌కార్డులు ఇవ్వాలని సూచించారు. అలాగే ఎన్టీఆర్ గ్రామీణ పథకాలకు సంబంధించి మండలానికి 79 చొప్పున డివిజన్‌లోని 1440 గృహాలు కేటాయించగా 359 గృహాలు మంజూరయ్యాయని మిగిలిన 1081 గృహాల మంజూరుకు ప్రతిపాదనలను పంపాలని అన్నారు. ఇళ్ల నిర్మాణంతో పాటు చేపట్టే వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు కూడా ఉత్తర్వులు ఇవ్వాలని ఎండివోలకు సూచించారు. ల్యాండ్ పొజిషన్ పత్రాలు తక్షణమే గృహనిర్మాణ శాఖకు అప్పగించాలని మండల తహసీల్దార్లకు ఆర్డీవో సూచనలు చేశారు. ఈ సమావేశంలో గృహనిర్మాణ శాఖ ఈ బి.సుధాక పట్నాయక్, ఆర్డీవో కార్యాలయం ఏవొ రామకృష్ణ, అన్ని మండలాల ఎంపిడివోలు, మండల తహసీల్దార్లు, ఉపాధిహామీ ఏపివోలు పాల్గొన్నారు.



## అభివృద్ధి, శాంతి భద్రతలే అజెండా : బీజేపీ

**న్యూఢిల్లీ :** ఉత్తరప్రదేశ్‌లో 15 ఏళ్ల తరువాత అధికారంలోకి వచ్చేందుకు బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. అభివృద్ధి, శాంతిభద్రతల పేరుగుదల వంటి నినాదాలతో బీజేపీ మేనిఫెస్టోను ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీకి చెందిన సీనియర్ నాయకులు పాల్గొంటారు. ఈ మేనిఫెస్టోలో మంచి, అవినీతి రహిత ప్రభుత్వం వంటి వాగ్దానాలు ఉండే అవకాశం ఉందని పార్టీ నాయకులు చెబుతున్నారు. ఉద్యోగాలు సృష్టించేలా మరిన్ని పథకాలు ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.

## 'జీఎస్ఎల్‌వీ' క్రయోజెనిక్ ఇంజన్ పరీక్ష సక్సెస్

**బెంగళూరు :** జీఎస్ఎల్‌వీ మార్క్-3 రాకెట్‌లో అమర్చేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) రూపొందించిన క్రయోజెనిక్ ఇంజన్ పరీక్ష విజయవంతంగా జరిగింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఈ ఇంజన్ పరీక్షను ఇస్రో నిర్వహించింది. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో జీఎస్ఎల్‌వీ ఎంకే -3 ప్రయోగంతో మైలురాయిని ఇస్రో చేరుకోనుంది. ఈనెల 25న తమిళనాడు మహేంద్రగిరిలోని ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపీఆర్‌సీ) వద్ద క్రయోజెనిక్ అప్పర్ స్టేజ్ 'సీ 25'ని 50 సెకన్ల పాటు పరీక్షించారు. ఈ పరీక్ష ఆశించిన ఫలితాలను ఇచ్చినట్టు ఇస్రో వెల్లడించింది. తదుపరి పరీక్షా సమయాన్ని 640 సెకన్లుగా నిర్ణయించినట్టు తెలిపింది. ఇంజన్‌కు చెందిన థ్రస్ట్ చాంబర్, ఇంజెక్టర్, గ్యాస్ జెనరేటర్, టర్బో పంపులు, నియంత్రణ పరికరాలన్నీ పరీక్షల్లో బాగా పనిచేసినట్లు ఇస్రో తెలిపింది.

## గోవధపై పూర్తి నిషేధానికి సుప్రీం నో

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా గోవధపై పూర్తి నిషేధం విధించాలంటూ దాఖలైన ప్రజాప్రయోజన వాజ్యాన్ని (పిల్) అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. ప్రధాన న్యాయమూర్తి జేఎస్ ఖేహర్, జస్టిస్ ఎన్‌వీ రమణలతో కూడిన దివ్వసభ్య ధర్మాసనం ఇలాంటి వాజ్యాలను విచారించమని దానిని కొట్టివేసింది. అంతర్రాష్ట్ర గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఇప్పటికే సుప్రీం కోర్టు అనేక తీర్పులు, మార్గదర్శకాలు జారీచేసింది. దేశవ్యాప్తంగా గోవధకు సంబంధించి ఉమ్మడి విధానాన్ని అమల్జేయాలని, గోవుల వధను పూర్తిగా నిషేధించాలని ఢిల్లీకి చెందిన వినీత్ సహాయ్ పిటిషన్ దాఖలు చేశారు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లలో గోవధకు సంబంధించి కఠిన నిబంధనలు ఉన్నాయి.గానీ కేరళలో అనుమతులు ఉండటంతో అక్రమ రవాణాకు ప్రోత్సాహం లభిస్తోందని సహాయ్ తరఫు న్యాయవాది వాదించారు. కొన్ని రాష్ట్రాల్లో పశువులను వధించాలంటే వయసు, లింగం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. మరికొన్ని రాష్ట్రాల్లో గోవధపై పూర్తి నిషేధం ఉంది. ఇంకొన్ని రాష్ట్రాల్లో ఎలాంటి ఆంక్షలు లేవు. గోవధపై పూర్తి నిషేధం విధించటం రాజ్యాంగం క్రింద రాష్ట్ర ఇధానంలోని ఆదేశక సూత్రల్లో భాగమేనని పిటిషన్ వెల్లడించింది. ఐదేళ్లకొకసారి జరిగే గాధిమయి ఉత్సవం కోసం భారీ సంఖ్యలో గోవులను నేపాల్‌కు అక్రమంగా తరలించారన్న పిల్‌పై స్పందిచిన సుప్రీం ధర్మాసనం 'గోవధపై పూర్తి నిషేధం విధిస్తూ ఆదేశాలు జారీచేయలేం. ఆయా రాష్ట్రాల్లో గోవులను అక్రమంగా తరలించడాన్ని నిలువరించాలంటూ ఇప్పటికే ఆదేశాలు జారీ చేశాం' అని పిటిషనర్ సహాయ్‌కి వెల్లడించింది.

## ఓడ రేవుల రంగంలోకి టాటా గ్రూపు

### ఒడిశా రేవు ప్రాజెక్టులో మెజారిటీ వాటా

**న్యూఢిల్లీ :** టాటా గ్రూపు ఓడ రేవుల రంగంలోకి ప్రవేశపెడుతోంది. ఇందులో భాగంగా ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో చెన్నైకి చెందిన క్రియేటివ్ పోర్ట్ డెవలప్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ (సిపిడిపిఎల్) .సిఐ మెగా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు ఏర్పాటు చేసే సువర్ణరేఖ నౌకాశ్రయం ఈక్విటీలో 51 శాతం వాటా తీసుకుంటోంది. ఇందుకోసం టాటా గ్రూపుకు చెందిన టాటా స్టీల్ ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఒడిశాలోని కళింగనగర్‌లో ఏర్పాటు చేసిన స్టీల్ ప్లాంట్ ఎగుమతి దిగుమతులకు ఈ ఓడ రేవు ప్రాజెక్టులో వాటా ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. అయితే టాటా స్టీల్ ఈ నౌకాశ్రయ ప్రాజెక్టు కోసం ఎంత పెట్టుబడి పెడుతోంది వెల్లడించలేదు. 2006లోనే ఈ ప్రాజెక్టును తలపెట్టినా వివిధ కారణాల వలన పనుల ప్రారంభం కాలేదు. టాటా గ్రూపు ప్రవేశంలో ప్రాజెక్టు నిర్మాణం ఊపందుకుంటుందని భావిస్తున్నారు. టాటా గ్రూపు దేశంలోని ఒక నౌకాశ్రయ ప్రాజెక్టు ఈక్తిటీలో వాటా తీసుకోవడం ఇదే మొదటిసారి.

## స్టార్‌బక్స్ బోర్డులోకి సత్యనాదెళ్ల



**న్యూయర్క్ :** గ్లోబల్ కాఫీ దిగ్గజం స్టార్‌బక్స్ బోర్డులో మైక్రోసాఫ్ట్ సిఇఒ, సత్యనాదెళ్ల చేరనున్నారు. తమ కంపెనీ బోర్డులో చేరాలంటూ నాదెళ్లను స్టార్ బక్స్ నామినేట్ చేసింది. అంతర్జాతీయ కార్యకలాపాలపై నాదెళ్లకున్న పరిజ్ఞానం వెలకట్టలేనిదని, అందుకే ఆయనను నామినేట్ చేసినట్టు స్టార్‌బక్స్ పేర్కొంది. అంతర్జాతీయంగా, ఇన్నోవేషన్ పరంగా వృద్ధి చెందాలని స్టార్‌బక్స్ యోచిస్తోంది. ఈ నేపథ్యంలోనే నాదెళ్లను ఎంచుకున్నట్టు తెలుస్తోంది. నాదెళ్లతోపాటు వేర్‌హౌజ్ చెయిన్ సామ్స్ క్లబ్ ప్రెసిడెంట్, చీఫ్ ఎగ్జిక్యూ టివ్ ఆఫీసర్ రోసలిండ్ బ్రేవర్, లీగో బ్రాండ్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జోర్డెన్ విగ్ క్నుడ్‌స్టోర్ప్‌లను కూడా బోర్డు డైరెక్టర్లుగా స్టార్‌బక్స్ నామినేట్ చేసింది. వీరు ఎన్నికయితే స్టార్‌బక్స్‌లో బోర్డు సభ్యుల సంఖ్య 14కు చేరుకుంటుంది. కాగా వీరి నియామకానికి కంపెనీ వాటాదారుల అనుమతి రావాల్సి ఉంది. వచ్చే మార్చిలో వాటాదారుల సమావేశాన్ని నిర్వహించనున్నారు. విభిన్న రంగాల్లో నిష్ణాతులైన వారిని బోర్డు సభ్యులుగా తీసుకోవాలని స్టార్ బక్స్ యోచిస్తోంది. అంతర్జాతీయంగా భారీ స్థాయిలో విస్తరించాలన్న కంపెనీ ప్రణాళికలకు వీరి మార్గనిర్ణేశం ఎంతగానో దోహదపడుతుందని కంపెనీ చైర్మన్, సిఇఒ హోవార్ట్ పేర్కొన్నారు.

## చిన్నారులకు బిస్కట్లు, చాక్లెట్లు పంపిణీ

**రాజధాని ప్రతినిధి, కోనసీమ -జిఎన్.రావ్ :** గణతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ కాపుయువసేన మరియు కాపునాడు ఆధ్వర్యంలో అమలాపురం కొంకాపల్లిలో ఉన్న హరి మనోవికాస కేంద్రంలో విద్యార్థిని, విద్యార్థులకు బిస్కట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాపుయువసేన మరియు కాపునాడు కార్యవర్గ సభ్యులు నిమ్మకాయల సురేష్, ఆంధ్రప్రదేశ్ కాపుయువసేన, కాపునాడు ప్రచార కార్యదర్శి గారపాటి నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు మురమళ్ళ శివవీరారెడ్డినాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి చిక్కాల రవిశంకర్, హరిమనోవికాస కేంద్రం డైరక్టర్ ఎన్.అశోక్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మిన్నంటిన ట్రంప్ వ్యతిరేక నిరసనలు

అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా విజయం సాధించినప్పటి నుంచి ఆయనకు వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనలు జరుపుతున్నారు. జనవరి 20న ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసేముందు, చేసిన తర్వాత కూడా ఆందోళనలు జరుగుతూనే ఉన్నాయి. మహిళలు, వలసదారులకు వ్యతిరేకంగా ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఈ నిరసనలకు కారణమయ్యాయి. నలభైనాలుగేళ్ల కిందట రిచర్డ్ నిక్సన్ రెండో దఫా అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పుడు శ్వేత సౌధం వద్ద నిరసనలు వెల్లువెత్తాయి. మళ్లీ అంతకుమించి ట్రంప్ ఆ నిరసనలను ఎదుర్కొంటున్నారు. ఆ దేశాధ్యక్షుల విధానాలకు వ్యతిరేకంగా చారిత్రక నిరసనోద్యమాలు జరిగాయి. 1969లో వియాత్నాం యుద్ధానికి వ్యతిరేకంగా ఆరులక్షల మంది వీధుల్లోకి వచ్చారు. అణ్వస్త్రాలకు వ్యతిరేకంగా పది లక్షల మంది, 90వ దశకం ప్రారంభంలో గల్ఫ్ యుద్ధానికి వ్యతిరేకంగా అనేకమార్లు మిలియన్ మార్చ్‌లు జరిగాయి. 93లో ఎల్‌జీబీటీ సంఘీభావ ప్రదర్శనల్లో పది లక్షల మంది పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలన్నీ శాంతియుతంగా సాగాయి. ప్రజల మనోభావాలను వ్యక్తీకరించాయి. ట్రంప్ వాచాలత్వానికీ, ఆయన వివాదాస్పద విధానాలకూ వ్యతిరేకంగా అమెరికా ప్రధాన నగరాన్నీ ప్రస్తుతం దద్దరిల్లుతున్నాయి. వాషింగ్టన్ డీసీ నుంచి లాస్ ఎంజెల్స్ దాకా దేశవ్యాప్తంగా దాదాపు 29 లక్షల మంది ఒకేరోజు నిరసన ప్రదర్శనల్లో పాల్గొన్నారు. అహంకారం, ఆధిపత్యంతో సభను,సెనేట్‌ను, చివరికి వైట్ హౌస్‌నూ ఆక్రమించుకోవచ్చు. కానీ మహిళాశక్తిపై మాత్రం పైచేయి సాధిచలేరంటూ నినదిస్తున్న తీరు, మహిళల సంఘటిత పోరాటం అందరినీ ఆలోచింపచేస్తూ, అంతకంతకూ సామాజిక మద్దతును పొందుతోంది.





### ప్రపంచవ్యాప్తంగా నిరసనలు

ట్రంప్ పదవీబాధ్యతలు చేపట్టిన వెంటనే అతని వ్యతిరేకులు ప్రపంచంలోని పలుచోట్ల నిరసనలకు దిగారు. మెక్సికోలో వందలాదిమంది ప్రజలు బ్యానర్లు, ప్లకార్డులు చేపట్టి మా కొద్దీ అధ్యక్షుడు అంటూ పెద్దపెట్టున నినాదాలు చేస్తూ విధ్వంసకర చర్యలకు దిగారు. మెక్సికోలోని అమెరికాన్ రాయబార కార్యాలయానికి ఎదుట కార్డుబోర్డు అట్టలతో గోడకట్టి దానిపై ట్రంప్‌కు వ్యతిరేకంగా నినాదాలు రాసి తమ విముఖత వ్యక్తం చేయడం కనిపించింది. అధ్యక్ష బాధ్యతలు చేపడుతున్న సమయంలో ట్రంప్ చేసిన ప్రసంగంలో అమెరికా సరిహద్దులు పరిరక్షిస్తామనీ, అమెరికాకు పూర్వవైభవం తీసుకొస్తాననీ, ఉద్యోగాలలో అమెరికన్లకే అధిక ప్రాధాన్యత కల్పిస్తామన్న వ్యాఖ్యలకు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఫిలిప్పైన్స్ దేశాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. సిడ్నీలో సుమారు 3,000 మంది రోడ్లపైకి వచ్చి హైడ్‌పార్కు వద్ద నుండి డౌన్‌టౌన్‌లో అమెరికా రాయబార కార్యాలయం వరకు 'ఫెమినిజం ఈజ్ మై ట్రంప్ కార్డ్" అని రాసిఉన్న ప్లకార్డులు చేపట్టి నిరసన ర్యాలీ చేపట్టారు. మెల్‌బోర్న్‌లో సుమారు 5,000 మంది ఈ ప్రదర్శలో పాల్గొన్నారు.

### విభజన వాద చిక్కులు

మరోవైపు అమెరికా విదేశాంగ విధానాన్ని పూర్తిగా మార్చేస్తానంటూ ట్రంప్ స్వయంగా ప్రకటించడం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది. చైనా, జపాన్, మెక్సికో, వియత్నాం, భారత్ తదితర దేశాలు అమెరికాను దోచుకుంటున్నాయంటూ ఎన్నికల ప్రచారంలో ఆయన విషం చిమ్మారు. అధికారం చేపట్టిన తర్వాత కూడా అమెరికాకు వాటిల్లిన నష్టాన్ని పూడ్చేందుకు చేయగలిగినంతా చేస్తామనడం అసంఖ్యాక ఉద్యోగార్థుల్లో ఆందోళన రేకెత్తిస్తోంది.ప్యారిస్ పర్యావరణ ఒప్పందానికీ అమెరికా కట్టుబడాల్సిన అవసరం లేదన్నారు. గతంలోని అధ్యక్షుల మాదిరిగానే ఎన్నికల్లో ఘాటూగా స్పందించినా, అధికారం చేపట్టిన తర్వాత వారి స్వరం మారేది. ఇప్పుడు ట్రంప్‌లో ఆ మార్పు వచ్చే పరిస్థితి కనిపించడంలేదు. తనదైన దుందుడుకు ధోరణిని ఆయన కొనసాగించితే మాత్రం ముందుముందు ఓ సంక్షోభమే ఎదురు కాకతప్పదు. ఐరోపా, ఆసియా దేశాలతోసహా పలు దేశాలతో అమెరికా సంబంధాలు క్షీణిస్తాయి. భారీలోటును ఎదుర్కొంటున్న అమెరికాలో ద్రవ్యోల్బణం పెచ్చరిల్లే ముప్పు తలెత్తుతుంది. చివరకు ఆయన వైఖరి, విధానాలు అమెరికాకు ముప్పు తెస్తాయని రాజనీతి శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు.

### ఒబామా హెల్త్‌కేర్ ఫట్

మన రాష్ట్రంలో ఎన్‌టీఆర్ ఆరోగ్యశ్రీలా అమెరికా ప్రజలకు ఆరోగ్యబీమాలేకపోయినా ఆసుపత్రులు చికిత్సనందించేలా మాజీ అధ్యక్షుడు ఒబామా ప్రజలకోసం 'ఒబామా హెల్త్‌కేర్' ను ప్రారంభించారు. ట్రంప్ అధికారం చేపట్టగానే ఆర్థిక రంగానికి పెనుభారంగా మారిందని ఒబామా హెల్త్‌కేర్‌ను రద్దు చేశారు. అమెరికా ప్రజలకే ఉద్యోగాలంటూ అధికారంలోకి వచ్చిన ట్రంప్ ఒక్కరికి కూడా ఉపాధి చూపకుండా ఒక్కసారే హెల్త్‌కేర్‌ను రద్దు చేయడం, సామాన్య అమెరికన్ల ఆరోగ్యానికి గండికొడుతుందనడంలో సందేహంలేదు. అమెరికా కంపెనీల్లో అమెరికా యువతకే ఉండాలన్న నిబంధనలతో ఐబీఎం తీవ్ర సంక్షోభానికి గురవుతోంది. ఇతరదేశాల్లో కంపెనీలు నెలకొల్పి అమెరికాలో మార్కెట్ చేస్తున్న అనేక సంస్థలను ఆయన హెచ్చరించారు. కంపెనీలను అమెరికాలో నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించాలని లేని పక్షంలో 35 శాతం పన్ను విధిస్తామని ఫోర్డు, క్రైస్లర్, జనరల్ మోటార్స్‌కు హుకుం జారీ చేశారు. ముస్లింలపై అకారణ ద్వేషాన్ని పెంచుకున్న ట్రంప్ ఇస్లాం దేశాలైన సిరియా, ఇరాన్, ఇరాక్, లిబియా, సోమాలియా, సూడాన్, ఎమన్ దేశాలను ఆయన బహిష్కరించారు. ఈ దేశాల నుంచి ఎవరికీ వీసా ఇవ్వకూడదని నిర్ణయించారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని కేవలం మతాలను బట్టి ఈ చర్యలు తీసుకోవడం సరికాదని అమెరికా రాజ్యాంగవేత్తలు తెలిపారు.

### నాటో నుంచి వాక్ అవుట్

ఏది ఏమైనా ప్రపంచ పెద్దన్నగా గుర్తింపు పొందిన అగ్రదేశం అమెరికా తన స్థాయిలో ఇకపై నిర్ణయాలు తీసుకోలేదని ప్రపంచ దేశాలు అభిప్రాయపడుతున్నారు. నాటో (నార్త్ అమెరికన్ ట్రీటీ ఆర్గనైజేషన్) నుంచి వైదొలుగుతామని అమెరికా ప్రకటించడం దీనికి కారణంగా కనిపిస్తోంది. నాటోలో ఫ్రాన్స్, లగ్జంబర్గ్, హంగేరి, నెథర్లాండ్స్, బెల్జియం, బల్గేరియా, కెనడా, ఇటలీ లాంటి 28 దేశాలు ఉన్నాయి. ఆర్థికంగా ఈ దేశాలన్నింటికీ మద్ధతునిచ్చి అమెరికా నిధులను దుర్వినియోగం చేస్తున్నామన్న ట్రంప్ నాటో నుంచి నిష్క్రమించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇలాంటి నిర్ణయాలు ఎన్ని తీసుకుంటారో చెప్పలేమని ట్రంప్ నిలకడలేని వ్యక్తని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు.

### నల్ల టోపీతో మడోన్నా నిరసన

ట్రంప్‌కు వ్యతిరేకంగా అమెరికా అంతటా సాగిన నిరసన ప్రదర్శనల్లో హాలీవుడ్ తారలు, సంగీతకారులు పాల్గొన్నారు. కొత్తరూపంలో ముందుకొచ్చిన ట్రంప్ నిరంకుశత్వాన్ని మహిళలుగా ధిక్కరిస్తూ.. విప్లవానికి నాందివచనం పలికారంటూ ఉద్యమకారులను ప్రసిద్ధ పాప్ గాయని మడోన్నా అభినందించారు. ప్రదర్శనలో నల్ల నూలు టోపీ ధరించి.. తన నిరసన తెలిపారు. ట్రంప్ వాడే ట్విట్టర్ 'పోటస్'కు వ్యతిరేకంగా యుద్ధం సాగిస్తానని ధైర్యంగా ప్రకటించిన నటి అమెరికా ఫెరేరా.. లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ప్రదర్శనలో ముందు నడిచారు.

– ఖాన్

### మీడియాపై కన్నెర్ర

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మీడియాతో ఏ మాత్రం పొసగడం లేదు. జర్నలిస్టులంతటి నీతిలేని వాళ్లు ఈ భూమ్మీదేలేరని ఆయన మండిపడ్డారు. తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రజలు పెద్దగా రాలేదని కొన్ని పత్రికలు ఖాళీ జాగా ఫొటోలు ప్రచురించారని అందువల్ల మీడియాతో తాను యుద్ధం చేస్తున్నానన్నారు. 'నా సభకు జనం భారీ సంఖ్యలో తరలివచ్చారు. వాషింగ్టన్ మాన్యుమెంట్‌కు దారితీసే రోడ్డంతా కిక్కిరిసిపోయింది. పొద్దునే లేచి కొన్ని నెట్‌వర్క్‌లు చూశాను. మైదానంలో ఖాళీగా ఉన్న ప్రాంతమంటూ జనం లేనిచోట ఫోటోలు తీసి ప్రచురించారు. కానీ పది, పదిహేను లక్షల మంది వచ్చారు. ఓ మీడియా సంస్థ రెండున్నర లక్షల మందే వచ్చారని రాసింది. ఇది పచ్చి అబద్ధం. వేదిక ఒకవైపు రెండున్నర లక్షలున్న మాట నిజం. కానీ వాషిగ్టన్ మాన్యుమెంట్ వరకు 20 బ్లాకుల మేర ఇసుకవేస్తే రాలనంతగా జనం వచ్చారు. అబద్ధాలు రాసినందుకు వారు మూల్యం చెల్లించుకుంటారు' అన్నారు. నిఘా వ్యవస్థతో తనకు అభిప్రాయ భేదాలు వచ్చినట్లు మీడియా రాసిందన్నారు. కాగా ట్రంప్ జమానాలో భారత-అమెరికా బంధం మరింత బలోపేతమవుతుందని ఆయనకు మద్దతిస్తున్న భారతీయ-అమెరికన్లు దృఢంగా విశ్వసిస్తున్నారు. అందుకు కారణం ట్రంప్ భారత ప్రధాని మోడీకి ఫోన్ చేసి మాట్లాడటమే...

## ట్రంప్ విధానాలను తప్పుపట్టిన సోఫీక్రూజ్



ఓ ఆరేళ్ల చిన్నారి తన ముద్దుమాటలతో ట్రంప్ విధానాలను తప్పుపడుతూ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ చిన్నారి పేరు సోఫీ క్రూజ్. 'మన కుటుంబాలను రక్షించుకునేందుకు ప్రేమతో అందరం దగ్గరయ్యాం. మన కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మనమంతా సమష్టిగా పోరాడుదాం.. పిల్లలెవరూ ఆందోళన చెందవద్దు. మనం ఒంటరివాళ్లం కాదు.. గుండెల నిండాప్రేమను నింపుకొన్న చాలామంది వ్యక్తులు మనతోనే ఉన్నారు. ఆ దేవుడు కూడా మనవైపే ఉన్నాడు. అందుకే, మన హక్కుల కోసం కలిసికట్టుగా పోరాడుదాం.. అంటూ ఆ చిన్నారి ఇచ్చిన ప్రసంగం చాలామందిని ఆలోచింపజేస్తోంది. సోఫీ గతంలోనూ ఓ సారి మీడియా ముందుకు వచ్చింది. మెక్సికోకు చెందిన సోఫీ గతేడాది శరణార్థుల తరఫున గళమెత్తి అమెరికా దృష్టిని ఆకర్షించింది. అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామాను కూడా కలుసుకుంది. శరణార్థుల తరఫున పోరాడిన వారికి ఇచ్చే 'డిఫైన్ అమెరికన్' పురస్కారాన్ని సైతం అందుకుంది.

## స్కూలుకెళతా...



అంతర్యుద్ధం, యుద్ధాలతో ముందుగా బాధపడేది పిల్లలు, మహిళలే... దీనికి నిదర్శనం సిరియాకు చెందిన ఆరేళ్ల బెనా అలాబెడ్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు రాసిన లేఖ. అత్యంత దయనీయంగా ఉన్న ఈ లేఖ ప్రపంచ పౌరులకు కళ్లనీళ్లు తెప్పిస్తోంది. సిరియాలోని బాలబాలికలు తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా వందలాదిమంది అమాయకులు దిక్కుతోచని స్థితిలో అతిదైన్యంగా జీవితం గడుపుతున్నారు. సిరియాలోని బాలబాలికల కోసం ఏమైనా సహాయం చేయండి, మేమంతా మీ పిల్లలాంటి వాళ్లమేకదా.... దేశంలో శాంతిని నెలకొల్పండి...అంటూ దీనంగా రాసిన ట్రంప్‌కు రాసిన లేఖ అత్యంత జాలిగొలుపుతోంది. సిరియా –టర్కీల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఈ బాలిక టర్కీకి చేరుకుంది. ఇప్పటివరకు సిరియాలో జరిగిన యుద్ధంలో 4లక్షల మంది ప్రజలు మరణించారు. ప్రపంచవ్యాప్తంగా పెచ్చుమీరుతున్న అంతర్యుద్ధాల కారణంగా మానవీయ సంబంధాలు అతిదారుణంగా దెబ్బతిన్నాయనేదానికి ప్రతీక ఈ పాప.

ఎం.డి.షరీఫ్ 98485 18117
3 స్టార్స్ ఆటోమొబైల్స్
54-6-80,ప్లాట్ నెం.61,3 వ క్రాస్ రోడ్
ఆటోనగర్,విజయవాడ - 520 007.
e-mail : 3starsautomobiles117@gmail.com
డీలర్స్ ఇన్ : టాటా & లేల్యాండ్
ఒరిజినల్ స్పేర్ పార్ట్స్ & పాత యినుము స్క్రాప్ దొరుకును.

## ఘనంగా ఎస్ ఎం షరీఫ్ జన్మదిన వేడుకలు





**రాజధాని ప్రతినిధి, – గుంటూరు :** మైనార్టీ నాయకులు మిరాకిల్ ఎస్టేట్స్ అండ్ డెవలపర్స్ చైర్మన్ షేక్ మహబూబ్ షరీఫ్ జన్మదిన వేడుకలు గురువారం గుంటూరు నగరంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బారాయిమాం పంజాలోని ఆయన కార్యాలయంలో మొదటగా జాతియ జెండాను అవిష్కరించారు.ఈ సంధర్భంగా ఎస్ ఎం షరీఫ్ మాట్లాడుతూ పేద వర్గాలకు స్వతాంత్ర ఫలాలు నిజంగా అందినప్పుడే దేశానికి స్వాతంత్రం వచ్చినట్లు అని అన్నారు. భారతదేశానికి ప్రపంచ చిత్ర పటంలొ అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన జన్మదిన వేడుకలకు గుంటూరు నగరానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు ముస్లిం మతపెద్దలు మహబూబ్ షరీఫ్ పుష్ప గుచ్ఛాలు అందించి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దు ఉపాధ్యాయ సంఘ ఉపాధ్యక్షులు యండీ జబివుల్లా మాట్లాడుతూ పేద మధ్యతరగతి వర్గాలకు ఎల్లప్పుడు అండగా ఉండే మహబూబ్ షరీఫ్ జన్మదిన వేడుకలను ప్రతి ఒక్కరు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. ఏ సమస్య వచ్చిన వెంటనే స్పందించే షరీఫ్ లాంటి నేతలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

### సుగుణ లైఫ్ సైన్సెస్ ప్రైవెట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు

మైనార్టీ నేత మిరాకిల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ చైర్మన్ మహబూబ్ షరీఫ్ జన్మదిన వేడుకలు గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఒక ప్రముఖ హొటల్ లో ఘనంగా నిర్వహించారు. సుగుణ లైఫ్ సైన్సెస్ ప్రైవెట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలకు మేనేజింగ్ డైరెక్టర్ అంజిరెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త కులకర్ణి, స్వతశ్రీనివాసమూర్తి,, డిఎర్‌డిఎ నారాయణ,పంచాయితి పరిషత్ చైరర్మన్ చాంద్‌బాష మాజీ వక్ఫ్ బోర్డు వైస్ చైర్మన్ యండి అస్లమ్, గోల్డ్ రఫి, ఆపిల్ మున్న ఆయూబ్ , ఎస్ తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

అతి త్వరలో దినపత్రికగా రానున్న
రాజధాని వార్తలు
పత్రికకు విజయవాడలో డీటీపీ ఆపరేటర్లు,సబ్ -ఎడిటర్లు, డిజైనర్లు కావలెను
94406 62699, 96768 44442

జొన్నలగడ్డ మనోజ్ కుమార్ సెల్ : 7382371111, 9640811333
సాయి గణేష్ ట్రేడర్స్
Zuari Cement Italcementi Group
VIZAG STEEL
ashirvad PIPES
Simhadri TMT
KCP CEMENT CONCRETE CEMENT
asianpaints
Jal Joy of India Bathfittings | Bathwares | Accessories
అడ్రస్సు : యన్.టి.ఆర్ సర్కిల్, మెయిన్ రోడ్,
వెలగపూడి,గుంటూరు జిల్లా, (అమరావతి సచివాలయ ప్రాంతం)-522503.
E mail : sgtvelagapudi@gmail.com
SAI GANESH TRADERS

శ్రీ కల్కి అందరివారు
ఎం.బేగ్
విశ్వశాంతి ధర్మ స్థాపకులు,దైవ సత్యస్వరూపి, లోక రక్షకులు జగద్గురువులు శ్రీ కల్కి
కలియుగ కాల ప్రమాణము 4,32000 సంవత్సరాలు 3658 వ సం॥క్రీ॥ శ॥ 570 సం॥లో వచ్చారు. శ్రీ కల్కి
అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వారు
కలియుగము మహా మంత్రముసకు సాయ వేదములో
1 2 3
8143307812
ఎవరూ నరకానికి పోకుండా స్వర్గానికి వెళ్లాలనే ఆకాంక్షిస్తూ.

## వక్ఫ్‌బోర్డు పరిశీలనకు ఇస్లామిక్ రీసెర్చ్ సెంటర్

**రాజధాని ప్రతినిధి, – గుంటూరు :** ఇస్లామిక్ రిలీజియస్ రిసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు పరిశీలన నిమిత్తం రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈవోకు లేఖ పంపినట్లు కేంద్ర మైనార్టీ విభాగం మంత్రిత్వ శాఖ నుండి లేఖ అందిందిదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రభుత్వ ఖాజి రాష్ట్ర ప్రభుత్వ ఖాజిల సంఘ అధ్యక్షులు హాఫిజ్ సయ్యద్ అబ్దుల్ అజీమ్ తెలిపారు. గతంలో తాము రాష్ట్ర రాజదానిలో ఇస్లామిక్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు 25 ఎకరాల స్ధలం కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వంతో పాటుగా కేంత్ర మైనార్టీ మంత్రిత్వ శాఖకు వినతిపత్రం పంపినట్లుగా ఆయన తెలిపారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు వారు ఈ విషయం పై త్వరితగతిన స్పందించి రాష్ట్ర రాజధాని ప్రాంతంలో ఇస్లామిక్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు కృషీ చేయాలని అబ్దుల్ అజీమ్ తెలిపారు.

ఉద్యోగ ప్రకటన
రాజధాని వార్తలు
గుంటూరు, విజయవాడ నగరాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను
అనుభవము బట్టి వేతనము నిర్ణయించబడును
సంప్రదించవలసిన నెంబరు : 94406 62699

సామాజిక,ఆర్థిక,సాంస్కృతిక, రాజకీయ,వారపత్రిక
రాజధాని వార్తలు
క్లాసిఫైడ్స్ - రూ.500/- మాత్రమే
94406 62699, 96768 44442

Printed by Pattan Hussain Khan, published by Pattan Hussain Khan on behalf of Vastitude media pvt ltd.and printed at Jagathi Publications Ltd.D.No: 5-625,Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. publised at Guntur. Editor: Pattan Hussain Khan, Ph: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18